సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 332

బుధవారం 22-2-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'



సలామ్ సానియా

రెండు దశాబ్దాలుగా అంతర్జాతీయ యవనికపై భారత టెన్నిస్‌కు చిరునామాగా నిలిచిన సానియా మీర్జా తన కెరీర్‌కు వీడ్కోలు పలికింది. 20 ఏళ్ల కెరీర్‌లో సానియా ఆరు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో కలిపి మొత్తం 43 డబ్ల్యూటీఏ టైటిల్స్ సాధించింది. 91 వారాలు డబుల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచింది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించింది. 'ఖేల్ రత్న', 'అర్జున అవార్డు', 'పద్మభూషణ్', 'పద్మశ్రీ' పురస్కారాలను అందుకుంది.


12 లో



తెలంగాణలో వీధి కుక్కల వీరంగం

హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేటలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన నాలుగేళ్ల బాలుడు ప్రదీప్ మరణించాడు.


వివరాలు 14లో ▸



శత్రు ఆస్తులతో రూ.3,400 కోట్లు

యుద్ధాల తర్వాత పాక్, చైనా వెళ్లిపోయిన వారి ఆస్తుల అమ్మకంతో కేంద్ర ప్రభుత్వం రూ.3,400 కోట్లు ఆర్జించింది.

వివరాలు 6లో ▸



పశ్చిమ దేశాలదే ఈ పాపం

ఉక్రెయిన్‌లో ప్రస్తుత పరిస్థితికి పశ్చిమ దేశాలే కారణమని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. తాము చర్చలకు సిద్ధమని చెప్పారు.

వివరాలు 6లో ▸



76 ప్రాంతాల్లో ఎన్ఐఏ సోదాలు

ఉగ్రవాదులు, డ్రగ్ స్మగ్లర్ల మధ్య నెట్‌వర్క్‌ను ఛేదించడానికి ఎన్ఐఏ దేశవ్యాప్తంగా 76 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది.

వివరాలు 6లో ▸

సామాజిక న్యాయ నిర్మాత

ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంపై హర్షం

సామాజిక న్యాయ నిర్మాతగా, సామాజిక విప్లవకారుడిగా సీఎం వైఎస్ జగన్ పేరు నిలిచిపోతుందని మంత్రులు జోగి రమేష్, బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగు నాగార్జున అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతానికి పైగా ఎమ్మెల్సీ పదవులు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ విజయవాడలో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలాభిషేకం, సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

3 లో

సంక్షేమ సర్కారు ఆదర్శ పాలన

వీడ్కోలు సభలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసలు

- సదా రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా సీఎం జగన్ పరిపాలన
- సమాజంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు
- రాజ్యాంగ సంప్రదాయాలకు పెద్దపీట వేశారు
- కరోనాను సమర్థంగా ఎదుర్కొన్నారు
- ఆర్బీకేలు దేశానికే ఆదర్శం
- ఏపీ నాకు రెండో ఇల్లు లాంటిది
- ఛత్తీస్‌గఢ్ బదిలీ అయిన విశ్వభూషణ్ హరిచందన్‌కు విజయవాడలో ఘన సత్కారం
- ఆత్మీయుడైన పెద్దమనిషిగా గవర్నర్ వ్యవస్థకు నిండుతనం తెచ్చారు: సీఎం వైఎస్ జగన్



మంగళవారం విజయవాడలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: సమాజంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికి ఆదర్శప్రాయమని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారని అభినందించారు. రాజకీయ నేతల అంతిమ లక్ష్యం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సమాజ శ్రేయస్సే కావాలని, సీఎం జగన్ దీన్ని ఆచరణలో చూపిస్తున్నారని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా బదిలీపై వెళ్తున్న హరిచందన్‌కు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విజయవాడలో

మిగతా 2వ పేజీలో ▶

రెచ్చగొట్టి మరీ రచ్చ రచ్చ

గన్నవరం ఘటనలో బరితెగించిన టీడీపీ

- నేనే వస్తా.. ఏం చేస్తావో చూస్తానంటూ రెచ్చిపోయిన పట్టాభి
- తన రాజకీయ ఎదుగుదల కోసం హింసకు సైతం వెనకాడని తీరు
- ఎమ్మెల్యే వంశీని తీవ్రంగా దూషిస్తూ పథకం ప్రకారం రెచ్చగొట్టిన టీడీపీ
- ఇలాంటి వ్యాఖ్యలు మంచివి కాదని హెచ్చరించిన వంశీ అనుచరులు
- అలా హెచ్చరించటమే తప్పంటూ... ర్యాలీగా పోలీసు స్టేషన్‌కు
- విజయవాడ నుంచి మనుషుల్ని తీసుకుని మరీ వెళ్లిన పట్టాభి
- అక్కడ వంశీ అనుచరులు ప్రశ్నించటంతో ఘర్షణ, దాడులు
- అసలు సవాళ్లు చేసి, అక్కడకు వెళ్లటం తప్పు.. అనని బాబు
- పట్టాభిని మందలించకుండా తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి
- పట్టాభికి తోడు వెళ్లలేదంటూ ఇతర నాయకులకూ బాబు క్లాస్



టీడీపీ నేతల దాడిలో తీవ్రంగా గాయపడిన సీఐ కనకారావు

10 లో

సీఐపై దాడి కేసులో 10 మంది టీడీపీ నేతలకు రిమాండ్

- టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి ఆస్పత్రికి, 10 మంది జైలుకు..
- టీడీపీ వారిపై మూడు, ఎమ్మెల్యే అనుచరులపై ఒక కేసు నమోదు
- పోలీసులపై దౌర్జన్యం చేసి నేతలు, కార్యకర్తల్ని తప్పించిన టీడీపీ న్యాయవాది.. 19 మందిపై కేసు






యంగ్ స్ట్రోక్

చిన్న వయసులోనే పెరుగుతున్న బ్రెయిన్ స్ట్రోక్ ఘటనలు

2 లో

- దేశంలో 40 ఏళ్లలోపు వారు 10–15% మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్లు అంచనా
- కరోనా వైరస్ వచ్చిన వారిలో స్ట్రోక్ అధికం
- గత ఏడాది ఏప్రిల్ నుంచి జనవరి మధ్య బ్రెయిన్ స్ట్రోక్ ఓపీలు 30 వేలు
- ప్రమాదాన్ని పెంచుతున్న ఆధునిక జీవనశైలి
- ముందస్తు జాగ్రత్తలతో ముప్పు నుంచి బయటపడచ్చని వైద్యుల సూచన



పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు యువ న్యాయవాదులను మరింత ప్రోత్సహించేందుకు జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక..

వరుసగా నాలుగో ఏడాది

వైఎస్సార్ లా నేస్తం

రాష్ట్రవ్యాప్తంగా 2,011 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో రూ.1,00,55,000 ను నేడే బటన్ నొక్కి జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

కొత్తగా 'లా' గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువ లాయర్లు వృత్తిలో నిలదొక్కుకునేందుకు 3 సంవత్సరాల పాటు నెలకు రూ. 5,000 చొప్పున స్టైఫండ్ అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్న జగనన్న ప్రభుత్వం..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటివరకు 4,248 మంది న్యాయవాదులకు మూడున్నరేళ్లలో అందించిన మొత్తం ఆర్థిక సాయం రూ. 35.40 కోట్లు..

మరింత సమర్థవంతంగా పథకాన్ని మానిటర్ చేసేలా..
ఏక కాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్ము అందుకుని వారి అవసరాలు తీర్చుకునేందుకు మరింత ఉపయోగపడేలా..
ఇక నుంచి ప్రతి ఆరు నెలలకోసారి బటన్ నొక్కి లబ్ధి అందించేలా పథకంలో మార్పులు..
పథకానికి అప్లై చేసుకోదలచిన వారు https://ysrlawnestham.ap.gov.in వెబ్ సైట్ లో తమ పేరును నమోదు చేసుకుని బ్యాంకు అకౌంట్, ఆధార్ నంబర్ ను పొందుపరిచి సర్టిఫికెట్స్ అప్ లోడ్ చేయాలి.



రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్‌తో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్..

న్యాయవాదుల సంక్షేమం కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌తో అడ్వకేట్ జనరల్ ఆధ్వర్యంలో లా, ఫైనాన్స్ సెక్రటరీలు సభ్యులుగా అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌ని ఏర్పాటు చేసిన జగనన్న ప్రభుత్వం..
కోవిడ్ నేపథ్యంలో ట్రస్ట్ నుంచి న్యాయవాదుల అత్యవసరాలకు రూ. 25 కోట్ల సాయం విడుదల చేసిన జగనన్న ప్రభుత్వం..
అర్హులైన న్యాయవాదులకు లోన్లు, మేజర్ ఆపరేషన్లు, ఇన్సూరెన్స్ వంటి అత్యవసరాలకు ఈ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేత..
ఈ ట్రస్ట్ నుంచి ఆర్థిక సాయం కోరే అభ్యర్థులు ఆన్ లైన్ లో sec_law@ap.gov.in ద్వారా లేదా నేరుగా లా సెక్రటరీకి అప్లై చేసుకోవాలి.



టోల్ ఫ్రీ నెం 1902ను సంప్రదించగలరు

న్యాయవాదులకు వరం వైఎస్సార్ లా నేస్తం..

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 22 ఫిబ్రవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ లా నేస్తం" ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి అర్హులైన జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

దుర్గమ్మ సేవలో గవర్నర్ దంపతులు



ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ దంపతులు మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్నారు. దర్శనానికి మహా మండపం ద్వారా కొండపైకి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతం పలికారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గవర్నర్ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. గవర్నర్‌కు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను చైర్మన్ రాంబాబు అందజేశారు.

సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన కర్ణాటక రిటైర్డ్ ఏడీజీ మూర్తి



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మూర్తి

సాక్షి,అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కర్ణాటక క్యాడర్‌కు చెందిన రిటైర్డ్ అడిషనల్ డీజీ ఏఎస్ఎన్ మూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. అలికన సత్యనారాయణ మూర్తి అడిషనల్ డీజీగా (కర్ణాటక క్యాడర్) పోలీస్ శాఖలో రిటైర్ అయ్యారు. ఆయన స్వస్థలం విజయనగరం జిల్లా రాజాం. తాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు మూర్తి తెలిపారు.

తల్లీబిడ్డ ఆరోగ్య రక్షణకు 'కేర్ కంపానియన్'

బెంగళూరు సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం



ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ నివాస్, సంస్థ ప్రతినిధులు

సాక్షి, అమరావతి: తల్లీబిడ్డ ఆరోగ్య పరిరక్షణ కోసం రూపొందించిన 'కేర్ కంపానియన్' కార్యక్రమాన్ని అమలు చేసేందుకు బెంగళూరుకు చెందిన యోస్ ఎయిడ్ ఫౌండేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, సంస్థ ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై మంగళవారం సంతకాలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ కేవీఎస్ఎస్ అనిల్‌కుమార్, జాయింట్ డైరెక్టర్ (చైల్డ్ హెల్త్, ఇమ్యూనైజేషన్) అర్జునరావు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్ మాట్లాడుతూ.. యోస్ ఎయిడ్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో తల్లీ, బిడ్డల (నవజాత శిశువుల) ఆరోగ్య పరిరక్షణ కోసం కేర్ కంపానియన్ ప్రోగ్రామ్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని జిల్లా, బోధనా, ఏరియా ఆస్పత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లలో ఈ కార్యక్రమం అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు వివరించారు. ఇందులో భాగంగా గర్భిణులు, బాలింతలకు సేవలందించే ఏఎన్ఎం, పీఎస్‌సీ, నవజాత శిశువుల సంరక్షణ వార్డులలో పని చేసే స్టాఫ్ నర్సులు, కౌన్సెలర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు నైపుణ్యాల పెంపు కోసం శిక్షణ ఇస్తామన్నారు. ఎంవోయూ చేసుకునేందుకు ముందు సంస్థ ప్రతినిధులు వైద్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబును కలిశారు.

పిరమల్, గోద్రేజ్, హిందూజా చైర్మన్‌లకు 'జీఐఎస్' ఆహ్వానం



నదిర్ గోద్రేజ్, అశోక్ హిందూజా, అజయ్ పిరమల్‌తో మంత్రి బుగ్గన

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ముంబైలో మంగళవారం ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. మార్చి 3,4 తేదీల్లో విశాఖ వేదికగా జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ (జీఐఎస్)లో పాల్గొనాల్సిందిగా వారిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానించారు. పిరమల్ పరిశ్రమ చైర్మన్ అజయ్ పిరమల్‌ను, గోద్రేజ్ సంస్థ చైర్మన్ నదిర్ గోద్రేజ్‌ను, హిందూజా సంస్థల గ్రూప్ చైర్మన్ అశోక్ హిందూజాను కలిసి సీఎం జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం నిర్వహించబోయే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు. ఏపీలో సహజ వనరులు, పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలపై మంత్రి చర్చించారు.

ఇంటర్ విద్యార్థులు, లెక్చరర్లకు నైపుణ్య శిక్షణ

ఏపీ ఎన్నార్టీఎస్‌తో ఇంటర్మీడియెట్ బోర్డు ఒప్పందం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఇంటర్మీడియెట్ కాలేజీలలోని విద్యార్థులు, లెక్చరర్లకు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీ ప్రవాసాంధ్రుల సంఘం (ఏపీఎన్నార్టీఎస్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఇంటర్మీడియెట్ బోర్డు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందం ప్రకారం విద్యార్థులు, లెక్చరర్లకు ఎన్ఆర్ఐ డాక్టర్లు, వర్చువల్ విధానంలో శిక్షణ ఇస్తారని పేర్కొంది. నైపుణ్యాల పెంపుతో పాటు పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడానికి నిపుణులు శిక్షణ ఇస్తారని తెలిపింది. ఈ శిక్షణ ఒక్కో కాలేజీ నుంచి ఇద్దరు చొప్పున 6,800 మందికి ఇవ్వనున్నట్లు పేర్కొంది.

నైపుణ్యాలు ప్రదర్శించేందుకు క్రీడలు దోహదం

విఐటి ఛాన్స్‌లర్ డాక్టర్ జి. విశ్వనాథన్

తాడికొండ: దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ఉమ్మడి వేదికపైకి తీసుకొచ్చి వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, క్రీడల్లో రాణించేందుకు విటోపియా–2023 ఎంతగానో దోహదం చేస్తుందని విఐటి వ్యవస్థాపకుడు, ఛాన్స్‌లర్ డాక్టర్ జి. విశ్వనాథన్ అన్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం ఐనవోలు విఐటి–ఏపీలో మంగళవారం విటోపియా–2023 వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాన్ని ఆయన చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. విశ్వనాథన్ మాట్లాడుతూ.. ఉత్సవంలో పాల్గొనేందుకు 45 వర్సిటీలు, కళాశాలల నుంచి 3,000 మందికి పైగా విద్యార్థులు రావడం గొప్ప విషయమన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి, పారా ఒలింపిక్ పోటీలకు, వాలీబాల్ జట్టుకు ఎంపిక చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి బ్యాడ్మింటన్ దిగ్గజం పీవీ సింధు, సంగీత దర్శకుడు దేవీశ్రీప్రసాద్, నటీనటులు హాజరుకానున్నట్లు తెలిపారు.

యంగ్ స్ట్రోక్



కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన 44 ఏళ్ల బసవయ్య విజయవాడ నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి. ఇతనికి మొన్న డిసెంబర్ 20న విధి నిర్వహణలో ఉండగా ఎడమవైపు చెయ్యి, కాలు చచ్చుబడిపోయాయి. దీంతో తోటి ఉద్యోగులు విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. బ్రెయిన్ స్ట్రోక్‌గా వైద్యులు నిర్ధారించారు. గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రికి వెళ్లడం, సకాలంలో వైద్యులు మెరుగైన చికిత్స అందించడంతో ఐదున్నర గంటల వ్యవధిలో బసవయ్య తేరుకున్నాడు.

విశాఖపట్నం నగరానికి చెందిన 35 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంటి నుంచే పనిచేస్తున్నాడు. రెండు నెలల క్రితం ఇంట్లో ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా వైద్య పరీక్షల అనంతరం బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురైనట్లుగా వైద్యులు గుర్తించారు.

సాక్షి, అమరావతి: ..ఈ రెండు ఘటనల్లో తీవ్రమైన పనిఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు స్ట్రోక్‌కు దారితీసినట్లు వైద్యులు తెలిపారు. ఈ తరహా యంగ్ స్ట్రోక్ ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒకప్పుడు 50–60 ఏళ్లు పైబడిన వారు బీపీలు, సుగర్‌లు నియంత్రణలో లేకపోవడంతో స్ట్రోక్ గురయ్యేవారు. అయితే, ఇప్పుడు మార్పు వచ్చింది. ప్రస్తుతం నమోదవుతున్న బ్రెయిన్ స్ట్రోక్ కేసుల్లో 20–30 శాతం బాధితుల వయస్సు 45 ఏళ్ల లోపే ఉంటోందని వైద్యులు చెబుతున్నారు. అలాగే, రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో బ్రెయిన్ స్ట్రోక్ ఓపీలు ఏటా పెరుగుతూ వస్తున్నాయి. 2020–21లో 1,476, 2021–22లో 24,197, ప్రస్తుత సంవత్సరంలో జనవరి నెలాఖరు నాటికి 22,928 ఓపీలు నమోదయ్యాయి.

ముప్పు తెచ్చిపెడుతున్న ఆధునిక జీవన శైలి

ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటివి మానవాళికి అనేక రకాల ముప్పును తెచ్చిపెడుతున్నాయి. ఇందులో బ్రెయిన్ స్ట్రోక్ కూడా ఒకటిగా వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత రోజుల్లో చదువుకునే పిల్లల నుంచి వృద్ధుల వరకూ ప్రతి ఒక్కరూ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దీనిని అధిగమించే చర్యలు చేపడుతున్న వారు మాత్రం చాలా తక్కువగా ఉంటున్నారు. దీంతో చిన్న వయసులోనే సుగర్, బీపీలు, ఊబకాయం వంటి సమస్యల బారిన పడుతున్నారు. అంతేకాక.. బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులు, కిడ్నీ, ఇతర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.

యువతలో బ్రెయిన్ స్ట్రోక్‌కు వైద్యులు చెబుతున్న కారణాలు..

- పొగతాగడం, మద్యం సేవించడం, గంజాయి, డ్రగ్స్ తీసుకోవడం.
- 15–24 ఏళ్ల వయస్సులోనే యువత మద్యం, ధూమపానానికి అలవాటు పడుతున్నారు. ఈ వయస్సులో స్మోకింగ్ అలవాటు చేసుకున్న వారికి పదేళ్ల గడిచేసరికి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు కనబడుతున్నట్లు తెలుస్తోంది. ధూమపానం, మద్యపానానికి బానిసలైన వారిలో 70–80 శాతం బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి ఆస్కారం ఉంటుంది.
- బీపీ, సుగర్ నియంత్రణలో లేకపోవడం.. ఊబకాయం ఉండటం. ప్రస్తుతం రాష్ట్రంలో 30 ఏళ్లు పైబడిన వారిలో 25 శాతం మంది బీపీ, సుగర్‌లతో బాధపడుతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 ఆధారంగా రాష్ట్రంలో 36.3 శాతం మంది మహిళల్లో, 31.3 శాతం పురుషుల్లో ఊబకాయం ఉంది.
- మహిళలు నెలసరిని వాయిదా వేయడం, అధిక రక్తస్రావాన్ని నియంత్రించుకోవడం కోసం వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోకుండా మందులు వాడటం.
- కరోనా బారినపడి కోలుకున్న 5 శాతం మంది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురవుతున్నారు.

జీవనశైలిలో మార్పు రావాలి



ఇస్కిమిక్ స్ట్రోక్, హెమరేజ్ స్ట్రోక్.. ఇలా రెండు రకాలుగా బ్రెయిన్ స్ట్రోక్ ఉంటుంది. మెదడులోని రక్తనాళాల్లో రక్త ప్రసరణ సక్రమంగా లేకపోవడంవల్ల శరీరంలోని కొన్ని భాగాలు చచ్చుబడటాన్ని ఇస్కిమిక్ స్ట్రోక్ అంటారు. రక్తనాళాలు చిట్లినప్పుడు హెమరేజిక్ స్ట్రోక్ అంటారు. హైబీపీ ఉన్న వారిలో హెమరేజ్ స్ట్రోక్ వస్తుంది. మా వద్దకు ఓపీ ఉన్న రోజుల్లో సగటున ఐదు కొత్త కేసులు వస్తున్నాయి. స్ట్రోక్ బాధితులను గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆస్పత్రికి తీసుకుని వస్తే ప్రాణాపాయం నుంచి తప్పించడానికి ఆస్కారం ఉంటుంది. జీవనశైలిలో మార్పు చేసుకోవడంతో పాటు, బీపీ, సుగర్, ఊబకాయం నియంత్రించుకోవడంపై ప్రజల్లో సరైన అవగాహన పెరిగితే స్ట్రోక్ ఘటనలను అరికట్టవచ్చు.

– డాక్టర్ దార వెంకట రమణయ్య, న్యూరాలజీ విభాగాధిపతి, విజయవాడ జీజీహెచ్

25 శాతం కేసులకే సర్జరీ అవసరం




బ్రెయిన్ స్ట్రోక్ ఘటనల్లో 25 శాతం మందికే సర్జరీ అవసరమవుతుంది. మిగిలిన 75 శాతం మెడికల్ మేనేజ్‌మెంట్‌తో నయమవుతుంది. కరోనా అనంతరం సర్జరీ ఘటనలు ఐదు శాతం మేర పెరిగాయి. కరోనా వచ్చిన వారిలో స్ట్రోక్ ఘటనలు కనిపిస్తున్నాయి. 25ఏళ్లలోపు వారు కూడా బ్రెయిన్ హెమరేజ్‌కు గురవుతున్నారు. ప్రస్తుతం అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. బాధితుడిని వీలైనంత త్వరగా ఆస్పత్రికి తరలించడమే కీలకంగా మారుతోంది. చాలా సందర్భాల్లో స్ట్రోక్‌కు ముందే లక్షణాలు బయటపడతాయి. ముఖం, చేతులు, కాళ్లు మొద్దుబారడం, కంటి చూపు మందగించడం జరుగుతుంది. ఇవి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదిస్తే ప్రాథమిక దశలోనే సమస్యను గుర్తించడంతో పాటు నయం చేయడానికి వీలుంటుంది.

– డాక్టర్ భవనం శ్రీనివాసరెడ్డి, న్యూరో సర్జన్, గుంటూరు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- రోజుకు 45 నిమిషాలు నడవాలి, ఇతర వ్యాయామాలు చేయాలి.
- శరీర బరువును నియంత్రించుకోవడం, బీపీ, షుగర్ వంటి సమస్యలు ఉంటే తరుచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.
- ఆహారంలో 25 శాతం పండ్లు, 30 శాతం కూరగాయలు, 25 శాతం పిండి పదార్థాలు, 20 శాతం ప్రొటీన్లు ఉండేలా చూసుకోవాలి. జంక్ ఫుడ్‌ను పూర్తిగా నియంత్రించాలి.
- తీవ్ర ఒత్తిడికి లోనవ్వకుండా ఉండాలి. తప్పనిసరిగా ఆరు గంటలు నిద్రపోవాలి.



జూనియర్ న్యాయవాదులకు అండగా లా నేస్తం

నేడు బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్న సీఎం జగన్



సాక్షి, అమరావతి: లా నేస్తం పథకం కింద రాష్ట్రంలో అర్హులైన 2,011 మంది జూనియర్ న్యాయవాదుల కోసం రూ.1,00,55,000లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. సీఎం వైఎస్ జగన్ బుధవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి ఆ మొత్తాన్ని జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లోకి జమచేయనున్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా జూనియర్ న్యాయవాదులను ఆదుకునేందుకు ప్రభుత్వం లా నేస్తం పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. లా నేస్తం ద్వారా కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదులు వృత్తిలో ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని నిలబడేందుకు వీలుగా అర్హులైన ప్రతీ జూనియర్ న్యాయవాదికి నెలకు రూ.5వేల చొప్పున మూడేళ్లపాటు ఆర్థిక సాయం అందిస్తున్నారు. బుధవారం చెల్లించబోయే మొత్తంతో కలిపి ఇప్పటివరకు 4,248 మంది న్యాయవాదులకు మూడున్నరేళ్లలో అందించిన ఆర్థిక సాయం రూ.35.40 కోట్లు. ఇదే సమయంలో న్యాయవాదులను ఆదుకునేందుకు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ సైతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇందుకోసం అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో న్యాయ, ఆర్థిక శాఖ కార్యదర్శులు సభ్యులుగా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసింది. కోవిడ్ సమయంలో న్యాయవాదులను ఆదుకునేందుకు ఈ కార్పస్ ఫండ్ నుంచి రూ.25 కోట్లను వైఎస్ జగన్ ప్రభుత్వం విడుదల చేసింది. అర్హులైన న్యాయవాదులకు రుణం, బీమా, ఇతర వైద్య అవసరాల నిమిత్తం ఈ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందచేస్తారు.

37 ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు

సాక్షి, అమరావతి: పురపాలక సంఘాల్లో సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ల ఏర్పాటుకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అనుమతిచ్చింది. గతంలో బిడ్లు వేసిన వారిలో అర్హతలున్న ఏజెన్సీలను ఎంపిక చేయడంతో పాటు, చేపట్టాల్సిన విధివిధానాలను, మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి ఉత్తర్వులిచ్చారు. 37 ప్రాంతాల్లోని డంపింగ్ యార్డులకు వచ్చే చెత్తను వివిధ పద్ధతుల్లో ప్రాసెస్ చేసేందుకు ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులను ఏర్పాటుచేయనున్నారు. వీటి ఏర్పాటుకు ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో ఇందుకు అవసరమైన చర్యలు చేపడుతూ మున్సిపల్ శాఖ ఆయా కమిషనర్లకు ఆదేశాలిచ్చింది. ఎంపికైన సంస్థలకు ఆయా డంపింగ్ యార్డు స్థలాలను నామమాత్రపు అద్దెకు కేటాయిస్తారు. ఏడాదికి చ.మీ. రూ.1 చొప్పున అద్దె నిర్ణయించారు. ప్రాజెక్టులు దక్కించుకున్న సంస్థలు ఆయా ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులను ఏర్పాటుచేసి 20 ఏళ్లపాటు నిర్వహిస్తారని, అనంతరం వాటిని ప్రభుత్వానికి అప్పగించేలా ఒప్పందం జరిగినట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సంపత్‌కుమార్ తెలిపారు. ఇక ముందుగా మొత్తం 16 పట్టణ స్థానిక సంస్థల్లో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టులకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా ఆయా మున్సిపల్ కమిషనర్లకు శ్రీలక్ష్మి ఆదేశాలు జారీచేశారు.

ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్



విశాఖ (ఏయూ క్యాంపస్): రాష్ట్రంలో వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులను రాబట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మార్చి 3, 4 తేదీల్లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి అమర్‌నాథ్ మంగళవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు పారిశ్రామిక దిగ్గజాలు పెద్దఎత్తున పెట్టుబడులతో వస్తున్నారని తెలిపారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ఆహ్వానించామని పేర్కొన్నారు. సదస్సుకు 14 రంగాలకు సంబంధించిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కూడా సదస్సుకు ఆహ్వానించామని చెప్పారు. సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఇప్పటికే 4,800 మంది రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. భోగాపురంలో 100 ఎకరాల్లో ఐటీ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి అమర్‌నాథ్ వివరించారు.

'తూర్పు'లో తొలి నామినేషన్



ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలాక్కియాకు నామినేషన్ అందిస్తున్న కుడుపూడి సూర్యనారాయణ, చిత్రంలో మంత్రులు, తదితరులు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలాక్కియాకు ఒక సెట్ నామినేషన్‌ను ఆయన అందజేశారు. మంత్రులు.. పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, ఎంపీలు.. పిల్లి సుభాష్‌చంద్రబోస్, చింతా అనురాధ, పార్టీ కాకినాడ, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల అధ్యక్షులు.. కురసాల కన్నబాబు, పొన్నాడ సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు తదితరులతో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కుడుపూడి సూర్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు.

సంక్షేమ సర్కారు ఆదర్శ పాలన

▶ మొదటి పేజీ తరువాయి



ప్రసంగిస్తున్న గవర్నర్

ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

అందరికీ సంక్షేమ ఫలాలు ఆశ్చర్యమే

రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటం సంతోషదాయకం. సమాజంలో ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమ పథకాలను అందిస్తుండటం నిజంగా అబ్బురం. వీటిపై మేం చాలాసార్లు చర్చించుకున్నాం. ఇన్ని సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు అన్ని నిధులు ఎలా సమకూరుస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌ను అడిగితే అంతా దేవుడి ఆశీర్వాదమని వినమ్రంగా బదులిచ్చారు. చిత్తశుద్ధితో పథకాలను ఆయన విజయవంతంగా అమలు చేస్తున్నారు.

దేశానికి ఆదర్శంగా ఆర్బీకేలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు దేశానికి ఆదర్శప్రాయం. ఆయన కోరికపై ఓసారి వాటిని సందర్శించి ముగ్ధుడినయ్యా. సమాజంలో దాదాపు 70 శాతం ఉన్న రైతుల అన్ని అవసరాలను ఒకేచోట తీర్చేలా ఆర్బీకేలను తీర్చిదిద్దారు. భూసార పరీక్షలు నిర్వహణ నుంచి విత్తనాలు, ఎరువుల పంపిణీ వరకు అన్ని సేవలు అక్కడే అందిస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రైతులు తమ పంటలను ఆర్బీకేల ద్వారా సరైన ధరకు విక్రయించగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు చెప్పా.



గవర్నర్‌కు వీడ్కోలు సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్, మండలి చైర్మన్ మోషేన్‌రాజు, మంత్రులు, ఉన్నతాధికారులు

కోవిడ్ సమర్థంగా కట్టడి

కోవిడ్ మహమ్మరిని సమర్థంగా కట్టడి చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవంతమయ్యారు. అన్ని వ్యవస్థలు, ప్రభుత్వ శాఖలను సమర్థంగా సమన్వయపరిచారు. వైద్యులు, వైద్య సిబ్బంది, సమాజంలో వివిధ వర్గాలు స్పందించిన తీరు అమోఘం. ఆరోగ్యశ్రీ ఓ అద్భుతమైన పథకం. అదే తరహాలో కేంద్రం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోంది.

రాజ్యాంగ సంప్రదాయాన్ని పాటించారు

సీఎం జగన్ సదా రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్రం, దేశం అభివృద్ధి, సమాజానికి మేలు చేయడమే రాజకీయ నేతల అంతిమ లక్ష్యం కావాలి. అవన్నీ ముఖ్యమంత్రి జగన్ ఆచరణలో చూపిస్తున్నారు. గవర్నర్‌తో సత్సంబంధాలను కొనసాగించి గొప్ప రాజ్యాంగ సంప్రదాయాన్ని పాటించారు. ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై మేం తరచూ సంప్రదింపులు జరిపాం. ప్రజల శ్రేయస్సే అత్యంత ప్రాధాన్యత అంశంగా మేమిద్దరం భావించాం. అందుకే సమస్యల పరిష్కారం కోసం మెరుగైన రీతిలో చర్యలు తీసుకోగలిగాం. ముఖ్యమంత్రి జగన్‌తో అనుబంధాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా. ఆయన్ను మా



గవర్నర్ వీడ్కోలు సభలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్

కుటుంబ సభ్యుడిగా భావిస్తా.

ప్రజా ప్రభుత్వం సజావుగా పని చేసేలా..

గవర్నర్ హోదాలో శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల మధ్య సుహృద్భావపూర్వక వాతావరణాన్ని నెలకొల్పి ప్రజా ప్రభుత్వం సజావుగా సాగేలా చొరవ తీసుకున్నా. అందులో చాలావరకు సఫలీకృతమైనట్లు భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌ను విడిచివెళ్లడం కాస్త బాధగానే ఉంది. విధి నిర్వహణలో భాగంగా చత్తీస్‌గఢ్ వెళ్తున్నా. ఏపీ ప్రజలు కనబరిచిన ప్రేమాభిమానాలు, ఆదరణను ఎప్పటికీ మరవలేను. ఆంధ్రప్రదేశ్‌ను నా రెండో ఇల్లుగా భావిస్తున్నా. నాకు సహకరించిన సీఎం జగన్, మంత్రులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు.

వెంకన్న చిత్రపటం బహూకరణ

వీడ్కోలు సందర్భంగా తంజావూరు శైలిలో రూపొందించిన తిరుమల శ్రీవారు, పద్మావతి అమ్మవార్ల చిత్రాలతో కూడిన మొమెంటోను గవర్నర్‌కు సీఎం బహూకరించారు. జ్ఞాపికను అందించే ముందు సీఎం జగన్ తన పాదరక్షలు విడిచి పెట్టి చిత్రపటాన్ని అందించగా గవర్నర్ కూడా తన పాదరక్షలను వదిలేసి జ్ఞాపికను స్వీకరించారు. గవర్నర్ హరిచందన్ గౌరవార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం

- గవర్నర్ హరిచందన్ వీడ్కోలు కార్యక్రమంలో సీఎం జగన్
- రాజ్యాంగ విలువలకు పెద్దపీట వేశారు
- వ్యవస్థల మధ్య సమన్వయం ఎలా ఉండాలో చూపారు

■ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించి రాజ్యాంగ విలువలకు పెద్దపీట వేశారని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. గవర్నర్‌గా మూడేళ్ల పదవీ కాలంలో రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమన్వయం ఎలా ఉండాలో ఆచరణలో గొప్పగా చూపించారన్నారు. ఓ ఆత్మీయుడైన పెద్ద మనిషిగా గవర్నర్ వ్యవస్థకు నిండుతనం తెచ్చారని ప్రశంసించారు. చత్తీస్‌గఢ్ గవర్నర్‌గా వెళుతున్న హరిచందన్‌కు ప్రజలు, ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలతోపాటు ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. సీఎం ఏమన్నారంటే..

విద్యావేత్త, న్యాయ నిపుణుడు, స్వాతంత్ర్య సమరయోధుడు..

గవర్నర్లకు, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య సంబంధాలపై ఈమధ్య కాలంలో చాలా సందర్భాలలో వార్తలు చూస్తూనే ఉన్నాం. మన రాష్ట్రం మాత్రం అందుకు భిన్నం. ఓ తండ్రిలా, పెద్దలా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక్కడి ప్రజా ప్రభుత్వానికి మన గవర్నర్ సంపూర్ణంగా సహకరించి వాత్సల్యం చూపారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఉన్నత విద్యావేత్త, న్యాయ నిపుణుడు. వీటన్నింటికీ మించి ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. ఒడిశా ప్రభుత్వంలో నాలుగుసార్లు మంత్రిగా పని చేసి తాను బాధ్యతలు నిర్వహించిన ప్రతి శాఖలోనూ తనదైన ముద్ర చూపారు. ఒడిశా అసెంబ్లీకి ఐదుసార్లు ఎన్నికైన ఆయన 2000 ఎన్నికల్లో సమీప ప్రత్యర్థిపై 95 వేల మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు. న్యాయవాదిగా కూడా పనిచేసిన విశ్వభూషణ్ హరిచందన్ ఒడిశా హైకోర్టు బార్ అసోసియేషన్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించి న్యాయవాదుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పాటుపడ్డారు. ఆయన సతీమణి సుప్రవ హరిచందన్ వెన్నుదన్నుగా నిల్చి ఎన్నో విజయాలకు కారణమయ్యారు. ఆమెకి కూడా రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం, నా కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా. దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో విశ్వభూషణ్ హరిచందన్ దంపతులు నిండు నూరేళ్ల జీవించి ఇంకా ఎంతో సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నా. ఆయనతో పంచుకున్న తీపి జ్ఞాపకాలు మా మనసులో ఎప్పటికీ నిలిచి ఉంటాయి.

క్లుప్తంగా...

వినియోగదారుల పరిరక్షణ కమిషన్ల ఎంపిక కమిటీ చైర్‌పర్సన్‌గా జస్టిస్ శేషసాయి



సాక్షి, అమరావతి: వినియోగదారుల పరిరక్షణలో భాగంగా రాష్ట్ర, జిల్లా కమిషన్ల అధ్యక్షులు, సభ్యుల ఎంపిక కమిటీ చైర్‌పర్సన్‌గా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. కమిటీ సభ్యులుగా పౌరసరఫరాల శాఖ, న్యాయశాఖ కార్యదర్శులు వ్యవహరించనున్నారు.

మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరిట అవార్డులు

5 జాతీయ, 5 అంతర్జాతీయ, ఒక లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



ప్రొ. చందు రవిశంకర్

ఆత్మకూరు: దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరిట సొసైటీ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ ఇండియా సంస్థ తరఫున ఇంజనీరింగ్ అధ్యాపకులు, విశ్రాంత అధ్యాపకులకు అవార్డులు అందజేయనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకుడు ప్రొఫెసర్ చందు రవిశంకర్ తెలిపారు. నెల్లూరు జిల్లా బ్రాహ్మణపల్లిలో మంగళవారం జరిగిన మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉత్తమ సేవలు, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే అధ్యాపకులకు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులను, పురస్కారాలను తమ సంస్థ తరఫున అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ, యూనివర్సిటీ కాలేజీలు, డీమ్డ్ యూనివర్సిటీల అధ్యాపకులను ఈ అవార్డులకు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఏప్రిల్ 29వ తేదీన గుంటూరులోని మెడికల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్న 'ఫ్యూచర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్' సదస్సులో ఎంపిక చేసిన ఐదుగురు అధ్యాపకులకు జాతీయ అవార్డులు, మరో ఐదుగురికి అంతర్జాతీయ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఢిల్లీ ఐఐటీకి చెందిన విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి.రామ్‌గోపాల్‌కు 'మేకపాటి గౌతమ్‌రెడ్డి జీవిత సాఫల్య పురస్కారం' అందజేస్తామని ప్రకటించారు.

22న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల



తిరుచానూరు ఆలయం వెలుపల కుటుంబ సభ్యులతో హోం మంత్రి వనిత

తిరుమల: మార్చి, ఏప్రిల్, మే నెలకు సంబంధించి శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను ఈ నెల 22న సాయంత్రం 4 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. వీటిలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలున్నాయి. మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన మిగతా ఆర్జిత సేవా టికెట్లకు ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియ 22న ఉదయం 10 గంటల నుంచి 24న ఉదయం 10 గంటల వరకు ఉంటుంది. లక్కీడిప్ లో టికెట్లు పొందిన వారు సొమ్ము చెల్లించి సేవను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

సర్వ దర్శనానికి 10 గంటలు

తిరుమలలో రద్దీ సాధారణంగా ఉంది. సోమవారం అర్ధరాత్రి వరకు 61,374 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.4.20 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు ఉన్నవారికి సకాలంలో, దర్శనం టికెట్లు లేనివారికి 10 గంటల్లో, ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న వారికి 2 గంటల్లో దర్శనమవుతోంది. కాగా, శ్రీవారిని మంగళవారం ఏపీ హోం మంత్రి తానేటి వనిత, ఇండియన్ క్రికెట్ క్రీడాకారుడు సూర్యకుమార్ యాదవ్, ఎంపీలు ప్రిన్సెస్ దియా కుమారి, శ్రీకృష్ణదేవరాయలు దర్శించుకున్నారు. అలాగే, మంత్రి తానేటి వనిత కుటుంబ సభ్యులతో తిరుచానూరుకు వెళ్లి పద్మావతీ అమ్మవారిని కూడా దర్శించుకున్నారు.

షుగర్ ఇండస్ట్రీ వర్క్‌షాప్‌పై పుస్తకావిష్కరణ

తణుకు: పశ్చిమ గోదావరి జిల్లా తణుకు ఆంధ్రా షుగర్స్ సంస్థ ఆధ్వర్యంలో 'మై ప్రెజెంటేషన్స్ ఎట్ షుగర్ ఇండస్ట్రీ వర్క్‌షాప్, కాంగ్రెస్' పుస్తకాన్ని సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 1978 నుంచి ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో చక్కెర పరిశ్రమకు సంబంధించిన వర్క్‌షాపులు, సమావేశాల్లో సమర్పించిన పరిశోధన పత్రాల ఆధారంగా షుగర్ టెక్నాలజిస్టులకు ఉపయోగపడేలా ఈ పుస్తకాన్ని రూపొందించినట్టు ఆంధ్రా షుగర్స్ సంస్థ జేఎండీ ముళ్లపూడి నరేంద్రనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన 31వ ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ షుగర్ కేన్ టెక్నాలజిస్ట్స్ (ఐఎస్ఎస్‌సీటీ) సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ అవస్థి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కేంద్ర ఆహార, పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సుబోధ్ కుమార్ సింగ్, ఐఎస్ఎస్‌సీటీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రౌల్ క్యాస్టిల్లో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జేక్విలో ఆల్బర్ట్, కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ రంజిత్ పూరీ, నేషనల్ షుగర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ నరేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ యంత్రం సూపర్

సూపర్ కేన్ హార్వెస్టర్‌తో రైతులకు ఎంతో మేలు.. చెరకు నరికే కూలి 50 శాతం ఆదా

- కూలీల కొరతకు చెక్
- టన్ను కోతకు కూలీలైతే రూ.800 నుంచి రూ.1,200
- సూపర్ కేన్ హార్వెస్టర్‌కు రూ.400
- ఈ యంత్రంతో రోజుకు 25 టన్నుల కోత
- ఫలించిన ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ కృషి
- చెరకు రైతుకు తీపి పంచే యంత్రం



సాక్షి, అమరావతి: చెరకు రైతులు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న కూలీల కొరతను అధిగమించేందుకు అత్యాధునిక యంత్రం అందుబాటులోకి వచ్చింది. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న యంత్రాల్లోని సాంకేతిక లోపాలను అధిగమించేలా దీన్ని రూపొందించారు. ఈ యంత్రం కూలీల కొరతవల్ల రైతులు పడుతున్న వెతలకు చెక్ పెట్టడమే కాదు.. కోత వ్యయాన్ని సగానికి పైగా తగ్గిస్తుంది. దేశంలో ప్రధానమైన వాణిజ్యపంటల్లో చెరకు ఒకటి. దేశవ్యాప్తంగా 48.51 లక్షల హెక్టార్లలో సాగవుతోంది. మన రాష్ట్రంలో 55 వేల హెక్టార్లలో చెరకు సాగుచేస్తున్నారు. ఏటా పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులతో పాటు కూలీల కొరత, కొత్తగా పుట్టుకొస్తున్న చీడపీడలు (పసుపు ఆకు, వైరస్ తెగుళ్లు) రైతులను వేధిస్తున్నాయి. సాగుకాలంలో కనీసం 40 రోజులు కూలీల అవసరం తప్పనిసరి. కూలీలు లేనిదే కోత కొయ్యలేని పరిస్థితి నెలకొంది.

పెట్టుబడిలో 35 శాతం కూలీలకే..

గిరాకీని బట్టి టన్ను చెరకు నరకడానికి రూ.800 నుంచి రూ.1,200 వరకు డిమాండ్ చేస్తున్నారు. ఇలా ఎకరాకు రూ.24 వేలకు పైగా కూలీల కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. మొత్తం సాగువ్యయంలో 35 శాతంగా నమోదవుతున్న కూలీల ఖర్చు రైతులకు భారంగా మారుతోంది. అయినప్పటికీ సమయానికి కూలీలు దొరక్క రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో రకాల చెరకు కోత యంత్రాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ వాటిలోని సాంకేతిక లోపాలు చక్కెర రికవరీకి అవరోధంగా ఉంటున్నాయి. దీంతో కోత సమయంలో ఎక్కువమంది రైతులు కూలీలపైనే ఆధార పడుతున్నారు. మేలైన కోత యంత్రాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ వ్యవసాయ ఇంజనీరింగ్ శాస్త్రవేత్తలు చేసిన కృషి ఫలించింది. కోల్హాపూర్‌లో వాడుకలో ఉన్న జైపూర్ వారి సూపర్ కేన్ హార్వెస్టర్‌ను అధ్యయనం చేశారు. కాస్త మార్పులు చేసి మన ప్రాంతానికి, మన రైతులకు అనుకూలంగా తీర్చిదిద్దారు.

టన్నుకు రూ.400 చెల్లిస్తే చాలు..

ఈ యంత్రం ధర మార్కెట్‌లో రూ.33 లక్షలుగా ఉంది. 75 హెచ్‌పీ ట్రాక్టర్ రూ.13 లక్షలు, సూపర్ గ్రబ్బర్ రూ.4 లక్షలు కలిపి మొత్తం రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. ఈ యంత్రం గంటకు 3–4 టన్నుల చొప్పున రోజుకు 25 టన్నుల చెరకును సునాయాసంగా నరికేస్తుంది. ఎక్కడికైనా ఈజీగా తరలించవచ్చు. ఈ యంత్రం సాయంతో చెరకు నరికేందుకు టన్నుకు రూ.400 చొప్పున వసూలు చేస్తున్నారు. సరాసరి చెరకు దిగుబడి ఎకరాకు 30 టన్నులుగా తీసుకుంటే కూలీలతో నరికితే టన్నుకు రూ.800 చొప్పున రూ.24 వేలు ఖర్చవుతుంది. అదే ఈ యంత్రంతో నరికితే టన్నుకు రూ.400 చొప్పున 30 టన్నులకు రూ.12 వేలకు మించి ఖర్చవదు. అంటే కూలీలతో నరికించే దానికంటే ఖర్చును 50 శాతం వరకు తగ్గిస్తుంది.

ఎలా పనిచేస్తుందంటే..

ఈ సూపర్ కేన్ హార్వెస్టర్ చెరకును నేలమట్టానికి నరికి చక్కెర కర్మాగారానికి తరలించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పైగా చక్కెర రికవరీకి ఏమాత్రం ఢోకా ఉండదు. ఈ హార్వెస్టర్ కింద, పై భాగాల్లో రెండు కట్టర్ బ్లేడులతో పాటు ఒక డిట్రాషింగ్ యూనిట్ ఉంటాయి. కట్టర్ బ్లేడులను చెరకు పొడవును బట్టి హైడ్రాలిక్ పవర్ సహాయంతో కావాల్సిన ఎత్తుకు సర్దుబాటు చేసుకోవచ్చు. కింద భాగంలో ఉండే కట్టరు బ్లేడు చెరకును నేలమట్టానికి నరికితే పైభాగంలో ఉండే కట్టరు బ్లేడ్ చెరకు మువ్వను కోస్తుంది. తర్వాత చెరకు గడలు బెల్ట్ సాయంతో డిట్రాషింగ్ యూనిట్‌లోకి వెళతాయి. ఈ యూనిట్‌లో చెరకు గడలకు ఉన్న ఎండుటాకులను తెంచి పూర్తిగా శుభ్రం చేస్తుంది. ఆ తర్వాత యంత్రం వెనుక భాగంలో ఉండే ట్రాలీలోకి పంపుతుంది. ఈ ట్రాలీ నుంచి సూపర్ గ్రబ్బర్ అనే యంత్రం ట్రాక్టర్‌లోకి లోడ్ చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియను పూర్తిగా యంత్రమే చేస్తుంది.

కూలీల వెతలుండవు



సూపర్ కేన్ హార్వెస్టర్ మన ప్రాంతానికి, మన రైతులకు చాలా అనుకూలమైనది. చాలా ఈజీగా వినియోగించవచ్చు. ఏళ్ల తరబడి రైతులెదుర్కొంటున్న కూలీల వెతలకు పూర్తిగా చెక్ పెట్టొచ్చు. కోత ఖర్చు సగానికిపైగా తగ్గిపోతుంది. ఈ యంత్రంతో కోత కోస్తే చక్కెర రికవరీ శాతం పెరుగుతుందే తప్ప తగ్గే చాన్స్ ఉండదు.

– డాక్టర్ పి.వి.కె.జగన్నాథరావు, వ్యవసాయ ఇంజనీరింగ్ శాస్త్రవేత్త, అనకాపల్లి

మత్తు వదలరా.. చెత్త ఎత్తరా.!

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బీచ్ శుభ్రం చేయాలని నిందితులకు శిక్ష విధించిన కోర్టు



మందుబాబులతో బీచ్‌ను శుభ్రం చేయిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం మత్తులో వాహనాలు నడిపిన మందుబాబులకు మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టు వినూత్నమైన శిక్ష వేసింది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 52 మందిని మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం పోలీసులు హాజరు పరిచారు. వారందరితో ఆర్.కె.బీచ్‌లో చెత్తను ఎత్తి బీచ్ శుభ్రం చేయాలని కోర్టు శిక్ష విధించింది. దీంతో మూడో పట్టణ ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు ఆధ్వర్యంలో పోలీసులు ఈ శిక్షను అమలు చేశారు. వారితో బీచ్‌లో చెత్తను ఎత్తించారు. సాధారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానా విధిస్తారు. కానీ ఇటువంటి శిక్ష విధించటంతో మందుబాబుల మత్తు దిగిపోయింది. ఇప్పటికైనా అలాంటి వారిలో మార్పు వస్తుందని ఆశిద్దాం.

శ్రీశైలం దేవస్థానానికి 4,500 ఎకరాలు ఇచ్చేందుకు రెడీ

అటవీ శాఖ అంగీకారం.. కేంద్రానికి లేఖ

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం దేవస్థానానికి చెందిన 4,500 ఎకరాల భూమిని అప్పగించేందుకు అటవీశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. గత 50 ఏళ్లుగా ఈ భూమికి సంబంధించిన సమస్య అటవీ శాఖకు, దేవస్థానానికి మధ్య పెండింగ్‌లో ఉంది. ఇటీవల శ్రీశైల దేవస్థానానికి చెందిన భూముల వివరాలు పురాతన శాసనం ద్వారా వెలుగులోకి వచ్చాయి. దాని ఆధారంగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అటవీశాఖ అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతోపాటు ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ వెంటనే అటవీ, దేవదాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఉమ్మడిగా అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సర్వే చేయించారు. వారు ఆ 4,500 ఎకరాల భూమి శ్రీశైలం దేవస్థానానికి చెందినదేనని ధ్రువీకరించారు. దీంతో రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆ భూమిని దేవస్థానానికి అప్పగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం నాగార్జున సాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ కేంద్ర కార్యాలయంలో శ్రీశైలం దేవస్థానం ఈవో ఎస్.లవన్న, అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ అలెన్‌చాంగ్‌టెరాన్ ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. ఆ కాపీని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వై.మధుసూదన్‌రెడ్డి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వై.శ్రీనివాస రెడ్డిలకు పంపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవదాయ శాఖకు భూమిని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. త్వరలోనే కేంద్రం నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని, ఆ వెంటనే దేవదాయ శాఖకు భూమిని అప్పగిస్తామని అలెన్‌చాంగ్‌టెరాన్ తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న శ్రీశైలం దేవస్థానం ఈవో ఎస్.లవన్న, అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ అలెన్‌చాంగ్‌టెరాన్

సామాజిక న్యాయ నిర్మాత సీఎం జగన్

మహనీయులు కన్న కలలను సీఎం నెరవేర్చారు.. ఏపీ దేశానికే రోల్‌మోడల్

- మంత్రులు.. జోగి, బొత్స, మేరుగు, కారుమూరి
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వైఎస్సార్ విగ్రహం వద్ద ప్లకార్డులను ప్రదర్శిస్తున్న మంత్రులు, నాయకులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఉన్నంత కాలం సామాజిక న్యాయ నిర్మాతగా, సామాజిక విప్లవకారుడిగా సీఎం వైఎస్ జగన్ పేరు నిలిచిపోతుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 60 శాతానికి పైగా ఎమ్మెల్సీ పదవులు ఇచ్చినందుకు మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగు నాగార్జున మంగళవారం విజయవాడలోని పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పుష్పాభిషేకం, సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనలు, ఆశయాల్ని సీఎం జగన్ అమలు చేసి చూపించారని తెలిపారు. సామాజిక న్యాయం అంటే ఇలా ఉండాలని రుజువు చేశారన్నారు. పంచాయతీ మెట్లు కూడా ఎక్కలేని పరిస్థితుల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఉన్నత శిఖరాలకు ఎక్కిస్తున్నారని చెప్పారు. సామాజిక న్యాయానికి రూపకల్పన చేసి పెత్తందారీ వ్యవస్థను బద్దలు కొట్టారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సీఎం జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

దేశంలోనే ఎవరూ చేయలేదు..

విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. గత ఎన్నికలకు ముందు జరిగిన బీసీ సభలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. తాజాగా 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 14 ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కేటాయించారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో, దేశంలో బడుగు, బలహీనవర్గాలకు ఇంత పెద్ద మొత్తంలో ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. గతంలో పనిచేసిన వారు బీసీలకు అంత చేశాం.. ఇంత చేశామంటూ మాటలు మాత్రమే చెప్పారని ఎద్దేవా చేశారు. తాము ఊహించనంతగా సీఎం వైఎస్ జగన్ బీసీలకు 68 శాతానికిపైగా సీట్లు కేటాయించారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా రాజ్యాధికారంలో బడుగులకు అత్యున్నత స్థానం కల్పించినందుకు గర్వపడుతున్నామన్నారు. ఏపీ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో మహనీయులు కన్న కలలు నెరవేరుతున్నాయని చెప్పారు. శాసనమండలిలో 14 స్థానాలు కేటాయించడం నభూతో న భవిష్యత్ అని అన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శివరామకృష్ణ పాల్గొన్నారు.

మాదిగల కలను నెరవేర్చిన సీఎం జగన్

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

సాక్షి, అమరావతి: చట్ట సభలో మాదిగలకు అవకాశం కల్పించి తమ వర్గం చిరకాల స్వప్నాన్ని సీఎం వైఎస్ జగన్ నెరవేర్చారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఏడు దశాబ్దాలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుంచి చట్టసభల్లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని చెప్పారు. తమ రిజర్వ్‌డ్ స్థానాలను కూడా ఎస్సీలకే కేటాయించేవారని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్నేళ్లకు తమ ఆకాంక్షను అర్థం చేసుకున్న సీఎం జగన్ కోనసీమ జిల్లా నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొమ్మి ఇజ్రాయిల్‌ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇది జగన్ మాదిగలకు ఇచ్చిన గౌరవంగా పేర్కొంటూ సీఎంకు మంద కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

మీరు సోంబేర్లు.. మీకు పోరాట పటిమ లేదు!

వన్నెకుల క్షత్రియులనుద్దేశించి టీడీపీ నేత నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు



పోలీసులతో నారా లోకేశ్ వాగ్వాదం

రేణిగుంట(తిరుపతి జిల్లా): 'మీరు సోంబేర్లు.. మీకు పోరాటపటిమ లేదు' అంటూ వన్నెకుల క్షత్రియులపై టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నుంచి ఏర్పేడు మండలం కోబాక వరకు నారా లోకేశ్ పాదయాత్ర చేశారు. మార్గంమధ్యలో బండారుపల్లి సమీపంలో వన్నెకుల క్షత్రియుల సంఘం నేతలతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. లోకేశ్ మాట్లాడుతూ 'మీరు సోంబేర్లు అబ్బా.. మీకు పోరాటపటిమ లేదు. గట్టిగా నిలదీసి సాధించుకునే మనస్తత్వం లేదు. మేం అధికారంలోకి వస్తే మీకు సామాజికంగా, రాజకీయంగా ప్రాధాన్యత కల్పించే బాధ్యతను తీసుకుంటాం' అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వస్తే బెల్టు షాపులను నిర్మూలిస్తామని.. 50 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని లోకేశ్ చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా అన్ని పథకాలకు వైఎస్ జగన్ ప్రభుత్వం కోతలు విధిస్తోందని ఆరోపించారు. వైఎస్సార్ హయాంలో సైతం ఏనాడూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్‌లో లేవన్నారు. అంతకుముందు శ్రీకాళహస్తిలో ముస్లిం, మైనార్టీ నాయకులతో లోకేశ్ సమావేశమయ్యారు. సమావేశంలో టీడీపీ నేతలు బొజ్జల సుధీర్‌రెడ్డి, రెడ్డివారి గురవారెడ్డి, సత్రవాడ మునిరామయ్య పాల్గొన్నారు.

పాదయాత్రకు ప్రజా స్పందన కరువు..

లోకేశ్ పాదయాత్రకు శ్రీకాళహస్తి మండలంలో ప్రజా స్పందన కరువైంది. కొద్ది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తప్ప స్థానికులు కనిపించలేదు. వార్తల్లో నిలిచేందుకు లోకేశ్ ఇష్టారీతిన నిబంధనలను ఉల్లంఘించారు. తొండమాన్‌పురం వద్ద పోలీసులతో లోకేశ్ వాగ్వాదానికి దిగారు.

బీసీలంతా బాబును నిలదీయాలి

- ఇన్ని ఎమ్మెల్సీ స్థానాల ఖాళీలొస్తే.. బాబు కౌంటర్ పెట్టి అమ్మేవాడు
- పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి

సాక్షి, అమరావతి: బీసీలకు రాజ్యసభ స్థానాలను, ఎమ్మెల్సీ స్థానాలను ఇంతకాలం ఎందుకు ఇవ్వలేకపోయావు అని బీసీలంతా చంద్రబాబును నిలదీయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీలొస్తే.. బాబు కౌంటర్ పెట్టి ధనవంతులకు అమ్ముకునేవాడని విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలవారు పాలకులుగా మారితే సమసమాజం సాకారం అవుతుందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కలలుగన్నట్టుగా రాష్ట్రంలో సీఎం జగన్ అడుగడుగునా సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. 'అన్నింటా బీసీలకు పెద్ద పీట వేసి, ఏలూరు బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన దానికంటే మించి చేస్తూ, బీసీల గౌరవాన్ని పెంచిన గొప్ప సీఎం వైఎస్ జగన్. 55 మంది బీసీలకు ఎమ్మెల్యేలుగా స్థానం కల్పించి, నలుగురు బీసీలను రాజ్యసభకు పంపి, బీసీల గుండెల్లో జగన్ చిరస్థాయిగా నిలిచిపోయారు. 14 ఏళ్ల బాబు సీఎంగా ఉన్నప్పుడు బీసీలకు ఏం చేసిందీ, ఈ నాలుగేళ్లలోపే బీసీలకు సీఎం జగన్ ఏం చేసిందీ గణాంకాలతో సహా చూపిస్తాం. చర్చకు వచ్చే ధైర్యం ఉందా? అని బాబుకు సవాల్ విసురుతున్నాను. ఈ మూడున్నరేళ్లలో ఏకంగా 85 వేల మందికిపైగా బీసీలకు వేర్వేరు పదవులు ఇచ్చిన జగనన్నను బీసీలు గుండెల్లో పెట్టుకుంటున్నారు.' అని కారుమూరి అన్నారు.


సామాజిక న్యాయంపై అసెంబ్లీలో చర్చిద్దాం

- చంద్రబాబూ.. బడ్జెట్ సమావేశాలకు రా..
- గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

సాక్షి, అమరావతి: బలహీనవర్గాల ప్రజలు తల ఎత్తుకుని జీవించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందని, రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో సంక్షేమం, అభివృద్ధి వెల్లివిరుస్తున్నాయని గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ చెప్పారు. సామాజిక న్యాయం అంటే ఏంటో సీఎం జగన్ నిరూపించారని పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎప్పుడూ లేని విధంగా సామాజిక న్యాయానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారని, ఇది ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో మరోసారి రుజువైందని చెప్పారు. 'చంద్రబాబూ.. బీసీలకు ఎవరి హయాంలో మేలు జరిగిందో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దాం. వస్తావా? ఆ రోజు నీ భార్యను ఎవరూ ఏమీ అనకపోయినా.. అన్నారంటూ అసెంబ్లీ నుంచి పారిపోయావు. రోడ్ల మీదికొచ్చి పనికిమాలిన సొల్లు కబుర్లు చెబుతున్నావు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై ప్రేమ ఉంటే అసెంబ్లీకి రా. 2014–19 వరకు వీరందరికీ ఏం చేశావో, 2019 నుంచి 2023 వరకు మా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారో చర్చిద్దాం. టీడీపీ హయాంలో చంద్రబాబు శాసనమండలి, రాజ్యసభ స్థానాలను అమ్ముకుంటే ఎన్ని రూ.కోట్లు వస్తాయని ఎదురు చూసేవారు. ఈ పెత్తందారీ పోకడలకు వ్యతిరేకంగా సీఎం జగన్ జాలరి, వడ్డెర, కల్లుగీత కార్మికుడు.. ఇలా సామాజిక వృత్తులు చేసుకునే వారందరినీ శాసనమండలిలో కూర్చోబెడుతున్నారు.' అని జోగి రమేష్ అన్నారు.

పట్టభద్రుల ఎన్నికలను సీరియస్‌గా తీసుకోండి

టీడీపీ నేతలతో చంద్రబాబు



సాక్షి, అమరావతి: పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రయత్నించాలని టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు. పార్టీ ఇన్‌చార్జిలు, ముఖ్య నేతలతో పార్టీ కార్యాలయం నుంచి మంగళవారం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. శాసనమండలిని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం వైఎస్ జగన్‌కు ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. తన మాట నెగ్గలేదనే అహంకారంతో మండలి రద్దుకు తీర్మానం చేశారని విమర్శించారు. మండలి లాంటి వ్యవస్థలను అగౌరవపరిచిన ముఖ్యమంత్రి ఏ మొహం పెట్టుకుని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెట్టి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. పార్టీ నేతలంతా ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఇన్‌చార్జిలు, పార్టీ నేతల పనితీరుకు, సమర్థతకు ఈ ఎన్నికలు పరీక్షగా ఉండబోతున్నాయన్నారు. ఈస్ట్ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, వెస్ట్ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.చిరంజీవిరావులను గెలిపించాలని సూచించారు. పాలనలో విఫలమైన సీఎం తీవ్ర అసహనంతో ఉన్నారని, అందుకే టీడీపీ నేతల పర్యటనలు, సభలపై ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. తాజా గన్నవరం దాడులు జగన్ ఆలోచనలకు, మనస్తత్వానికి నిదర్శనమన్నారు. పోలీసులు బాధ్యత మరిచి జగన్‌కు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.

బడుగు, బలహీనవర్గాల ధైర్యం సీఎం జగన్

- చంద్రబాబు దృష్టిలో ఫండ్ ఇచ్చే వాళ్లే బీసీలు
- వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్



సాక్షి, అమరావతి: సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, శాసనమండలి స్థానాలలో బడుగు బలహీనవర్గాల అభ్యర్థులకు ప్రాధాన్యతనివ్వడం గొప్ప వరంగా భావిస్తున్నామని వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్ చెప్పారు. ముఖ్యమంత్రి చెప్పిన 'నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ' అనేది నినాదం కాదని, అది వైఎస్సార్‌సీపీ విధానమని తేటతెల్లమైందన్నారు. ఆయన మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇన్నాళ్లూ రాజ్యాధికార సాధనకు నానాపాట్లు పడే తమకు సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో భరోసా దొరికిందని బడుగు, బలహీనవర్గాల ప్రజాప్రతినిధులుగా తామంతా అనుకుంటున్నామని చెప్పారు. 'బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కుటుంబాల ఆర్థిక, సామాజిక, రాజకీయ ఎదుగుదలకు జగనన్న రూపంలో మాకో ధైర్యం కనిపించింది. సీఎం వైఎస్ జగన్ అణగారినవర్గాల ఆశాజ్యోతి. అందుకే బీసీలంతా వైఎస్సార్‌సీపీ వెన్నంటే ఉన్నారు. బాబు దృష్టిలో ఫండ్ ఇచ్చే వాళ్లే బీసీలు. చేతల్లో సామాజిక న్యాయం అమలుచేసి చూపిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న. చంద్రబాబు పెత్తందారీవ్యవస్థ ప్రతినిధిగా ఉండిపోయారు. లోకేశ్ జాగ్రత్తగా మాట్లాడాలి. జగన్‌ను ఏమైనా అంటే ప్రజలు తిరుగుబాటు చేసి బుద్ధి చెబుతారు.' అని అన్నారు.

బీసీలకు న్యాయం చేసిన ఏకైక సీఎం జగన్

- తోకలు కత్తిరిస్తానంటూ బీసీలను అవహేళన చేసిన చంద్రబాబు
- మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ



సాక్షి, అమరావతి: చరిత్రలో రాష్ట్రంలోను, ఉమ్మడి రాష్ట్రంలోను బీసీలకు న్యాయం చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్ చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. 'శాసనమండలిలో వైఎస్సార్‌సీపీ సభ్యుల్లో 68.18 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే. అదే టీడీపీ హయాంలో శాసనమండలిలో టీడీపీ సభ్యుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 37.5 శాతమే. ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగిన బీసీలను తోకలు కత్తిరిస్తానని అవహేళన చేసిన చంద్రబాబు.. గెలిచే అవకాశం ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన వర్ల రామయ్యకు రాజ్యసభకు అవకాశం కల్పించకుండా.. ఓడిపోతారని తెలిసినప్పుడు ఆయనకు అవకాశం ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల పట్ల తనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో బయటపెట్టుకున్నారు. సామాజిక సాధికారత కోసం నిబద్ధతతో వైఎస్ జగన్ పని చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో కురుబ సామాజికవర్గానికి చెందిన నాకు మంత్రి పదవి ఇవ్వడమే అందుకు నిదర్శనం. మా సామాజికవర్గంలో నేనే మొదటి మహిళా మంత్రిని. జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు సిద్ధంగా ఉన్నారు.' అని ఆమె అన్నారు.



“ ఆకాశంలో తూర్పు, పడమర అనే విభజన లేదు.
తమ మనసులోంచి జనాలు ఈ విభజనను సృష్టిస్తారు,
వాటినే నిజమని నమ్ముతారు.
– బౌద్ధ ధర్మం

సాక్షి
బుధవారం, ఫిబ్రవరి, 22

‘న్యాయం’పై నెతన్యాహూ కక్ష

అంతా అనుకున్నట్టే అయింది. గత నవంబర్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించి డిసెంబర్‌లో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ న్యాయవ్యవస్థపై కత్తిగట్టారు. ఆ వ్యవస్థలో సంస్కరణల పేరిట దాని అధికారాలు తెగ్గోసేందుకు సిద్ధపడ్డారు. కొన్ని నెలలక్రితం నెతన్యాహూ నాయకత్వంలోని లికుడ్ పార్టీకి ఎగబడి ఓట్లేసిన జనమే ఇప్పుడు న్యాయవ్యవస్థ రక్షణ కోసం వీధుల్లోకొచ్చారు. పార్లమెంటు వెలుపల ఆరు దారు రోజులుగా ఎడతెగకుండా నిరసన ప్రదర్శనలు సాగుతున్నాయి. వీటన్నిటినీ బేఖాతరు చేస్తూ చట్టసభలో న్యాయసంస్కరణల బిల్లు ప్రాథమిక స్థాయిలో విజయం సాధించింది. సోమవారం రాత్రి జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 63 ఓట్లు, వ్యతిరేకంగా 47 వచ్చాయి. నెతన్యాహూ నేతృత్వంలోని అతి మితవాద, మత, ఛాందసవాద కూటమి ప్రభుత్వం పార్లమెంటులోని 120 స్థానాల్లో 64 గెల్చుకుంది. రాగల నెలల్లో న్యాయ సంస్కరణల బిల్లు మరో రెండు దశలు దాటాలి గనుక ఇప్పటికిప్పుడే అంతా అయిపోయినట్టు కాదు. అయితే అధికార కూటమి వరస చూస్తుంటే ఏదేమైనా చట్టం చేసితీరాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రచార సమయంలోనే నెతన్యాహూ తాము అధికారంలోకొస్తే న్యాయవ్యవస్థను సమూల ప్రక్షాళన చేస్తామని ఒకటికి పదిసార్లు ప్రకటించారు. దేశ శ్రేయస్సు కోసం చట్టాలు చేస్తుంటే సుప్రీంకోర్టు కొట్టివేస్తున్నదని, ఇందువల్ల దేశ భద్రత ప్రమాదంలో పడుతోందని ఆయన భావన. అంతే కాదు... న్యాయవ్యవస్థ నియామకాల్లో ప్రభుత్వానిది పైచేయిగా ఉండాలన్నది ఆయన కోరిక. నెతన్యాహూ సుభాషితాల వెనకున్న అంతరార్థం వేరు. ఆ వ్యవస్థ తమకు సాగిలపడివుండాలన్నదే ఆయన మాటల్లోని సారాంశం.

తాజా బిల్లు చట్టమైతే సుప్రీంకోర్టు కొట్టేసిన నిర్ణయాన్ని పార్లమెంటు తిరగదోడొచ్చు. కనీస మెజారిటీతో...అంటే పార్లమెంటులోని 120 మంది సభ్యుల్లో 61 మంది కాదంటే సుప్రీంకోర్టు తీర్పును రద్దుచేయొచ్చు. దేశ రాజ్యాంగంగా ఉండే మౌలిక చట్టంలోని అంశాలను సమీక్షించే అధికారాన్ని సుప్రీంకోర్టునుంచి తొలగించటం మరో ప్రతిపాదన. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో రాజకీయ వర్గానిదే పైచేయి కావడం మూడో ప్రతిపాదన. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు, న్యాయవాదులు సభ్యులుగా ఉండే నియామకాల కమిషన్ పనిచేస్తోంది. ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించటం ఆనవాయితీగా వస్తున్నా న్యాయవ్యవస్థ ప్రతినిధుల ఆధిక్యత ఉన్నందువల్ల చాలాసార్లు ఆ వ్యవస్థ నిర్ణయమే అంతిమంగా అమలవుతోంది. ఇప్పుడు చేసిన ప్రతిపాదన దాన్ని తారుమారు చేస్తుంది. అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న అతి ఛాందసవాద యూదు పార్టీలు తమ మతంలోని యువకులను నిర్బంధ సైనిక శిక్షణనుంచి తప్పించాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఆ చట్టం తీసుకొస్తే సమాన న్యాయం పేరిట సుప్రీంకోర్టు కొట్టేస్తుందన్న భయాందోళనలు ఆ పార్టీలకున్నాయి. అందుకే ఆ పార్టీలు గట్టిగా మద్దతునిస్తున్నాయి. మరో కీలకమైనది పాలస్తీనా సమస్య. పాలస్తీనా పౌరులను ఎంతగా ఇబ్బంది పెడితే అంతగా యూదుల్లో తమకు మద్దతు పెరుగుతుందని దాదాపు అన్ని పార్టీలూ భావిస్తాయి. యూదుల్లో జాతీయ భావాల్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవటం వాటికి అలవాటుగా మారింది. ఒకపక్క ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ వైదొలగాలన్న డిమాండ్ ప్రపంచ దేశాలన్నిటి నుంచీ వస్తుంటే ఆ ఆక్రమణలను మరింత పెంచుకోవటమే లక్ష్యంగా ఇజ్రాయెల్ పాలక పక్షాలు పని చేస్తున్నాయి. అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం ఈ ఆక్రమణలు చట్టవిరుద్ధమైనవి. అయినా అవి ఉన్నకొద్దీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం వెస్ట్‌బ్యాంకు, తూర్పు జెరూసలెంలలో ఆక్రమిత భూభాగాల్లో దాదాపు ఏడున్నర లక్షలమంది ఇజ్రాయెల్ పౌరుల ఆవాసాలున్నాయి. వీటిని మరింత పెంచుకోవాలంటే సుప్రీంకోర్టు అడ్డంకిని తొలగించుకోవాలని నెతన్యాహూ కోరుకుంటున్నారు. న్యాయసంస్కరణల బిల్లుకు జనంలో పెద్దయెత్తున వ్యతిరేకత రావటం చూసి దేశాధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ ఈ బిల్లుపై విపక్షాలతో చర్చించాకే తదుపరి చర్యలుండాలని హితవు పలికారు. అయితే నెతన్యాహూకు ఇది రుచించలేదు. విపక్షాలతో చర్చలకు సిద్ధమే అయినా చట్టం తీసుకురావటం ఖాయమని న్యాయశాఖ మంత్రి చెప్పారంటేనే ప్రభుత్వ సంకల్పం ఏమిటో అర్థమవుతోంది. ఇప్పటికే మూడు అవినీతి ఆరోపణల్లో విచారణ ఎదుర్కొంటున్న నెతన్యాహూ శిక్షపడే ప్రమాదం నుంచి తప్పించుకోవటానికి ఈ బిల్లును తెచ్చారన్నది విపక్షాల ప్రధాన ఆరోపణ

ఇజ్రాయెల్‌కు నిర్దిష్టమైన రాజ్యాంగం లేదు. ఫెడరల్ వ్యవస్థ లేదు. దేశానికంతకూ ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు నిర్ణయమే అంతిమం. ఇందువల్ల పార్లమెంటులో బలాబలాలే అన్నిటినీ నిర్ణయిస్తాయి. ఈ స్థితిలో కార్యనిర్వాహక వ్యవస్థ నిర్ణయాలను సమీక్షించి సమతుల్యత సాధించే మరో వ్యవస్థ ఎంతో అవసరం. ఆ పాత్రను సుప్రీంకోర్టు సమర్థవంతంగా పోషిస్తోంది. దేశ జనాభా 90 లక్షలమందిలో అయిదోవంతుమంది అరబ్బులు. మరో 30 లక్షలమంది పాలస్తీనా పౌరులు వెస్ట్‌బ్యాంక్‌లో నివసిస్తున్నారు. వీరందరి ప్రయోజనాలనూ, శ్రేయస్సునూ దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు చేయాల్సిన నేపథ్యంలో మెజారిటీవాదమే చెల్లుబాటు కావాలనుకోవటం ఆత్మహత్యా సదృశమవుతుంది. స్వప్రయోజనాల కోసం దేశాన్నే పణంగా పెట్టిన నేతగా చరిత్రలో నిలుస్తారో, జనాభి ప్రాయానికి తలొగ్గుతారో నెతన్యాహూ తేల్చుకోక తప్పదు.

నిఘంటు నిర్మాణంలో కొత్త పోకడలు



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

మనకు తెలియకుండానే ఒక తెలుగు, ఒక ఆంగ్ల పదం కలగలిసిపోయిన ‘సమోసా’ల్లాంటి మిశ్రమ సమాసాలు దొర్లి పోతూంటాయి. పాల పాకెట్టు, పాల వ్యాను– ఇలా వాడమని ప్రజలకు ఎవరూ చెప్పలేదు. ఇంగ్లిష్ పదాలను తెలుగులోకి అనువాదం చేసుకొని వినియోగించుకోవాలని వారు భావించనూ లేదు. వారి జ్ఞానంలోకి వచ్చిన ఇంగ్లిష్ పదాన్ని నేరుగా తెలుగు పదంలో కలిపి వాడుకున్నారు. ఇక పత్రికల్లో సరేసరి. అంబులెన్స్ సేవలు, అకౌంట్ బదిలీ, కొత్త నోటు, ట్విట్టర్ ఖాతా, గవర్నరమ్మ, డిగ్రీ పరీక్షలు, డ్వాక్రా మహిళలు, పెళ్లి ఫొటోలు– ఇలా కొల్లలుగా వచ్చి పడుతున్న మిశ్రమ పదాలను వివరిస్తుంది సరికొత్త ‘తెలుగాంగ్ల మిశ్ర సమాస నిఘంటువు’.

“నిఘంటు రచన మతి చెడిన వృత్తి కాదు. ఎందుకంటే ఒక పద్ధతి ప్రకారం, ప్రణాళికాబద్ధంగా, నిఘంటు నిర్మాణం జరగాలి. ‘నా బొందో’ అంటూ కేంద్రీకరించి మరీ జరగాల్సిన పని. ఇందుకు నైఘంటికుడి మనస్సు నిర్మలంగా ఉండాలి. సందేహ నివృత్తి చేయగల స్పష్టత ఉండాలి. కానీ, ఒకటి మాత్రం నిజం. అప్పుడప్పుడూ ఈ వృత్తి, నిఘంటుకారుడి బుర్ర తినేస్తుంది. నిద్రాహారాలకు నోచుకోని పని రాక్షసుడిగా మారుస్తుంది”.

– ఫ్రాన్స్ సాహిత్య చరిత్రను, ఫ్రెంచి భాషా పద వ్యుత్పత్తి శాస్త్ర నిఘంటువును రూపొందించి ‘నా నిఘంటువును ఎలా నిర్మించాను’ అన్న అత్యుత్తమ గ్రంథాన్ని రచించిన ఎమిలీ లిత్రే.

ఇప్పుడు మనం చర్చించుకునేది ఒక్కో అక్షరానికే కాదు, ఒక్కో పదానికి ఉన్న భిన్నార్థాలను గురించే కాదు, బహుశా ఇతర భాషా నిఘంటువులలో కూడా రాని, ఒక్క తెలుగులో మాత్రమే ఇటీవల వెలువడిన తొలి ‘తెలుగాంగ్ల మిశ్ర సమాస నిఘంటువు’ గురించి. పత్రికా భాషా నిఘంటువులు అనేక భాషల్లో ఎన్నో ఉండవచ్చు. కానీ, రెండు భాషలతో కూడుకున్న మిశ్ర సమాస నిఘంటువులు మాత్రం చాలా అరుదు. అలాంటి ప్రత్యేక నిఘంటువును విద్యారంగంలో, బోధనా రంగంలో ఉస్మానియా, హైదరాబాద్, ద్రవిడియన్ విశ్వ విద్యాలయాల్లో పరిశోధనా రంగంలో మూడు దశాబ్దాలకు పైగా గడించిన అనుభవంతో ఆచార్య పులికొండ సుబ్బాచారి రూపొందించారు. పత్రికలు నిత్యం వాడుతూ పాఠకులకు అందించే కొత్త కొత్త మిశ్ర సమాసాల లోగుట్టును బయట పెట్టారు.

ఆఫీసరమ్మ ఏ భాష?

పదాల వాడకంలో మనకు తెలియకుండానే ఒక తెలుగు, ఒక ఆంగ్ల పదం కలగలిసిపోయిన ‘సమోసా’ల్లాంటి మిశ్రమ సమాసాలు దొర్లి పోతూంటాయి. ఉదాహరణకు ‘అంబులెన్స్ సేవలు’, ‘అకౌంట్ బదిలీ’, ‘ఈడీ లేఖ’, ‘ఈ’ పుస్తకం (ఎలక్ట్రానిక్ పుస్తకం), కొత్త నోటు, ట్విట్టర్ ఖాతా, గవర్నరమ్మ, ఆఫీసరమ్మ, డబుల్ బెడ్రూం ఇళ్లు, డిగ్రీ పరీక్షలు, డ్వాక్రా మహిళలు, పెళ్లి ఫొటోలు, పెళ్లి వీడియోలు, పేపరు ప్రకటన, ప్లాస్టిక్ చెత్త, పాల పాకెట్టు, కోళ్ల ఫారం, యూనియన్ ఎన్నికలు, సమ్మె హారన్, సీల్డు కవర్ ముఖ్యమంత్రి, స్పీకర్ నిర్ణయం – ఇలా కొల్లలుగా వచ్చి పడుతున్న తెలుగాంగ్ల మిశ్రమ సమాసాలకు ఆధారాలు, అర్థ వివరణలను సుబ్బాచారి ఎంతో శ్రమపడి అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 1,600 సమాసాలకు పొందికైన వివరణలున్నాయి. సంప్రదాయ వ్యాకరణాలు చూపించని సంధి సమాసాల నియమాలను రచయిత ప్రత్యేకించి చూపారు. ఇంతకు ముందు తెలుగు భాషలో ఉన్న అందమైన పదాలకు ‘ఒక్క పదం – అర్థాలెన్నో’ మకుటంతో రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి తెలుగు పదాల అందచందాలను, ప్రత్యేకతను తెల్పడానికి విశిష్టమైన తొలి ప్రయత్నం చేశారు.

రెండో మాట





ఫ్రాన్స్‌లోని లూవ్ మ్యూజియంలో ఉన్న సుమేరియన్-అక్కాడియన్ పదకోశం

నిఘంటు చరిత్ర ప్రాచీనం

ఇలా ఒక్కో పదానికే కాదు, ఒక్కో ‘వర్ణా’నికి (అక్షరానికి) కూడా భిన్నార్థాలుంటాయన్నాడు క్రీ.శ. ఒకటో శతాబ్ది నాటి చైనీస్ నైఘంటికుడు హ్యూషెన్. ప్రపంచంలో తొలి ద్విభాషా నిఘంటువు క్రీ.పూ. 2000 ఏళ్ల నాటి సుమేరియన్, అక్కాడియన్ ప్రతి. ప్రపంచంలో తొలి త్రిభాషా నిఘంటువు సుమేరియన్ – బాబిలోనియన్ – హిట్టయిట్ భాషల్లో వెలువడింది. అలాగే ఔషధ శాస్త్రానికి సంబంధించిన ఔషధీ నిఘంటువు (ఫార్మకోపియా) తొలిసారిగా మెసపటోమియా మట్టి ఫలకలపై వెలుగు చూసిందంటారు. ఎటు తిరిగీ మానవాళి విజ్ఞాన, వికాస దశల్లోకి కాలిడిన తర్వాతనే శబ్ద, రూప నిర్ణయంతో అకారాది క్రమంలో నిఘంటువులు వెలువడుతూ వచ్చాయి. మహా కథకులు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి తెలుగునాట వైద్య భాషకు అత్యంత ప్రాచీన చరిత్ర ఉందని వెల్లడించారు. మన చరకుడి ఆయుర్వేద వైద్య శాస్త్రం, శుశ్రుత కృషినీ మరవలేం. వన మూలికల ప్రాశస్త్యం తెలిపిన తొలి భారతీయ రచన ‘అథర్వ వేదం’ (ఇనుపరాతి యుగం) నాటిది. అనారోగ్యం అనేది ‘విధి నిర్ణయం కాద’ని చెబుతూ, మానవ ప్రయత్నం ద్వారా, సంకల్ప బలం ద్వారా జీవితాన్ని పొడిగించడం సాధ్యమని చరకుడు తన వైద్య సంపుటం ‘చరక సంహిత’లో స్పష్టం చేశాడు.

వ్యవహార నిఘంటువు

ఆధునిక యుగంలో అలాంటి గొప్ప ప్రయత్నంలో భాగమే, సరికొత్త ప్రత్యేక మిశ్ర సమాస నిఘంటు నిర్మాణం అనీ, ఇది ‘ఆహ్వానించదగిన’ పరిణామమనీ అన్న భాషా శాస్త్రజ్ఞులు, మిత్రులు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరావు అభిభాషణతో ఏకీభవించని వారుండరు. తెలుగు వినియోగంలోకి వచ్చేసిన ‘పాల క్యాను, పాల మీటరు, పాల పాకెట్టు, పాల వ్యాను, పాల ట్యాంకరు’ లాంటి కొత్త సమాసాలు చేయమని ప్రజలకు ఎవరూ చెప్పలేదు. లేదా ఇంగ్లిష్ పదాలను తెలుగులోకి అనువాదం చేసుకొని వినియోగించుకోవాలని వారు భావించనూ లేదు. వారి జ్ఞానంలోకి వచ్చిన ఇంగ్లిష్ పదాన్ని నేరుగా తెలుగు పదంలో కలిపి వాడుకున్నారు. ‘ఇలా వాడొద్దు, ఇంగ్లిష్ పదాన్ని తెలుగు చేసుకొని వాడుకోమని ఎవరైనా పండితుడు చెప్పినా లేదా ప్రభుత్వం వారు నిర్దేశించినా ఫలితం ఉండదు. జన వ్యవహారాన్ని ఎవరూ మార్చలేరు. ఇది అనివార్యంగా జరుగుతూ ఉన్న భాషా పరిణామం అని అర్థం చేసుకోవా’లన్న సుబ్బాచారి వ్యవహార పరిజ్ఞానం మెచ్చుకోదగింది.

భాషా పరిణామం అనేది ‘సమాజ సహజ పరిణామంలో భాగంగా’ జరుగుతున్నది కాబట్టే, ఇలా తెలుగాంగ్ల పదాల కలయికతో మిశ్రమ సమాసాలు అనివార్యమవుతున్నాయి. కాబట్టి భాషావేత్తలు ఈ పరిణామాన్ని విధిగా అధ్యయనం చేయవలసి ఉందన్న రచయిత భావన ప్రశంసనీయమైనది. ముందు పదాల విదేశీకరణం, దేశీయ పదాలు క్రమంగా ఉనికిలోకి వచ్చిన తరువాత దేశీకరణ, అవసరాన్ని బట్టి మిశ్ర భాషా సమాసాలూ భాషా పరిణామంలో అనివార్యమని భావించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే – సకల భాషా, సంస్కృతుల సమ్మేళనమే ఒక మిశ్ర సమాస నిఘంటువు!

abkprasad2006@yahoo.co.in

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల ‘మనసులోని మాట’లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

కాదు నేరం



ఏం జరుగుతున్నదో చూడండి. భౌతిక గాయాలు లేనంతవరకూ, జంతువులతో లైంగిక చర్యను స్పెయిన్‌లో ఇకనుంచీ నేరంగా చూడరట.

– జేమ్స్ మెల్‌విల్, కామెంటేటర్

కావాలి కొలీజియం



తన ప్రయోజనాలే నడిపి వుండొచ్చు–ఎన్నికల కమిషన్ హైస్థాయి అధికారులు కొలీజియం ద్వారా ఎంపిక కావాలన్న ఉద్ధవ్ ఠాకరే ఆలోచన మంచిదే.

– పమేలా ఫిలిపోస్, జర్నలిస్ట్

ఇదే అభిప్రాయం



డియర్ నెట్‌ఫ్లిక్స్ ఇండియా, మీ సర్వేలో పాల్గొనమని చెబుతూ నా ఈమెయిల్‌కు గంపగుత్త మెసేజులు పంపొద్దు. అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం వరకు 31 మెయిల్స్ వచ్చాయి. నాకు తెలుసు మీరు ‘నా అభిప్రాయానికి విలువ’ ఇస్తారని. కానీ ఇది మరీ చిరాకుగా ఉంది. దయచేసి ఆపండి.

– షుమా రాహా, జర్నలిస్ట్

ఖరీదైన ప్రేమ



మీలో ఎంతమంది కొంత ఖరీదైనదేదో కొనుక్కొచ్చి, ఇంట్లోవాళ్లు అది అంత ఖరీదైనదని అనుకోకుండా ఉండటానికి దానిమీదున్న లేబుల్ తీసేశారు? ఇట్లాంటివి కేవలం ఇండియాలోనే చేస్తామా?

– గాయత్రీ జయరామన్, వ్యాఖ్యాత

ఇలాగే తాగాలి



చక్కెర, పాలు కలపకుండానే టీని బాగా ఎంజాయ్ చేయొచ్చు. చక్కెర (లేదా మగర్‌ఫ్రీ) ఒక వ్యసనం. ఒక నెల వదిలేసి చూడండి. తర్వాత టీ, కాఫీలకు మీకు తియ్యదనాన్ని కలపాలనే అనిపించదు.

– సుధీర్ కుమార్, న్యూరాలజిస్ట్

వేలెత్తి చూపారు



లాహోర్ లిటరేచర్ ఫెస్టివల్‌లో ముంబయి తీవ్రవాద దాడుల గురించి జావేద్ అఖ్తర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు– ఏ తీవ్రవాదీ నార్వే నుంచి రాలేదు, వాళ్లు ఇక్కడినుండి వచ్చారని చెప్పారు. ఇంకా, మేము నుస్రత్ ఫతే అలీ ఖాన్‌ను సెలబ్రేట్ చేశాం, కానీ మీరు లతా జీ (మంగేష్కర్) కోసం ఒక్క కార్యక్రమం చేయలేదని అన్నారు.

– వీంగాస్, పాకిస్తాన్ యాక్టివిస్ట్

మూడు యుగాలు



హిందూయిజాన్ని మూడు ముఖ్య యుగాలు విభజించవచ్చు. వేదాలు 3,000 ఏళ్ల క్రితం ప్రబలంగా ఉన్నాయి. వేదాంగాలు 2,000 ఏళ్ల క్రితం ప్రబలంగా ఉన్నాయి. వేదాంతం 1,000 ఏళ్ల క్రితం కీలకంగా మారింది. ఇవన్నీ ఉజ్జాయింపులే కావొచ్చు, కానీ హిందూ చరిత్రను గుర్తుంచుకోవడానికి సులభ అవగాహనగా పనికొస్తాయి.

– దేవ్‌దత్ పట్నాయక్, మైథాలజిస్ట్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

టర్కీ ప్రళయం ఒక పాఠం కావాలి!

అభిప్రాయం



రెహానా

టర్కీ, సిరియాలలో వచ్చిన భూకంపాలతో ప్రపంచం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఇప్పటి వరకు 46 వేల మందికి పైగా మృత్యువాత పడ్డారు. శిథిలాల కింద ఇంకా ఎంతమంది సమాధి అయ్యి ఉన్నారో తేలాల్సి ఉంది. గాయపడిన వారి సంఖ్య లక్ష దాటింది. నిరాశ్రయులైన వారు లక్షల్లోనే ఉన్నారు. టర్కీలోని హతాయ్, కహ్రమన్ మరాష్, అద్యామాన్, నూర్దాగ్, ఇస్కెందరున్, అంతాక్యా వంటి పలు పట్టణాలు పూర్తిగా నేల మట్టం అయ్యాయి. ఇవే కాదు భూకంప ప్రభావం పడిన సుమారు 500 కిలో మీటర్ల మేర రహదారిలో ప్రయాణం చేస్తుంటే రోడ్డుకు ఇరువైపుల ఊర్లకు ఊర్లు కాంక్రీటు కుప్పలుగా మారిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. మృతులను ఖననం చేయటానికి శ్మశానాలు సరిపోక అనేక చోట్ల ఖాళీ స్థలాలను సామూహిక ఖనన ప్రాంతాలుగా మార్చేశారు. అక్కడ కాసేపు నిలబడితే వరుసగా అంబులెన్స్‌లు వచ్చి నల్లటి బ్యాగులను రోడ్డు పక్కన పెట్టి వెళ్లే దృశ్యాలు తీవ్ర వేదనను కలిగిస్తున్నాయి.

రిక్టర్ స్కేల్‌పై ఒకదాని వెంట ఒకటిగా 7.8, 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు రావడమే ఇంతటి విధ్వంసానికి కారణమా? లేక మానవ స్వయంకృత అపరాధం కూడా మరణాల సంఖ్య పెరగటానికి కారణమా అనే కీలక ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన పరిస్థితి ప్రపంచం ముందు ఉంది. నిజమే... వరదలు, భూకంపం వంటి ప్రకృతి విపత్తులను అడ్డుకునే లేక ఆపగలిగే శక్తి మనిషికి లేదు. కానీ ప్రకృతి నుండి మనిషి నేర్చుకున్న పాఠాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సహకారంతో కచ్చితంగా నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. దీనికి భూకంప ప్రమాదం అంచున వేలాడుతుండే జపాన్, చిలీ వంటి దేశాలే ఒక ఉదాహరణ. జపాన్‌లో తరచూ భూకంపాలు వస్తూనే ఉంటాయి. అది కూడా రిక్టర్ స్కేల్ పై 7.8 తీవ్రత, ఆ పైన వచ్చేవి ఎక్కువగా ఉంటాయి. కానీ ఆస్తి, ప్రాణ నష్టం కనీసంగా ఉండే విధంగా ఇక్కడ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నారు. ఎంత తీవ్ర ప్రకంపనాలు వచ్చినా ఒక్కరు కూడా చనిపోకపోవటం, అరుదుగా ఒకరిద్దరు చనిపోయిన రికార్డులే జపాన్‌లో ఉన్నాయి. జపాన్ చరిత్రలో ఒకే ఒక మినహాయింపు 2011లో వచ్చిన భూకంపం. 18 వేల మంది చనిపోయారు. అప్పుడు వచ్చిన శక్తిమంతమైన భూకంపం వల్ల సునామి రూపంలో సముద్రం విరుచుకుపడింది. దీనికి తోడు ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్ పేలి మరింత విధ్వంసానికి దారి తీసింది. అందుకే ఆ స్థాయిలో మరణాలు నమోదు అయ్యాయి. జపాన్ కట్టడాల నిర్మాణంలో అమలు చేసే కఠిన నిబంధనల వల్ల... ప్రాణ నష్టాన్ని నివారించ గలుగుతోంది.



దక్షిణ అమెరికా దేశం చిలీ మరొక ఉదాహరణ. ఈ దేశం కూడా భూకంపాల పరంగా హై రిస్క్ జోన్‌లో ఉంది. అయినా మరణాలు నామమాత్రం. 2010లో రిక్టర్ స్కేల్‌పై 8.8 శాతం తీవ్రతతో భూ ఫలకాలు కంపిస్తే మరణాలు ఐదు వందలు మాత్రమే అంటే ఏ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారో అర్థం అవుతుంది. ఈ మార్పు వెనుక చిలీ దేశానికి ఒక చేదు అనుభవం ఉంది. 1960లో... శతాబ్దిలోనే అత్యంత తీవ్ర భూకంపం రిక్టర్ స్కేల్ పై 9.5 మ్యాగ్నిట్యూడ్‌తో వచ్చింది. అప్పుడు 1,600 మంది చనిపోయారు. ఆ తర్వాత చిలీ భవన నిర్మాణ నిబంధనల్లో సమూల మార్పులు చేసింది. జపాన్, చిలీ దేశాలు రెండూ పకడ్బందీ నిబంధనలు రూపొందించటమే కాదు కఠినంగా అమలు కూడా చేస్తున్నాయి.

టర్కీలో దీనికి విరుద్ధమైన వాతావరణం ఉంది. ఈ దేశం కూడా ప్రపంచంలోని భూకంప టాప్ టెన్ హాట్ స్పాట్‌లలో ఒకటి. ప్రస్తుత అధ్యక్షుడు ఎర్దొగన్ భూకంపాలను తట్టుకునే విధంగా కఠిన భవన నిర్మాణ నిబంధనలు ప్రవేశ పెట్టారు. కానీ క్షేత్ర స్థాయిలో అధికార యంత్రాంగంలో అవినీతి, నిర్లక్ష్యం, నిర్లిప్తత పేరుకుపోయాయి. రియల్ ఎస్టేట్ బూమ్ కోసం అడ్డగోలుగా భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేశారు. అది చాలదన్నట్లు 2018లో ‘అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ’ అనే పథకాన్ని అమలు చేశారు. పేక మేడల్లాంటి బహుళ అంతస్తుల భవనాలు ఇప్పుడు నిట్టనిలువునా కూలిపోయాయి. టర్కీ ప్రభుత్వ వర్గాల అంచనా ప్రకారం భూకంప తాకిడికి దాదాపు 50 వేలకు పైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారీ భవనాల శిథిలాల కింద నలిగి పోవటం వల్ల మరణాల సంఖ్య 50 వేల వరకు చేరుతోంది. అందుకే టర్కీ, సిరియాలో వచ్చిన భూకంపం ప్రపంచానికి ఇప్పుడు ఓ గుణపాఠం!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

రాజ్యాంగ స్ఫూర్తిని చాటిన గవర్నర్!

ఆరు దశాబ్దాల మచ్చలేని రాజకీయ జీవితానికి చిరునామా మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. కవి, కళాకారుడు, రచయిత, నాటక దర్శకుడు, న్యాయ కోవిదుడు, ప్రతిపక్ష దనేత, అమాత్యుడు, రాష్ట్ర గవర్నర్... ఇలా అనేక పాత్రల్లో అద్భుతంగా తానేమిటో నిరూపించుకున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా రాష్ట్ర గవర్నర్ స్థాయి వరకు ఎదిగారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా వచ్చిన ఆయన ఎప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవహరించారు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ అయ్యారు. 88 సంవత్సరాల వయస్సులోనూ నేటి యువతకు మార్గదర్శిగా నిలుస్తుంది ఆయన దైనందిన జీవితం. నిత్యం నడక, యోగా వంటివి బిశ్వభూషణ్ ఫిట్‌నెస్‌కు రహస్యాలు.

మచ్చలేని వ్యక్తిత్వంతో, కరోనా విపత్కర పరిస్థితులను అధిగమించి, రాష్ట్రం ప్రగతి పథంలో పయనించడానికి ఆయన అందించిన సహకారం వెల కట్టలేనిది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సాధించి, మంచి సంబంధాలు నెలకొనడంలో తనదైన భూమిక పోషించారు. రాష్ట్ర ప్రజల హృదయాలను గెలుచుకుని సగటు మనిషితో కూడా పెద్దాయన అంటూ ఆప్యాయంగా పిలిపించు కున్నారు.

హరిచందన్ ప్రజల గవర్నర్‌గా వినుతికెక్కారు. సామాన్య ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారితో సంభాషించడానికీ, వారి మనోవేదనలను అర్థం చేసుకోవడానికీ ఇష్టపడతారు. ఎల్లప్పుడూ సమాజంలోని బలహీన వర్గాలు, అణగారిన ప్రజల పట్ల సానుకూల ధోరణితో వ్యవహరించే వారు. వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే వారు. సమాజంలోని పేద, అణగారిన వర్గాల కష్టాలపై సానుభూతి చూపటమేకాక, గవర్నర్ విచక్షణాపరమైన నిధుల నుండి ఎక్స్‌గ్రేషియా రూపంలో ఆర్థిక సహాయం విడుదల చేయడం ద్వారా కష్టాల్లో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ సహాయం అందించారు. హరిచందన్ తెలుగు భాష, వారసత్వం, సంస్కృతిపై అపారమైన అభిమానాన్ని ప్రదర్శించేవారు. అన్ని వేదికలపైనా దాని గొప్పతనాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లటానికి ముందుండేవారు. రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు, సాంస్కృతిక ప్రముఖుల పట్ల ఆయనకు ప్రత్యేక అభిమానం ఉంది. వారిని రాజ్‌భవన్‌కు ఆహ్వానించి, తగురీతిన సత్కరించి పెద్దమనసు చాటుకునే వారు.



బిశ్వభూషణ్ హరిచందన్

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడిగా... దాని పనితీరు, కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. హరిచందన్ మార్గదర్శకత్వంలో కరోనా మహమ్మారి సమయంలో రెడ్‌క్రాస్ సొసైటీ తన సేవల ద్వారా అన్ని వర్గాల నుండి ప్రశంసలు పొందటమే కాక, జాతీయ స్థాయిలో ప్రత్యేకతను పొందింది. మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక ఆసక్తి ఉన్న హరిచందన్ రెడ్‌క్రాస్ ద్వారా ఆ కార్యక్రమాన్ని రాష్ట్రంలో పెద్దఎత్తున చేపట్టారు. బిశ్వభూషణ్ హరిచందన్ వ్యక్తిగత శ్రద్ధ ఫలితంగా రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ఒక మిలియన్ చెట్ల పెంపకం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసింది.

కరోనా మహమ్మారి వేళ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించడంలో హరిచందన్ ముందంజలో ఉన్నారు. అన్ని వేదికలపై దీనిని ప్రస్తావించటమే కాక, సంయుక్త కలెక్టర్లు, ఉపకులపతులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత సంఘాల నాయకులతో దృశ్యశ్రవణ మాధ్యమంలో సమావేశాలు నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా, గవర్నర్ హరిచందన్ విద్యార్థుల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ, విశ్వవిద్యాలయాలు తమ వార్షిక స్నాతకోత్సవాలను ఏటా క్రమం తప్పకుండా నిర్వహించాలని, సకాలంలో పట్టాలను ప్రదానం చేయాలని ఆదేశించి, అమలు చేయించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం నుండి వచ్చిన హరిచందన్ తదనుగుణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. భారతదేశానికి 75 సంవత్సరాల స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ‘ఆజాదీ కా అమృత్ మహోత్సవ్’ వేడుకలపై అమితాసక్తిని చూపారు.

హరిచందన్ ఒడిశా హైకోర్టులో 1962లో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. ఒడిశా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎదిగారు. 1975లో జయప్రకాష్ నారాయణ ప్రారంభించిన ‘సేవ్ డెమోక్రసీ’ ఉద్యమంలో చేరి, క్రియాశీల రాజకీయాల్లోకి ఆకర్షితులయ్యారు. ప్రజాస్వామ్యానికి చీకటి రోజులుగా పరిణమించిన అత్యవసర పరిస్థితి కాలంలో తన తోటి న్యాయవాదులతో కలిసి ఎమర్జెన్సీ విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫలితంగా హరిచందన్ సుమారు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారు. ఇంగ్లిష్, ఒడియా భాషలలో ప్రముఖ రచయితగా వార్తాపత్రికలు, మ్యాగజీన్‌లకు వ్యాసకర్తగా పాఠకుల మెప్పును పొందారు. ఆయన సుదీర్ఘమైన, ఆరోగ్యవంతమైన జీవన పయనంతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో పునీతులు కావాలన్నదే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష!

– రవి కుమార్ బొప్పన
వ్యాసకర్త గవర్నర్ ముఖ్య ప్రజాసంబంధాల అధికారి
(ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా బదిలీ అయ్యారు)

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శు.విదియ ఉ.9.24 వరకు, తదుపరి తదియ, నక్షత్రం: పూర్వాభాద్ర ఉ.10.04 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర, వర్జ్యం: రా.7.14 నుండి 8.46 వరకు, దుర్ముహూర్తం: ప.11.50 నుండి 12.36 వరకు, అమృతఘడియలు: తె.4.26 నుండి 5.58 వరకు (తెల్లవారితే గురువారం); రాహుకాలం: ప.12.00 నుండి 1.30 వరకు, యమగండం: ఉ.7.30 నుండి 9.00 వరకు, సూర్యోదయం: 6.28, సూర్యాస్తమయం: 6.00.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899

• జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో 11 రోజుల పాటు నిర్వహించిన మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు మంగళవారం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ నిర్వహించారు. అక్కమహాదేవి అలంకార మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేంచేపు చేసి ప్రధానార్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజాదికాలు చేపట్టారు.

పెట్టలు మాత్రమే పుట్టేలా..!

పౌల్ట్రీ రంగంలో నూతన ఆవిష్కరణ



- పుంజులు పుట్టకుండా జన్యు సవరణ
- దీనికి పరిష్కారంగా జన్యువుల్ని మార్చిన ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు
- తద్వారా గుడ్లు పెట్టే పెట్ట పిల్లలు మాత్రమే పుట్టే అవకాశం
- ప్రస్తుతం గుడ్లకు, మాంసానికి ఉపయోగపడకపోవడంతో పుంజు పిల్లలను చంపేస్తున్న వైనం

సాక్షి, అమరావతి: పౌల్ట్రీ రంగంలో ఆడ కోడి పిల్లలు మాత్రమే పుట్టేలా ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణ చేశారు. మగ కోడి పిల్లలు పుట్టకుండా జన్యు సవరణ చేశారు. గుడ్ల ఉత్పత్తికి మగ కోడి పిల్లలు పనికి రావు. సైంటిఫిక్ పరిభాషలో చెప్పాలంటే బై ప్రొడక్ట్ (ఉప ఉత్పత్తి) కింద లెక్క. అంటే ఏదైనా ప్రయోగంలో 'అసలు ఉత్పత్తి' కాకుండా.. అదనంగా వచ్చేవి. ఇవి ఉపయోగపడవచ్చు, ఉపయోగపడకపోవచ్చు. పౌల్ట్రీలో మాత్రం మగ కోడి పిల్లలూ ఎందుకూ పనికిరావు. అందుకే గుడ్లు పొదిగిన తర్వాత అవి మగవైతే వెంటనే చంపేస్తారు. వాటి నుంచి వచ్చే మాంసం కూడా ఆశించిన విధంగా ఉండదు. దాదాపు తినడానికి పనికిరాదు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా వందల కోట్ల మగ కోడి పిల్లల్ని చంపేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని వాల్కని ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు.. కేవలం గుడ్లు పొదిగే కోడి పిల్లలు మాత్రమే పుట్టేలా వాటి జన్యువుల్ని సవరించి సత్ఫలితాలు సాధించారు. తాజా పరిశోధనతో కోట్లాది మగ కోడి పిల్లల్ని చంపే పరిస్థితి పోతుంది. ఈ జన్యు సవరణ పరిశోధన అద్భుతాలు సృష్టిస్తుందని అంచనా వేస్తున్నారు.



ఏటా 750 కోట్ల కోడి పిల్లల మృత్యువాత..

ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా గుడ్ల కోసం 1,500 కోట్ల కోళ్లను ఉత్పత్తి చేస్తున్నారు. అందులో సగం మగ కోళ్లు, సగం ఆడ కోళ్లు ఉంటాయి. గుడ్ల ఉత్పత్తికి మగ కోళ్లు ఉపయోగపడకపోవడంతో వాటిని పుట్టిన వెంటనే చంపేస్తున్నారు. అంటే ఏటా దాదాపు 750 కోట్ల కోళ్లను పుట్టగానే చంపేస్తారు. దీనిపై ప్రపంచవ్యాప్తంగా జంతు సంక్షేమ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. తాజా పరిశోధన వెనుక జంతు సంక్షేమాన్ని కాంక్షించే కంపాషన్ ఇన్ వరల్డ్ ఫార్మింగ్ సంస్థ ఉంది. కోట్లాది కోడి పిల్లలను క్రూరంగా చంపే విధానానికి స్వస్తి పలికే ఉద్దేశంతోనే ఈ పరిశోధన జరిగినట్లు చెబుతున్నారు.

ఆడ కోళ్లను మాత్రమే ఎలా ఉత్పత్తి చేస్తారంటే..

ఆడ కోళ్లలో ఒక డబ్ల్యూ, ఒక జెడ్ క్రోమోజోమ్ కలిపి(డబ్ల్యూజెడ్) ఉంటాయి. మగ కోళ్లలో రెండూ జెడ్ క్రోమోజోములే(జెడ్‌జెడ్) ఉంటాయి. పరిశోధనలో భాగంగా ఆడ కోడిలోని జెడ్ క్రోమోజోమ్‌పై ఒక బ్లూ లైట్ వేయడం ద్వారా దాని జన్యువును మార్పు చేశారు. దాన్ని మగ కోడితో జత చేసినప్పుడు.. మగ కోడి పిల్లలు జన్మించవని నిరూపించారు. అదే సమయంలో ఆడ కోళ్ల పుట్టుకపై దీని ప్రభావం ఉండదు. మగ కోడిలోని జెడ్ క్రోమోజోమ్‌ను మాత్రమే అవి తీసుకుంటాయి. దీని వల్ల కేవలం గుడ్లు ఉత్పత్తి చేసే ఆడ కోళ్లు మాత్రమే పుడతాయి.



రైలు టికెట్ విక్రయాల్లో 17 శాతం డిజిటల్ లావాదేవీలు

సీనియర్ డీసీఎం రాంబాబు వెల్లడి



డిజిటల్ లావాదేవీలు ప్రోత్సహిస్తున్న సిబ్బందితో సీనియర్ డీసీఎం రాంబాబు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ రైల్వే డివిజన్‌లో 2022–23 ఆర్థిక సంవత్సరంలో రైలు టికెట్ల కొనుగోలులో 17శాతం డిజిటల్ లావాదేవీలు నమోదైనట్లు సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు తెలిపారు. డివిజన్‌లో డిజిటల్ లావాదేవీల పెంపు ప్రక్రియలో భాగంగా అన్ రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం (యూటీఎస్), ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషన్ (ఏటీవీఎం) ఆన్‌లైన్ పోర్టల్స్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న 11మంది బుకింగ్ క్లర్కులు, టికెట్ చెకింగ్ ఉద్యోగులకు మంగళవారం డీఆర్‌ఎం కార్యాలయంలో సీనియర్ డీసీఎం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు టికెట్‌ల కోసం లైనులో వేచి ఉండకుండా నగదు, కాగిత రహిత లావాదేవీలతో సులభంగా పొందేందుకు యూటీఎస్, ఏటీవీఎం సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని చెప్పారు. వీటి వినియోగం వల్ల ఉపయోగాలను ప్రయాణికులకు తెలియజేసేలా ప్రతి రోజు రైల్వే స్టేషన్‌లతోపాటు రైళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రైల్వేలో డిజిటల్ లావాదేవీలను మరింత పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఏసీఎం వి.రవివర్మ పాల్గొన్నారు.

లోన్ యాప్ వేధింపులకు యువకుడు బలి

కృష్ణాజిల్లా చల్లపల్లికి చెందిన వ్యక్తి విజయవాడలో ఆత్మహత్య



మహమ్మద్ బాబ్‌జాన్ (ఫైల్)

చల్లపల్లి: లోన్‌యాప్ వేధింపులకు ఓ యువకుడు బలయ్యాడు. కృష్ణాజిల్లా చల్లపల్లికి చెందిన టైలర్ మహమ్మద్ ఇనాయతుల్లా (ఛన్నా) ఏకైక కుమారుడు మహమ్మద్ బాబ్‌జాన్ (31)కు రెండేళ్ల క్రితం వివాహమైంది. పదకొండు నెలల బాబు ఉన్నాడు. బాబ్‌జాన్ వృత్తి రీత్యా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని విజయ పాల ఫ్యాక్టరీలో కొన్నేళ్లుగా ఎలక్ట్రీషియన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల లోన్ యాప్‌ద్వారా రూ.30 వేల రుణం తీసుకున్నాడు. రుణం చెల్లించాలని నిత్యం లోన్ యాప్ వేధింపులు ఎక్కువయ్యాయి. ఇటీవల బాబ్‌జాన్ తండ్రికి లోన్ యాప్ వారు ఫోన్ చేసినపుడు అప్పు ఉంటే చెల్లిస్తామని చెప్పారు. అయినప్పటికీ అశ్లీల, అసభ్యకర పోస్టులు పెడుతూ.. నిత్యం వేధింపులు కొనసాగించారు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురైన బాబ్ జాన్ సోమవారం రాత్రి విజయవాడలోని తన రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మహిళా పోలీస్ సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ నియామకం

పెదకాకాని/విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర విలేజ్ వార్డు సెక్రటేరియట్ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అడహాక్ కమిటీ అధ్యక్షురాలిగా సుంకర మహాలక్ష్మి నియమితులయ్యారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో ఏపీ గ్రామ వార్డు సచివాలయ మహిళా పోలీసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో 24 మందితో రాష్ట్ర అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా తిరుపతి జిల్లాకు చెందిన సుంకర మహాలక్ష్మి ,కార్యదర్శిగా గుంటూరు జిల్లాకు చెందిన దుర్గం మధులత, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నెల్లూరు అర్బన్‌కు చెందిన షేక్ షాహినా బేగం, ట్రెజరర్‌గా గుంటూరు జిల్లాకు చెందిన దామర్ల నళిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కల్పన మయూరి(విజయనగరం), మల్లెల విజయలక్ష్మి (ఎన్టీఆర్), నజ్మా (తిరుపతి), కె.జయశ్రీ (విజయనగరం), కె.జైత్రశ్రీజారెడ్డి (నంద్యాల), షేక్ షాహీనాబేగం (నెల్లూరు), ఎం.శివగామి(చిత్తూరు), సహాయ కార్యదర్శులుగా జె.నందిని (అన్నమయ్య), రత్నమాలిని (తిరుపతి), రాధిక (విశాఖ), రజిని(కోనసీమ), కామేశ్వరి(బాపట్ల) కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి (కర్నూలు), ఊర్వశి (తిరుపతి), మౌనికరాణి (ఏలూరు), నాగజ్యోతి (బాపట్ల), నాగదుర్గాభవాని (విజయవాడ), దాసరి లక్ష్మి (ప్రకాశం) నియమితులయ్యారు.

మంత్ర శాస్త్రంలో మేటి విశాఖ శ్రీశారదాపీఠం

పీఠాధిపతి స్వరూపానందేంద్ర వ్యాఖ్య



యజ్ఞం నిర్వహణను పరిశీలిస్తున్న స్వరూపానందేంద్ర

సింహాచలం: కురుక్షేత్రలో చేపట్టిన లక్ష చండీ మహా యజ్ఞం ద్వారా విశాఖ శ్రీ శారదాపీఠం కీర్తి పతాకం విశ్వమంతటా రెపరెపలాడుతోందని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. మంత్ర శాస్త్రంలో విశాఖ శ్రీశారదా పీఠానికి సాటి లేదని నిరూపితమైందన్నారు. అతి సనాతనమైన వైదిక చరిత్రలోనే ఇలాంటి యజ్ఞం మునుపెన్నడూ జరగలేదని చెప్పారు. విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో హరియాణలోని కురుక్షేత్రలో లక్ష చండీ మహా యజ్ఞం 11వరోజు మంగళవారం వైభవంగా జరిగింది. యజ్ఞశాలలో రేణుకాదేవిగా చండీమాత దర్శనమిచ్చారు. అమ్మవారికి శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలు గుంతీమాత పూజలు నిర్వహించి హారతులు అందజేశారు. స్వరూపానందేంద్ర మాట్లాడుతూ అఖండ భారతావనిలోనే కనీవినీ ఎరుగుని రీతిలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాలకు చెందిన 2,100 మంది బ్రాహ్మణులను సమన్వయపరుచుకుంటూ లక్ష చండీ మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాగా, ఈ నెల 26తో యజ్ఞం ముగియనుంది.

విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం

- తెలుగును పరిరక్షించుకుంటున్నాం
- పోటీ ప్రపంచంలో నిలబడేలా సిలబస్‌లో మార్పులు తెచ్చాం
- అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో మంత్రి బొత్స
- 30 మంది కళాకారులు, సాహితీవేత్తలు, జర్నలిస్టులు, భాషాకోవిదులకు పురస్కారాలు



డాక్టర్ పాములపాటి వెంకట శేషయ్య దంపతులను సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, చిత్రంలో విజయబాబు తదితరులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): మాతృభాషను పరిరక్షించుకునేందుకు ప్రభుత్వం విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. తెలుగు భాషను ప్రోత్సహిస్తూనే సువిశాల ప్రపంచంలో పోటీని తట్టుకుని నిలబడేలా సిలబస్‌లో మార్పులు తెచ్చామని చెప్పారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేసిన 30 మంది కళాకారులను, భాషాకోవిదులను, సాహితీవేత్తలను, జర్నలిస్టులను 'మాతృభాషా సేవా శిరోమణి' పురస్కారాలతో సత్కరించింది. విజయవాడలో జరిగిన పురస్కార ప్రదానోత్సవ సభకు మంత్రి బొత్స ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ తెలుగు భాషకు ప్రాధాన్యతనిస్తూనే ఇతర భాషల ఆవశ్యకతను గుర్తించారని తెలిపారు. ఆంగ్లం నేర్చుకుని తెలుగును విస్మరించాలనే అభిప్రాయం సీఎంకు లేదన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.ఆర్. కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలు వీరే..

కల్లూరి భాస్కరం, డాక్టర్ విజయలక్ష్మి పండిట్, డాక్టర్ ఓలేటి పార్వతీశం, పెరుగు రామకృష్ణ, డాక్టర్ కప్పగంతుల రామకృష్ణ, ఉపద్రష్ట రమణ, వేంపల్లి షరీఫ్, నవ మల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, గుంటూరు రామరాజు, డాక్టర్ పాములపాటి వెంకట శేషయ్య, పి.వి.గుణశేఖర్, డాక్టర్ పర్వతనేని కృష్ణమోహన్, షేక్ అహ్మద్ జియా, వెంకట్ పూలబాల, వెంకటేష్ కులకర్ణి, ఎం.ఎ.రజాక్, సత్యవోలు రాంబాబు, టేకుమళ్ల వెంకటప్పయ్య, బి.అశోక్ కుమార్, కట్టికోల చిన నరసయ్య, రమేష్ ఆద్రికడర్ల, పొక్కులూరు సుబ్బారావు, కరణ్ శర్మ, గాజుల సత్యనారాయణ, అన్నవరపు బ్రహ్మయ్య, హర్మోహిందర్ సింగ్ సహనీ, డాక్టర్ కె.జి.ఆర్. శేషుకుమార్, డాక్టర్ కె.ఎస్. గోపాలదత్త, డాక్టర్ తిరుమలశెట్టి సుబ్రహ్మణ్యమూర్తి ఉన్నారు.

రాష్ట్ర పండుగగా పోలమాంబ జాతర

- శంబర పోలమాంబ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన ఆర్‌జేసీ సురేష్‌బాబు
- ఆలయాభివృద్ధికి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచన
- సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు



మక్కువ: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం గుర్తించినట్టు రాజమహేంద్రవరం ఆర్‌జేసీ ఎం.వి.సురేష్‌బాబు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా శంబర గ్రామంలోని పోలమాంబ అమ్మవారి ఆలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి ఏయే పనులు అవసరమో, ఎంత నిధులు అవసరమో ప్రణాళికలు తయారు చేసి అందించాలని ఈవో వి.రాధాకృష్ణను ఆదేశించారు.

ఫలించిన డిప్యూటీ సీఎం రాజన్నదొర కృషి

శంబరపోలమాంబ అమ్మవారు (గిరిజనుల దేవత) జాతర రాష్ట్రంలో అతిపెద్ద జాతరని, అమ్మవారి పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని గిరిజన సంక్షేమ శాఖమంత్రి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. తెలంగాణా రాష్ట్రంలోని సమ్మక్క, సారక్క జాతరకు ఉన్నంత విశిష్టత ఆంధ్ర రాష్ట్రంలో శంబర పోలమాంబ అమ్మవారి జాతరకు ఉందని వివరిస్తూ వస్తున్నారు. ఇన్నాళ్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం శంబర పోలమాంబ అమ్మవారి పండుగ రాష్ట్ర పండుగగా గుర్తింపునివ్వడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోలీస్ డ్యూటీ మీట్‌లో సత్తా చాటిన ఏపీ పోలీసులు

ఆరు పతకాలతో దేశంలో మూడో స్థానం • విజేతలను అభినందించిన డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి




పోటీల విజేతలతో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

సాక్షి, అమరావతి: అఖిల భారత డ్యూటీ మీట్‌లో రాష్ట్ర పోలీసులు సత్తా చాటారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు పోలీస్ డ్యూటీ మీట్ జరిపారు. పోలీస్ వృత్తి నైపుణ్యాలకు సంబంధించి మొత్తం 11 విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 24 రాష్ట్రాల పోలీస్ విభాగాలు, కేంద్ర పోలీస్ బలగాలకు చెందిన మొత్తం రెండు వేల మంది పోలీస్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర పోలీస్ అధికారులు రెండు స్వర్ణ పతకాలు, మూడు రజత పతకాలు, ఓ కాంస్య పతకంతో మొత్తం ఆరు పతకాలు గెలుచుకుని దేశంలో మూడో స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన రాష్ట్ర పోలీస్ అధికారులను డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి మంగళవారం అభినందించారు. పోలీస్ శాఖ నుంచి స్వర్ణ పతక విజేతలకు రూ.3లక్షలు, రజత పతక విజేతలకు రూ.2లక్షలు, కాంస్య పతక విజేతకు రూ.లక్ష చొప్పున నగదు బహుమతులు అందించారు.

ఆర్టీసీ గరుడ బస్సు బోల్తా

- చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలో అర్ధరాత్రి ఘటన
- నలుగురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు



చిల్లకల్లు (జగ్గయ్యపేట): ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు టోల్‌ప్లాజాకు సమీపంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఏపీఎస్ ఆర్టీసీ గరుడ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో విజయవాడకు చెందిన నలుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఏపీ16 జడ్ 0599 బస్సు విజయవాడ నుంచి మియాపూర్ వెళ్తుండగా టోల్‌ప్లాజా వద్దకు వచ్చే సరికి హెడ్‌లైట్లలో సమస్య తలెత్తడంతో అదుపు తప్పింది. డ్రైవర్ నియంత్రించేందుకు ప్రయత్నించినప్పటికీ పక్కకు దూసుకెళ్లి ఓ వైపునకు బోల్తా పడిపోయింది. అందులో ప్రయాణిస్తున్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కాపాడండంటూ కేకలు వేశారు. గమనించిన టోల్‌ప్లాజా సిబ్బంది, హైవే పోలీసులు బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను బయటకు తీశారు. గాయపడ్డ వారిని జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మిగతా వారిని మరో బస్సు ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు పంపించారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం. Dy.CE/GS/SC/09/2023/OT తేది: 20-02-2023

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 15-03-2023న 14.00 గం. వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

ఇ-టెండరు నం.: 09_GS_SC_23_OT, పని పేరు: SW-I:-NPML-స్టాండర్డ్ లేబిల్‌తో బ్లాక్ స్టేషన్‌లోకి నూకపల్లి మల్యాల్ హాల్ట్ స్టేషన్ మార్పు:- రైల్ లెవల్ ప్లాట్‌ఫామ్ మార్పు, ప్రస్తుత స్టేషన్ భవనమునకు మరమ్మతులు, బ్రిడ్జీల విస్తరణ మరియు ఇతర మిసిలేనియస్ పనులు. SW-II:-KRMR-రెండు అదనపు లూప్ లైన్ల ఏర్పాటు, 750m CSR తో షంటింగ్ నెక్, స్టేషన్ భవనం పునర్నిర్మాణం:- మల్టీపని, ప్యాసింజర్ ప్లాట్‌ఫామ్ & రైల్ లెవల్ ప్లాట్‌ఫామ్, RBG రూమ్ నిర్మాణం, బ్రిడ్జీలు, రిటైనింగ్ వాల్ విస్తరణ మరియు ఇతర మిసిలేనియస్ పనులు. సుమారు టెండరు విలువ (రూ.): 121043865/- బయానా (రూ.): 755200/- పూర్తిచేయు కాల వ్యవధి నెలలలో: 12 నెలలు, నిర్వహణ కాల వ్యవధి నెలలలో: 36 నెలలు.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదారులందరూ బయానాను ఆన్‌లైన్ పేమెంట్స్ ద్వారా మాత్రమే చెల్లించాలని కోరడమైనది.
3. ఎట్టి కారణం తెలియజేయకుండా టెండర్‌ను రద్దు చేయుటకు రైల్వేకు హక్కు కలదు.
4. కాగోరు టెండరుదారులందరూ GSTIN గుర్తింపు నంబర్లను పొంది తమ ఆఫర్‌తో సహా దాఖలు చేయాలని సూచించడమైనది.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/GS/ సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/ BZA/05/2023 తేది: 20-02-2023

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు ప్రతీదానికి ఎదురుగా తెలిపిన తేదీన 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండరు నం.:- E-04-Bridges-BZA-2023, పని పేరు : VSKP-BZA-GDR సెక్షన్‌లో 3 బ్రిడ్జీలపై రివర్ బెడ్ 3వ స్పానింగ్-(i) BZA-VSKP ...

ఇ-టెండరు ప్రకటన నం. 07/ డిప్యూటీ CSTE/C-II/SC/2022-23, తేది: 21-02-2023

దిగువ తెలిపిన పని కోసం కాంపిటెంట్ అథారిటీ ఆమోదంతో భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్-II), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 17-3-2023న 15.00 గం. వరకు ఇ-టెండరు (ఓపెన్) కోరుతున్నారు.

1. టెండరు నం.:- No. C-SG-C-36-5-186- ...

https://ireps.gov.in

టెండరు ప్రకటన నం. G/E 29/Tr/ Tender Notice/19/2022-23 తేది: 21-02-2023

ఇ-టెండరు ప్రకటన నం. S&T/ 04/2023 తేది: 21-02-2023

టెండరు షెడ్యూలు www.ireps.gov.in లో అందుబాటులో ఉన్నది.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ (M), గుంతకల్

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
అటవీ శాఖ
డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

మూడు పనులు అనగా శ్రీ KRS టెంపుల్, ఒంటిమిట్ట వద్ద నాగేటి తిప్ప వద్ద అవెన్యూ ప్లాంటేషన్ & బంజరు కొండలలో అడవుల పెంపకం & G.I వెల్డ్ మెష్ సేకరణ కోసం ఇ- సంక్షిప్త టెండర్లు కోరబడినవి. టెండరు ప్రకటన, టెండరు వివరాలు మరియు అర్హతా ప్రమాణాల కోసం వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.in కు లాగాన్ కావలెను. తదుపరి వివరాల కోసం సంప్రదించు ఫోన్ నంబర్లు: 0877 2264518, 2264444

Roc No.PR4/13951/Adv.No.400/PRO/2023, Dt:21.02.2023 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

TRANSMISSION CORPORATION OF ANDHRA PRADESH LIMITED
e-Procurement TENDER NOTICE

APTRANSCO invites bids online for the following works: Spec. No. APT-VJA-e-02/2022-2023 for the work of Balance Civil Works for accommodating office of SE/OMC/Guntur pertaining to OMC Circle Guntur at 132KV Substation, Budampadu in Guntur District. Date & availability of tenders in www.apeprocurement.gov.in on 21-02-2023 at 05.00PM. Phone No. 9494096298, 9490154704.

Sd/- Chief Engineer, APTRANSCO, Vijayawada Zone

DIPR RO No.1575PP/CL/AdM/1/1/2021-22, Dt. 21.02.2023

ANDHRA PRADESH TOURISM DEVELOPMENT CORPORATION LIMITED
aptdc #55-17-2 to 4, 5th Floor, Stalin Building, Autonagar, VIJAYAWADA-7.E-mail : engg@aptdc.in

"e" PROCUREMENT NOTICE

Tender Notice No. 12/SE/Engg/APTDC/2022-23, Dt. 21-02-2023 ;2nd call;

Name of the works : (1) APTDC Limited is inviting bid for the work of "Development of existing Blue Flag Beach at Rushikonda in Visakhapatnam District" with estimate cost of Rs. 235.00 lakhs.(2) Selection of Agency for Co-Branding Partnership with Andhra Pradesh Tourism Development Corporation (APTDC) for establishment of Amrut Kiosk (S) in Andhra Pradesh. The details can be seen at 'e' procurement market place. i.e www.apeprocurement.gov.in, for further clarification please contact on 98480 07026.

Sd/- Sri K. Kanna Babu, I.A.S., Managing Director.

ANDHRA PRADESH FOREST DEVELOPMENT CORPORATION LIMITED
(A Government of Andhra Pradesh Undertaking)

Head Office: Sri Venkateswara Arcade, 6/1 Annapurna Nagar East, Amaravathi Road, Gorantla, GUNTUR-522034, A.P. Ph.No.0863-2223600, 2223700, 2223800, Email: vcmd_apfdc@yahoo.co.in, vcmd.apfdcl@gmail.com, Website: www.apfdcl.com

BEEDI LEAVES SALE NOTICE

Ref.No.OP.001/Beedi Leaf/2023 Season, Dated: 20.02.2023

Sale of about 13,500 S.Bs Beedi Leaves of 2023 season grouped into (11) units, pertaining to Rajahmundry Circle of A.P. Forest Department, proposed to be held through e-Tender through "Konugolu" a Govt. of Andhra Pradesh e-Portal ie.."https://www.konugolu.ap.gov.in" from 11.00 hrs to 14.00 hrs on 28th of February, 2023 (1st Sale), Sale of unsold units if any will be held on 06.03.2023 (2nd Sale) and on 10.03.2023 (3rd Sale). **For More details** Please visit the websites: https://www.konugolu.ap.gov.in, https://www.forests.ap.gov.in & https://www.apfdcl.com.

Sd/- Vice Chairman and Managing Director (FAC)
A.P. Forest Development Corporation Ltd.

DIPR RO No.1573PP/CL/ADVT/1/1/2021-22, Dt: 21/02/2023

GOVERNMENT OF ANDHRA PRADESH
EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, VIJAYAWADA

e-procurement Tender Notice

NIT No: 145 & 146/MD/APEWIDC/VJA/2022-23, Dated: 21.02.2023

NIT No: 145 & 146, downloading commencement on 22.02.2023 and closing date may be viewed in e-procurement.gov.in

1. Tenders are invited from the Original Equipment Manufactures (OEM)/ Original Equipment Manufacturing firms / Companies for Dual Desks (3 Seater) Type - V under Mana Badi:Nadu-Nedu Programme Phase-II in 2 Packages for Government Junior Colleges (Educational Institutions) in Andhra Pradesh.

Further details may be viewed at http://tender.apeprocurement.gov.in Contact No.08645 295758.

Note: 1. Changes / amendment if any will only be communicated through above e-procurement platform.
2. Reverse auction applicable as per G.O.Ms.No.67, dated 16.08.2019 of Water Resources (Reforms) Department and G.O No:79, Dated: 25.08.2020 of the Finance (HR.V-TFR) Dept.

Sd/- Managing Director, APEWIDC, Vijayawada

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయితీరాజ్ శాఖ
కృష్ణాజిల్లా పరిషత్ కార్యాలయము, మచిలీపట్నం, తేది: 20.02.2023
రేఖ నెం. 2095/2022/పి3

షార్టు టెండరు ప్రకటన

జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్నం వారి 1వ స్థాయి సంఘ తీర్మానం నెం. 151, తేది: 04.02.2023 మరియు 5వ స్థాయి సంఘ తీర్మానం నెం. 13, తేది: 04.02.2023 ప్రకారము మహిళా సాధికారతలో భాగంగా కృష్ణాజిల్లాలో వివిధ మండలాలలో ఇప్పటి వరకు శిక్షణ పొందిన 184 మంది గ్రామీణ మహిళలకు మొదటి దఫాగా ఉషా/సింగర్/యునైటెడ్ కుట్టు మిషన్లు కొనుగోలు చేయుటకు గాను, ఆసక్తిగల (ఉషా/సింగర్/యునైటెడ్) అధీకృత డీలర్ల వద్ద నుండి ది.01.03.2023 తేదీ ఉదయం 11.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు కుట్టు మిషన్ 1కి (అన్ని పన్నులతో కలిపి) రేట్ సీల్డు టెండర్ల రూపంలో ఆహ్వానించడమైనది.

సదరు సీల్డు టెండర్లు దాఖలు చేయగోరు వారు సీల్డు టెండర్‌కు సంబంధించిన నిబంధనలను, సంబంధించిన టెండరు షెడ్యూల్‌ను ది. 27.02.2023 మరియు 28.02.2023 తేదీలలో ఉదయం 11.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్లానింగ్ విభాగము నుండి 50,000/-ల ధరావతు ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా వారి పేరున ...

ముఖ్యకార్యనిర్వహణాధికారి (పూ.అ.బా.), జిల్లా ప్రజాపరిషత్, కృష్ణా, మచిలీపట్నం

క్లుప్తంగా...

జడ్జీల జీపీఎఫ్ ఖాతాలు క్లోజ్ చేస్తారా?: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: తమ జనరల్ ప్రావిడెంట్ ఫండ్(జీపీఎఫ్) ఖాతాలను నిలిపివేశారని పేర్కొంటూ పాట్నా హైకోర్టు న్యాయమూర్తులు దాఖలు చేసిన విజ్ఞప్తి పట్ల సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది. దీనిపై శుక్రవారం విచారణ చేపడతామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. ఏడుగురు జడ్జీల జీపీఎఫ్ ఖాతాలను క్లోజ్ చేశారని వారి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. దీనిపై సాధ్యమైనంత త్వరగా విచారణ ప్రారంభించాలని కోరారు. న్యాయమూర్తుల జీపీఎఫ్ ఖాతాలను మూసేయడం ఏమిటని సీజేఐ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఆ ఇద్దరు అధికారిణులను బదిలీ చేసిన కన్నడ సర్కారు

బెంగళూరు: సోషల్ మీడియాలో పరస్పరం బహిరంగ విమర్శలకు దిగిన కర్నాటక హస్తకళల అభివృద్ధి సంస్థ ఎండీ, ఐపీఎస్ రూప, హిందూ మత ధర్మాదాయ కమిషనర్, ఐఏఎస్ రోహిణి సింధూరిలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వారికి పోస్టులు కేటాయించలేదు. రూపా భర్త, సర్వే సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డుల విభాగం కమిషనర్ అయిన మునీశ్ మౌద్గిల్‌ను కూడా సిబ్బంది, పరిపాలన సంస్కరణల విభాగం ప్రిన్సిపల్ కార్యదర్శిగా బదిలీ చేసింది. రోహిణిపై పలు ఆరోపణలు చేస్తూ రూప ఇటీవల ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టడం, ఆమెపై పరువునష్టం చర్యలు తీసుకుంటానని రోహిణి పేర్కొనడం తెలిసిందే.

సుప్రీంకోర్టు కార్యకలాపాలకు ఇక అక్షరరూపం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో జరిగే కార్యకలాపాలు, వాదనలు, తీర్పులు ఎప్పటికప్పుడు అక్షరరూపంలోకి మారి, కక్షిదారులకు ప్రత్యక్షంగా కనిపిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కదా! సుప్రీంకోర్టు ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని మంగళవారం ప్రారంభించింది. ఇందుకోసం కృత్రిమ మేధ(ఏఐ), నేచురల్ లాంగ్వేజీ ప్రాసెసింగ్ టెక్నాలజీని ఉపయోగించుకుంది. కోర్టులో పెద్ద తెర ఏర్పాటు చేశారు. వాదనలు, తీర్పులు ప్రత్యక్షంగా ఇందులో కనిపించాయి. అత్యున్నత న్యాయస్థానం ఇలాంటి ప్రయోగం చేయడం ఇదే మొదటిసారి. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు చెందిన కోర్టు రూమ్‌లో ఈ లైవ్ ట్రాన్స్‌స్క్రిప్షన్‌కు శ్రీకారం చుట్టారు. మరో ఒకటి రెండు రోజుల పాటు ప్రయోగం కొనసాగనుంది. సత్ఫలితాలు వస్తే శాశ్వతంగా అమలు చేయనున్నారు. వాదనలు, తీర్పులు రికార్డు రూపంలో ఉంటే న్యాయ కళాశాలలకు సైతం ప్రయోజనకరంగా ఉంటుందని సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది.

ఆస్తులు ఎవరివో!?

మావంటే, కాదు మావేనంటున్న షిండే, ఉద్ధవ్ వర్గాలు ● ఎల్పీ, పార్లమెంటు ఆఫీసులు ఇప్పటికే షిండే వర్గం చేతికి



మహారాష్ట్ర ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్షను నెరవేర్చుకునేందుకు ఆగర్భ శత్రువుల్లాంటి పార్టీలతో జట్టుకట్టిన ఉద్ధవ్ ఠాక్రే, అందుకు భారీ మూల్యమే చెల్లించుకున్నారు. అదను చూసి సొంత పార్టీ నేత ఏక్‌నాథ్ షిండే చేసిన తిరుగుబాటుతో అటు అధికారమూ కోల్పోయారు. షిండే వర్గానిదేనన్న సిసలైన శివసేన అన్న ఈసీ తాజా నిర్ణయంతో ఇటు తన తండ్రి స్థాపించి, వారసత్వంగా తనకప్పగించి వెళ్లిన పార్టీకే పరాయి వాడిగా మిగిలిపోయారు! ఇప్పుడిక శివసేన కార్యాలయం, ఆస్తులు, నిధులు తదితరాలన్నీ కూడా షిండే వర్గం పరమవుతాయా అన్నది ఆసక్తికరంగా మారింది...

\- సాక్షి, నేషనల్ డెస్క్

శివసేన పేరు, పార్టీ గుర్తు మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గానికే చెందుతాయన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం ఉద్ధవ్‌కు భారీ ఎదురుదెబ్బే. శివసేన వ్యవస్థాపకుడు బాల్ ఠాక్రే కుమారునిగా ఆయనకు ఇంతటి దుస్థితి కొంతకాలం క్రితం ఎవరూ ఊహించనిదే! చివరి ప్రయత్నంగా ఈసీ తీర్పుపై ఉద్ధవ్ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. కోర్టు తీర్పుపైనే ఆశలన్నీ పెట్టుకున్నారు. కానీ ఈలోపు పార్టీని పూర్తిగా చెప్పుచేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలకు షిండే వర్గం పదును పెడుతోంది. మహారాష్ట్ర అసెంబ్లీలోని శివసేన శాసనసభాపక్ష కార్యాలయాన్ని సోమవారమే స్వాధీనం చేసుకుంది. తాజాగా పార్లమెంటులోని శివసేన కార్యాలయాన్ని కూడా షిండే వర్గానికే కేటాయిస్తున్నట్టు లోక్‌సభ సచివాలయం మంగళవారం పేర్కొంది. ఇదే ఊపులో శివసేన పార్టీ ప్రధాన కార్యాలయం, ముంబైతో పాటు మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ ప్రాంతీయ కార్యాలయాలు, ఇతర ఆస్తులు, సొంత పత్రిక సామ్నాతో పాటు పార్టీ నిధులను కూడా సొంతం చేసుకుంటుందన్న అభిప్రాయాలు విన్పిస్తున్నాయి. ఉద్ధవ్ వర్గం అధీనంలో ఉన్న పార్టీ ఆస్తుల అప్పగింత కోరబోమని షిండే గతంలో చెప్పినా దానికిప్పుడు కట్టుబడబోరని పరిశీలకులు అంటున్నారు. ''ఇలాంటి ఆస్తుల తాయిలాలకు లొంగినవారే 2019లో అధికార లాలసతో తప్పటడుగు వేశారు. ఓటర్ల తీర్పును అపహాస్యం చేస్తూ ఆగర్భ శత్రువులైన పార్టీలతో జట్టుకట్టారు. అందుకే ఆస్తులు, పార్టీ నిధులపై మాకెలాంటి ఆశా లేదు. కేవలం బాల్‌ఠాక్రే ఆదర్శాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మా ఏకైక లక్ష్యం'' అని అప్పట్లో షిండే పదేపదే చెప్పుకొచ్చారు. అయితే, ''మా తిరుగుబాటులో న్యాయముందని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడమే మా నాయకుని వ్యాఖ్యల అంతరార్థం. అంతే తప్ప న్యాయంగా మాకు దక్కాల్సిన వాటిని వదులుకునే ప్రశ్నే లేదు'' అని షిండే వర్గం కుండబద్దలు కొడుతోంది. శివసేనపై సర్వం సహా హక్కులు తమవేనని రుజువు చేసుకోవడం కోసమైనా భవనాలు, ఆస్తులు తదితరాలన్నింటినీ వీలైనంత త్వరగా తమ పరం చేసుకోవడమే సరైందని ఆయన వర్గం గట్టిగా భావిస్తున్నట్టు సమాచారం.

పార్టీ నిధుల మాటేమిటి?

గ్రాంట్లు, విరాళాలు, చందాలు, పత్రిక విక్రయాలు తదితరాల రూపేణ శివసేనకు 2020–21లో రూ.13 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్టు ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికను బట్టి తెలుస్తోంది. ఇవి తమకే చెందుతాయని షిండే వర్గం కోరవచ్చు. దీన్ని ఊహించే ఈ నిధులను ఉద్ధవ్ ఇప్పటికే వేరే ఖాతాలకు మళ్లించినట్టు చెబుతున్నారు. దీనిపైనా కీచులాట తప్పకపోవచ్చు.

అనుబంధ సంఘాలు

ఇక శివసేన అనుబంధ సంఘాలైన స్థానీయ లోకాధికార్ సమితి, భారతీయ కామ్‌గార్ సేన వంటివి సంఘాలు, విభాగాలుగానే పరిగణనలోకి వస్తాయే తప్ప పార్టీగా కాదు. కనుక వీటి యాజమాన్యం ఎవరిదన్నది కేంద్ర కార్మిక చట్టాల ఆధారంగా తేల్చాల్సి ఉంటుందని శివసేన వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

సేన ప్రాంతీయ కార్యాలయాలు

శివసేనకు ఆయువుపట్టుగా భావించే పార్టీ ప్రాంతీయ కార్యాలయాలు (శాఖలు) ముంబై, పరిసర ప్రాంతాల్లోనే అత్యధికంగా ఉన్నాయి. వీటిని వీలైనంత త్వరగా స్వాధీనం చేసుకునే దిశగా షిండే వర్గం పావులు కదుపుతోంది. అయితే దీనికి చెక్ పెట్టేందుకు శాఖలను శివాయ్ సేవా ట్రస్ట్‌కు బదలాయించాలని ఉద్ధవ్ వర్గం భావిస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగా, ముంబై వెలుపల ఉన్న శాఖలు చాలావరకు ఆయా శాఖా ప్రముఖ్‌లు (స్థానిక మండళ్లు), ట్రస్టుల పేరిట ఉన్నాయని ఉద్ధవ్ వర్గం ఇప్పటికే గట్టిగా వాదిస్తోంది. అవి తమకే చెందాలని షిండే వర్గం గానీ, మరెవరు గానీ కోరడానికి అవకాశం లేదని ఉద్ధవ్ సేన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు అనిల్ దేశాయ్ చెబుతున్నారు. ఈ లెక్కన ప్రాంతీయ కార్యాలయాల విషయంలో కూడా ఇరు వర్గాల మధ్య సంఘర్షణ తప్పేలా కన్పించడం లేదు.

శివసేన భవన్



శివసేన ప్రధాన కార్యాలయం. ముంబైలో ఉంది. షిండే వర్గమే అధికారిక శివసేనగా రుజువైతే ఈ భవనం వారికే సొంతం కావాలి. కానీ అది శివసేన ట్రస్టు యాజమాన్యంలో ఉండటం అడ్డంకిగా మారేలా కన్పిస్తోంది. పైగా దీని సారథి సుభాష్ దేశాయ్ ఠాక్రేల కుటుంబానికి విధేయుడు. అంతేగాక ఉద్ధవ్, దేశాయ్‌తో పాటు ట్రస్టీలుగా ఉన్న మిగతా నలుగురూ ఉద్ధవ్ అనుయాయులే! అంతమాత్రాన శివసేన భవన్ ఉద్ధవ్ వర్గం చెప్పుచేతుల్లోనే ఉంటుందని కూడా చెప్పలేని పరిస్థితి! ఎందుకంటే ట్రస్టు ఆస్తిగా ఉన్న భవనాన్ని దశాబ్దాల పాటుగా రాజకీయ పార్టీ కార్యాలయంగా వాడుకోవడం మహారాష్ట్ర పబ్లిక్ ట్రస్టుల చట్టం నిబంధనలకు విరుద్ధం. అధికారంలో ఉన్న షిండే వర్గం ఈ కోణం నుంచి నరుక్కొస్తే భవన వివాదంపై పీటముడి పడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దీనిపై ఓ న్యాయవాది ఇప్పటికే కోర్టుకెక్కారు కూడా. ఆ కేసులో ఉద్ధవ్ వర్గం వాదనలు విన్పించాల్సి ఉంది.

సామ్నా ఎవరికో?

శివసేన పార్టీ వ్యవస్థాపకుడు బాల్ ఠాక్రే స్థాపించిన సామ్నా అప్పట్లో మహారాష్ట్ర రాజకీయాల్లోనే గాక దేశవ్యాప్తంగా కూడా సంచలనమే. ముఖ్యంగా తీవ్ర పదజాలంతో బాల్ ఠాక్రే రాసే సంపాదకీయాలు, విమర్శనాత్మక కథనాలు, మరీ ముఖ్యంగా వ్యంగ్య కార్టూన్లు జాతీయ స్థాయిలో సంచలనాలకు, వివాదాలకు కేంద్ర బిందువుగా మారేవి. దానితో పాటు కార్టూన్ మేగజైన్ మార్మిక్‌ను కూడా శివసేన వెలువరిస్తోంది. ఈ పత్రికలు, వాటి కార్యాలయాల యాజమాన్యం షిండే వర్గం చేతికి రావడం కష్టంగానే కన్పిస్తోంది. ఎందుకంటే అవి కూడా పార్టీ అజమాయిషీలో కాకుండా ప్రబోధన్ ప్రకాశన్ అనే ట్రస్టు యాజమాన్యంలో కొనసాగుతున్నాయి.



పార్లమెంటులోని శివసేన ఆఫీస్ షిండే వర్గానికే

న్యూఢిల్లీ: పార్లమెంటు సముదాయంలోని శివసేన పార్టీ కార్యాలయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని వర్గానికే దక్కింది. లోక్‌సభ సచివాలయం ఈ మేరకు పేర్కొంది. షిండే వర్గమే అసలైన శివసేన అంటూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్టు వెల్లడించింది. శివసేన (షిండే) లోక్‌సభాపక్ష నేత రాహుల్ షెవాలే రాసిన ఓ లేఖకు సచివాలయం ఈ మేరకు బదులిచ్చింది. శివసేన పార్టీ, దాని ఎన్నికల చిహ్నమైన విల్లుబాణాలు షిండే వర్గానికే చెందుతాయంటూ గత వారం ఈసీ నిర్ణయం వెలువరించడం తెలిసిందే. ఆ వెంటనే పార్లమెంటులోని శివసేన పార్టీ కార్యాలయాన్ని తమకే కేటాయించాలంటూ లోక్‌సభ సచివాలయానికి షెవాలే లేఖ రాశారు.

76 చోట్ల ఎన్ఐఏ సోదాలు

ఆయుధాలు, మందుగుండు, నగదు స్వాధీనం

న్యూఢిల్లీ: ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, మాదక ద్రవ్యాల స్మగ్లర్ల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) రంగంలోకి దిగింది. మంగళవారం పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఢిల్లీలో 76 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. 11 పిస్తోళ్లు, రివాల్వర్లు, రైఫిళ్లు, మందుగుండు సామగ్రితోపాటు కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, నగదు స్వాధీనం చేసుకుంది. భారత్‌లో అలజడి రేపడమే లక్ష్యంగా అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు దేశంలోని అక్రమ ఆయుధ సరఫరాదారులు, డ్రగ్స్ స్మగ్లర్లు, స్థానిక గ్యాంగ్‌స్టర్లతో చేతులు కలిపాయని ఎన్ఐఏ అధికారి ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ''భారత్‌కు వ్యతిరేకంగా దేశం లోపల, బయటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వీటిని ఛేదించేందుకు పేరుమోసిన గ్యాంగ్‌స్టర్లు, స్మగ్లర్లు, హవాలా ఆపరేటర్లు, అక్రమ ఆయుధ వ్యాపారులు, ఫైనాన్షియర్ల నివాసాల్లో సోదాలు జరిగాయి'' అన్నారు. భారత్‌లో ప్రముఖ వ్యక్తుల హత్యకు, ఉగ్రవాద కార్యకాలాపాల కోసం నేరగాళ్ల ముఠాలు నిధులు సేకరిస్తున్నట్లు, యువతను తమ గ్యాంగ్‌ల్లో నియమించుకుంటున్నట్లు తేలడంతో ఎన్ఐఏ గతేడాది మూడు కేసులు నమోదు చేసింది. భారత్‌లో నిఘా తీవ్రతరం కావడంతో చాలామంది గ్యాంగ్‌స్టర్లు పాకిస్తాన్, కెనడా, మలేషియా, ఆస్ట్రేలియా తదితర దేశాలకు పారిపోయినట్లు గుర్తించింది.

షిండే తదితరుల అనర్హతపై తేల్చండి

- సుప్రీంకోర్టును కోరిన ఉద్ధవ్ వర్గం
- స్పీకర్‌ది ట్రిబ్యునల్ పాత్ర: కోర్టు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేతో పాటు శివసేన నుంచి ఫిరాయించిన మొత్తం మొత్తం 40 మంది ఎమ్మెల్యేల అనర్హత అంశంపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా సుప్రీంకోర్టును ఉద్ధవ్ ఠాక్రే వర్గం కోరింది. అనర్హతపై అంశం ఎటూ తేలకుండానే షిండేతో నాటి గవర్నర్ బి.ఎస్.కోశ్యారీ సీఎంగా ఎలా ప్రమాణస్వీకారం చేయిస్తారని ప్రశ్నించింది. షిండే వర్గాన్నే అసలైన శివసేనగా గుర్తిస్తూ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఠాక్రే వర్గం దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం మంగళవారం విచారణకు స్వీకరించింది. ఉద్ధవ్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ రోజంతా వాదనలు విన్పించారు. అనర్హత పిటిషన్లపై వారంలోగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు సూచించాల్సిందిగా కోరారు! ధర్మాసనం స్పందిస్తూ, ఫిరాయింపు కేసుల్లో స్పీకర్ నిజానికి ట్రిబ్యునల్ మాదిరిగా వ్యవహరిస్తారని అభిప్రాయపడింది. ఈ వ్యవస్థ సరిగా పని చేయడం లేదంటూ రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఎప్పుడైనా చర్చించాయా అని ప్రశ్నించింది. ''రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం ఫిరాయింపుల కేసుల్లో స్పీకర్ ట్రిబ్యునల్‌లా వ్యవహరించాలన్నది పార్లమెంటు నిర్ణయం. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కూడా దీన్ని సమర్థించింది'' అని గుర్తు చేసింది. రాజ్యాంగ సవరణ జరిగితే తప్ప ఫిరాయింపు కేసుల్లో స్పీకర్ పాత్రను సవాలు చేయడం అసాధ్యమని స్పష్టం చేసింది. షిండే వర్గం చర్యలను కోర్టే సమర్థిస్తే ఫిరాయింపులను ప్రోత్సహించడమే అవుతుందని సిబాల్ వాదించారు. ''మూడొంతుల పై చిలుకు సభ్యులు పార్టీని వీడారా లేదా అన్నది వేరే పార్టీలో విలీనమైనప్పుడు మాత్రమే తెరపైకి వస్తుంది. షిండే వర్గం ఏకపక్షంగా పార్టీ విప్‌ను, శాసనసభాపక్ష నేతను మార్చేయడం, విశ్వాస పరీక్ష పెట్టించి నెగ్గడం, తమదే అసలైన సేన అని చెప్పుకోవడం, అందుకు ఈసీ ఆమోదముద్ర వేయడం... ఇదంతా ప్రజాస్వామ్యం పట్ల క్రూర పరిహాసమే'' అన్నారు. వాదనలు బుధవారమూ కొనసాగనున్నాయి.

పశ్చిమ దేశాలదే ఈ పాపం


ఉక్రెయిన్ పరిస్థితికి పూర్తిగా అవే కారణం: పుతిన్

- రష్యా ఉనికి కోసమే మా పోరాటం
- ప్రపంచ భద్రత, శాంతి కోసం చర్చలకు సిద్ధం

మాస్కో: ఉక్రెయిన్‌లో ప్రస్తుత పరిస్థితికి ముమ్మాటికీ పశ్చిమ దేశాలే కారణమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. ఉక్రెయిన్‌లో సైనిక చర్య ప్రారంభం కావడానికి, ఇదింకా కొనసాగుతుండటానికి అవే బాధ్యత వహించాలన్నారు. తమను నిందించడం తగదన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో పుతిన్ మంగళవారం జాతినుద్దేశించి ప్రసంగించారు. పశ్చిమ దేశాల ఆటలో రష్యా, ఉక్రెయిన్ బాధిత దేశాలుగా మారాయన్నారు. తాము ఉక్రెయిన్ ప్రజలపై పోరాడడం లేదని, కేవలం స్వీయ మనుగడ కోసమే పోరాటం సాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. సమస్య పరిష్కారం కోసం చర్చలకు సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించారు. పుతిన్ ఇంకా ఏం చెప్పారంటే...

అందుకే ఇలాంటి అడ్డదారులు

''పాశ్చాత్య దేశాల చేతుల్లో ఉక్రెయిన్ బందీగా మారడం విచారకరం. రష్యా పతనమే వాటి లక్ష్యం. స్థానిక ఘర్షణను అంతర్జాతీయ పోరుగా మార్చడమే వాటి ఉద్దేశం. రష్యా సరిహద్దు వరకూ విస్తరించాలని నాటో కూటమి ప్రయత్నించింది. రష్యా ఉనికిని కాపాడుకునేందుకు దేనికైనా సిద్ధం. మాపై యుద్ధం ప్రారంభించింది పశ్చిమ దేశాలే. దాన్ని ముగించడానికి మేం బలాన్ని ఉపయోగిస్తున్నాం. మాపై 'సమాచార దాడులు' కూడా జరుగుతున్నాయి. రష్యా సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారు. యుద్ధక్షేత్రంలో రష్యాను ఓడించడం అసాధ్యమని వారికి తెలుసు కాబట్టి ఇలాంటి అడ్డదారులు ఎంచుకుంటున్నారు. మా ఆర్థిక వ్యవస్థపైనా దాడి చేస్తున్నారు. కానీ, వారిప్పటిదాకా సాధించింది ఏమీ లేదు. ఇకపైనా ఏమీ ఉండబోదు.''



అమెరికాతో కుదిరిన 'న్యూ స్టార్ట్ సంధి'లో తమ భాగస్వామ్యాన్ని రద్దు చేసుకున్నట్లు పుతిన్ మంగళవారం ప్రకటించారు. అణ్వాయుధాల నియంత్రణ కోసం అమెరికా, రష్యా మధ్య కుదిరి, ఇంకా అమల్లో ఉన్న చివరి ఒప్పందం ఇదే కావడం గమనార్హం. ఒకవేళ అమెరికా అణ్వాయుధ పరీక్షలు చేపడితే

'న్యూ స్టార్ట్'లో రష్యా భాగస్వామ్యం రద్దు


తాము కూడా అందుకు సిద్ధమని పుతిన్ పేర్కొన్నారు. అమెరికా, దాని నాటో మిత్రదేశాలు రష్యాను లక్ష్యంగా చేసుకున్నాయని, అందుకే న్యూ స్టార్ట్ సంధి నుంచి భాగస్వామ్యాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని వివరించారు. ఒప్పందం నుంచి పూర్తిగా వైదొలగలేదని అన్నారు. తమను ఓడించి, తమ అణ్వాయుధాలను స్వాధీనం చేసుకోవాలన్నదే పశ్చిమ దేశాల ఆలోచన అని మండిపడ్డారు. అమెరికా, రష్యా మధ్య న్యూ స్టార్ట్ సంధి 2010లో కుదిరింది. 2021 ఫిబ్రవరిలో ఈ సంధి గడువు ముగిసిపోగా, మరో ఐదేళ్లు పొడిగించారు.

సైనికులకు, వారి కుటుంబాలకు కృతజ్ఞతలు

''తూర్పు దేశాలను నాశనం చేయాలని పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే నాటో దళాల సంఖ్యను పెంచుతున్నారు. డాన్‌బాస్ ప్రాంతంలో సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు మేము ప్రయత్నించాం. కానీ, పశ్చిమ దేశాలు క్రూరంగా వ్యవహరించాయి. ఉక్రెయిన్–రష్యా సమస్య పరిష్కారానికి అవి సిద్ధంగా లేవు. వాటి వైఖరి వల్లే వ్యవహారం మరింత జటిలంగా మారుతోంది. రష్యాపై యుద్ధం కోసం ఆ దేశాలు ఉక్రెయిన్‌కు 150 బిలియన్ డాలర్లు అందజేశాయి. చివరకు ఉక్రెయిన్‌కు ఇరాక్, యుగోస్లావియా గతి పట్టించడం ఖాయం. ప్రపంచ భద్రత, శాంతి కోసం చర్చలకు మేము సిద్ధంగా ఉన్నాం'' అని పుతిన్ పునరుద్ఘాటించారు. రష్యా కోసం పోరాడుతున్న సైనికులకు, వారి కుటుంబాలకు శిరసు వంచి నమస్కరిస్తున్నట్లు చెప్పారు.

పుతిన్ గెలవడం కల్ల

రష్యాపై మరిన్ని ఆంక్షలు తప్పవు: బైడెన్



వార్సా: ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న పశ్చిమ దేశాల సంకల్పాన్ని ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కఠినతరంగా మార్చిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. కఠినమైన, అప్రియమైన రోజులు ముందు ముందు ఉండబోతున్నాయని, అందుకు సిద్ధంగా ఉండాలని ఉక్రెయిన్‌కు సూచించారు. తాము, తమ మిత్రదేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తాయని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రష్యా ఎప్పటికీ విజయం సాధించలేదని తేల్చిచెప్పారు. రష్యాపై దాడిచేసేందుకు పశ్చిమ దేశాలు కుట్ర పన్నుతున్నాయంటూ పుతిన్ చేసిన ఆరోపణలను బైడెన్ ఖండించారు. అలాంటి ఉద్దేశం తమకు లేదని పేర్కొన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు నేడు, రేపు, ఎప్పటికీ రక్షణ కవచంగా నిలుస్తాయని ఉద్ఘాటించారు. జో బైడెన్ ఉక్రెయిన్ పర్యటన ముగించుకొని మంగళవారం పోలాండ్‌కు చేరుకున్నారు. పోలాండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ డుడాతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధంతోపాటు పలు కీలక అంశాలపై చర్చించారు. నాటోకు అమెరికా ఎంత అవసరమో అమెరికాకు నాటో, పోలాండ్ కూడా అంతే అవసరమని డుడాతో బైడెన్ అన్నారు. అనంతరం రాజధాని వార్సాలోని రాజభవనంలో ఉక్రెయిన్ శరణార్థులను, స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రష్యా దండయాత్రను తట్టుకొని ఉక్రెయిన్ బలంగా ఎదురు నిలుస్తోందని ప్రశంసించారు. ఉక్రెయిన్ వైఖరి గర్వకారణమన్నారు. 'నాటో' కూటమి గతంలో ఎన్నడూ లేనంగా బలంగా ఇప్పుడు ఉందని పేర్కొన్నారు. నాటోలోని ఏ ఒక్క దేశంపై అయినా ఎవరైనా దాడి చేస్తే అది మొత్తం నాటోపై దాడి చేసినట్లేనని హెచ్చరించారు. అయితే న్యూ స్టార్ట్ ఒప్పందంలో తమ భాగస్వామ్యాన్ని రద్దు చేసుకుంటున్నామన్న పుతిన్ ప్రకటనపై బైడెన్ స్పందించలేదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి కృషి చేస్తున్నారంటూ పోలాండ్, ఉక్రెయిన్ సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ''పుతిన్ తనను తాను కఠినమైన వ్యక్తినని అనుకుంటున్నారు. కానీ అమెరికా ఉక్కు సంకల్పంతో పేచీ పెట్టుకుంటున్నారు. చేసిన తప్పులకు రష్యా మూల్యం చెల్లించుకోక తప్పదు'' అన్నారు. మిత్రదేశాలతో కలిసి రష్యాపై ఈ వారంలోనే మరిన్ని ఆంక్షలు విధించబోతున్నట్లు వెల్లడించారు.

'ముంబై' దాడుల కుట్రదారులు పాక్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారు: జావేద్ అక్తర్


లాహోర్: పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రముఖ కవి, రచయిత జావెద్ అక్తర్ (78) పాక్ గడ్డపైనే కడిగేశారు! ''2008లో ముంబైలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన మారణహోమం గురించి భారత్ మాట్లాడితే పాకిస్తానీలు అసహనం వ్యక్తం చేయడం తగదు. ఎందుకంటే ఆ దాడుల కుట్రదారులు ఇప్పటికీ మీ దేశంలోనే స్వేచ్ఛగా తిరుగుతున్నారు'' అన్నారు. ప్రముఖ ఉర్దూ కవి ఫయీజ్ అహ్మద్ ఫయీజ్ స్మృత్యర్థం లాహోర్‌లో నిర్వహించిన ఫయీజ్ ఫెస్టివల్‌లో అక్తర్ పాల్గొన్నారు. ''పాక్‌కు చెందిన నుస్రత్ ఫతే అలీ ఖాన్, మెహిదీ హసన్‌లపై భారత్‌లో మేం భారీ కార్యక్రమాలు నిర్వహించాం. మీరెప్పుడైనా లతా మంగేష్కర్‌పై కార్యక్రమాలు చేశారా?'' అంటూ ఆయన ప్రశ్నించడంతో సభికులు హర్షధ్వానాలు చేశారు.

శత్రు ఆస్తుల విక్రయంతో రూ.3,400 కోట్లు

న్యూఢిల్లీ: శత్రువుల ఆస్తుల (ఎనిమీ ప్రాపర్టీస్) అమ్మకంతో కేంద్రం రూ.3,407 కోట్లు ఆర్జించింది. ఇందులో అధిక భాగం షేర్లు, బంగారం వంటి చరాస్తులేనని అధికారులు తెలిపారు. దేశ విభజన సమయంలో, 1962, 1965 నాటి యుద్ధాల తర్వాత భారత్ నుంచి పాకిస్తాన్, చైనాకు వెళ్లి, అక్కడి పౌరసత్వం పొందినవారి ఆస్తులను శత్రువుల ఆస్తులంటారు. పాక్ జాతీయులకు చెందిన 12,485, చైనా పౌరులకు చెందిన 126 ఆస్తులను తాజాగా విక్రయించారు.


సూడాన్ స్మగ్లర్ల నుంచి 100 కిలోల బంగారం సీజ్

ముంబై: భారత్–నేపాల్ సరిహద్దుల గుండా బంగారాన్ని అక్రమంగా తరలించే ముఠాకు చెందిన ఏడుగురు సూడాన్ దేశస్తులు సహా 10 మంది అదుపులోకి తీసుకున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) మంగళవారం తెలిపింది. వారి నుంచి రూ.51 కోట్ల విలువైన 101 కిలోల బంగారాన్ని పట్టుకున్నట్లు వెల్లడించింది. పట్నా, పుణే, ముంబైల్లో 'ఆపరేషన్ గోల్డెన్ డాన్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌లో ఈ ముఠా నుంచి రూ.1.35 కోట్ల దేశ, విదేశీ కరెన్సీ కూడా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. పేస్ట్ రూపంలో బంగారాన్ని భారత్–నేపాల్ సరిహద్దుల గుండా పట్నాకు అక్కడి నుంచి ముంబై సహా దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు, వేర్వేరు మార్గాల్లో ఈ ముఠా రవాణా చేస్తోందని డీఆర్ఐ వివరించింది.



అంతరిక్ష పర్యాటకానికి జపాన్ అంకురసంస్థ అవాయా గికెన్ సిద్ధంచేసిన బెలూన్ క్యాబిన్ ఇది. ఒక పర్యాటకుడు, ఒక పైలట్‌ను హీలియం బెలూన్ 25 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్తుంది. గంటసేపు అంతరిక్షం నుంచి భూమి అందాలను ఆస్వాదించవచ్చు. ఆ తర్వాత 60 నిమిషాల్లో నెమ్మదిగా కిందకు వస్తుంది. కుబేరుల కోసం కాకుండా సాధారణ ప్రజలకూ అత్యంత తక్కువ ఖర్చులో అంతరిక్ష పర్యాటకాన్ని అందిస్తూ 'ప్రజ్వాస్వామ్య' పర్యాటకాన్ని ఆవిష్కరించడమే తమ లక్ష్యమని సంస్థ అధ్యక్షుడు కిసుకే చెప్పారు.

నా తండ్రిని రక్షణ శాఖ కార్యదర్శిగా... ఇందిర తొలగించారు: మంత్రి జైశంకర్



న్యూఢిల్లీ: దివంగత ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లో తన తండ్రి డాక్టర్ కె.సుబ్రమణ్యంను రక్షణ శాఖ కార్యదర్శి పదవి నుంచి తొలగించారని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. ''రక్షణ వ్యవహారాల్లో అతి లోతైన పరిజ్ఞానమున్న వ్యక్తిగా నాన్నకున్న పేరు ప్రతిష్టలు అందరికీ తెలుసు. 1979లో కేంద్రంలో జనతా ప్రభుత్వంలో ఆయన కార్యదర్శి అయ్యారు. అప్పట్లో అత్యంత పిన్న వయస్కుడైన కార్యదర్శి బహుశా ఆయనే. కానీ 1980లో ఇందిరాగాంధీ అధికారంలోకి వస్తూనే మా నాన్నను తొలగించారు'' అని మంగళవారం ఏఎన్ఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. ''నాన్న చాలా ముక్కుసూటిగా వ్యవహరించేవారు. బహుశా అదేమైనా ఆమెకు సమస్యగా మారిందేమో తెలియదు'' అని అభిప్రాయపడ్డారు. ''ఇందిర చర్య వల్ల మా నాన్న కెరీర్‌లో ఎదుగుదల శాశ్వతంగా ఆగిపోయింది. తర్వాత ఎన్నడూ కేబినెట్ కార్యదర్శి కాలేకపోయారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఆయన కన్నా జూనియర్ కేబినెట్ కార్యదర్శిగా ఆయన పై అధికారి అయ్యారు. అందుకే మా అన్న కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయికి ఎదిగినప్పుడు నాన్న చాలా గర్వపడ్డారు. కానీ నేను కార్యదర్శి అవడం చూడకుండానే 2011లో కన్నుమూశారు'' అంటూ చెప్పుకొచ్చారు. జై శంకర్ కూడా 2018లో విదేశాంగ శాఖ కార్యదర్శిగా రిటైరవడం తెలిసిందే.

అనుకోకుండా మంత్రినయ్యా

కేంద్ర ప్రభుత్వోద్యోగిగా రిటైరయ్యాక తాను రాజకీయాల్లోకి రావడం, మంత్రి కావడం పూర్తిగా తలవని తలంపుగా జరిగిన పరిణామమేనని జైశంకర్ అన్నారు. ''కేంద్ర మంత్రివర్గంలో చేరాల్సిందిగా ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ఫోన్ రావడంతో ఎంతో ఆశ్చర్యపోయా. రాజకీయ రంగ ప్రవేశంపై చాలా ఆలోచించా. ఎందుకంటే నేనప్పుడు అందుకు సిద్ధంగా లేను'' అంటూ గుర్తు చేసుకున్నారు. ''నా ఉద్యోగ జీవితమంతా రాజకీయ నాయకులను మంత్రులను దగ్గరగా గమనిస్తూనే గడిపాను. అయినా సరే, నిజాయితీగా చెప్పాలంటే మంత్రి అయ్యాక ఆ పాత్రలో రాణించగలనని తొలుత నాకు నమ్మకం కలగలేదు. కానీ మంత్రిగా నాలుగేళ్ల కాలం చాలా ఆసక్తికరంగా సాగింది. ఎంతో నేర్చుకున్నా'' అన్నారు. మంత్రి అయ్యాకకూడా బీజేపీలో చేరాల్సిందిగా ఎలాంటి ఒత్తిడీ రాకున్నా తనంత తానుగా చేరానన్నారు.

'అదానీ' అవకతవకలపై దర్యాప్తు ఏమైంది?: కాంగ్రెస్

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్‌లోని డొల్ల కంపెనీలు, అవకతవకలపై దర్యాప్తు ఎంతదాకా వచ్చిందని కేంద్రాన్ని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. ''అదానీ గ్రూప్ తోపాలు పలు సంస్థలకు ఈ వ్యవహారంలో సంబంధముంది. ఇది అంతర్జాతీయ నెట్‌వర్క్. పలువురు నేతలకూ భాగస్వామ్యముంది. రష్యా, భారత ప్రభుత్వ కంపెనీలు కూడా ఈ అక్రమాల్లో పాలుపంచుకున్నాయి'' అన్నారు.

ఈడీ బూచి చూపి మా గొంతు నొక్కలేరు

ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ నేతలపై ఈడీ దాడులను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఇలా తమ గొంతు నొక్కలేరని పేర్కొంది. మంగళవారం పార్టీ నేతలు, కార్యకర్తలు రాయ్‌పూర్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ''ఈ రాజకీయ కుట్రను ముందుగానే ఊహించాం. కాంగ్రెస్ ప్లీనరీ దాకా ఇవి కొనసాగుతూనే ఉంటాయి. మేం భయపడేది లేదు' అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. వచ్చే 24–26 తేదీల మధ్య రాయ్‌పూర్‌లో జరిగే ప్లీనరీకి ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన ధర్నాలో పాల్గొన్నారు.



నేషనల్ జియోగ్రాఫిక్ 'పిక్చర్ ఆఫ్ ది ఇయర్' పోటీలో విజేతగా నిలిచిన చిత్రమిది. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో భారతీయ సాఫ్ట్‌వేర్ డెవలపర్, ఫొటోగ్రాఫర్ కార్తీక్ సుబ్రమణియన్ ఈ ఫొటో తీశారు. అలాస్కాలోని చిల్కాట్ బాల్డ్ ఈగల్ అభయారణ్యంలో తీసిన ఈ ఫొటోకు 'డ్యాన్స్ ఆఫ్ ది ఈగల్' అని పేరు పెట్టారు. ప్రకృతి, ప్రజలు, ప్రాంతాలు, ప్రాణులు కేటగిరీలో వచ్చిన 5,000 ఫొటోల్లోంచి చివరికి దీన్ని ఎంపిక చేసినట్లు సంస్థ తెలిపింది.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
బుధవారం । 22 । ఫిబ్రవరి । 2023



గ్రామోత్సవం ప్రారంభం

కోడూరు(అవనిగడ్డ): భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ వారి గ్రామోత్సవాన్ని దేవదాయ అధికారులు మంగళవారం ఘనంగా ప్రారంభించారు.



ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సర్వం సిద్ధం

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 26 నుంచి ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. - 8లో



బ్రహ్మోత్సవాలకు వేళాయె

మంగళగిరి: స్థానిక లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్ హెల్త్ వర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్: దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్టు విశ్వవిద్యాలయ క్రీడా విభాగ కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన జట్టు ఎంపిక పోటీల్లో విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు. వీరిలో అత్యంత ప్రతిభ కనబర్చిన వారిని జట్టుకు ఎంపికచేసినట్టు చెప్పారు. ఈ నెల 23 నుంచి బెంగళూరులోని రెవ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందన్నారు. జట్టుకు ఎంపికైన క్రీడాకారులను డాక్టర్ వైఎస్సార్ హెల్త్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె.బాబ్జి, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి యూనివర్సిటీ క్యాంపస్‌లో మంగళవారం అభినందించారు.

సామాజిక న్యాయానికి కేరాఫ్ ఏపీ

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎటువంటి ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం అమలవుతోందని జాతీయ కాపు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది నరహరిశెట్టి శ్రీహరి పేర్కొన్నారు. దేశంలో పూలే, పెరియార్, అంబేడ్కర్ వంటి ఎందరో మహనీయులు అట్టడుగువర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభించాలని ఉద్యమించారని పేర్కొన్నారు. కానీ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీలలో అట్టడుగు వర్గాలకు సైతం స్థానం లభించటం సామాజిక న్యాయాన్ని అత్యద్భుతంగా ఆవిష్కరించినట్లయిందని కొనియాడారు. దీనిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి యావత్ ప్రజానీకం రుణపడి ఉంటారని పేర్కొన్నారు. పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సుమారు 78 శాతం స్థానం కల్పించటం సామాన్యమైన విషయం కాదన్నారు. వీటి సాధన కోసం ఎన్నో ఉద్యమాలు జరిగినా సాధించలేని విజయాన్ని ఏ పోరాటం లేకుండా చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని పేర్కొన్నారు.

ఎయిర్‌పోర్టులో ఏర్పాట్ల పరిశీలన



విమానాశ్రయం(గన్నవరం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)లో ఈ నెల 22న జరగనున్న ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీడ్కోలు, కొత్త గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు స్వాగత ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాష మరోసారి పరిశీలించారు. విమానాశ్రయంలోని ఇంటర్నేషనల్ టెర్మినల్ ఆవరణలో జరుగుతున్న వీఐపీ గ్యాలరీ ఏర్పాటు పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, ఏఎస్పీ రామాంజనేయులు, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ అభ్యర్థులు నష్టపోకుండా చూడండి

గుంటూరు మెడికల్: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నిర్వహించిన ఎంబీబీఎస్ రెండో రౌండ్ అడ్మిషన్‌లలో యూనివర్సిటీ అధికారులు మొదటి రౌండ్‌లో సీట్లు పొందిన అభ్యర్థుల వన్‌టైమ్ ఆప్షన్‌ను అక్రమంగా తొలగించారని మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. ఈవిషయాన్ని మంగళవారం తాడేపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేశారు. ఈవిధంగా యూనివర్సిటీ అధికారులు చేయడం వల్ల దాదాపు 60 మంది రిజర్వేషన్ వర్గాల అభ్యర్థులు ఎంబీబీఎస్ సీట్లు పొందకుండా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గత ఏడాది ఇదే తరహాలో రిజర్వేషన్ అభ్యర్థులు నష్టపోయారని, దానిని గమనించి తమ అసోసియేషన్ తరఫున గత ఏడాది నవంబరులో వీసీ, రిజిస్ట్రార్‌లకు వినతి పత్రాలు అందజేశామన్నారు. తాము అందజేసిన వినతి పత్రాలను యూనివర్సిటీ అధికారులు పరిగణనలోకి తీసుకోకుండా ఈ సంవత్సరం కూడా రిజర్వేషన్ అభ్యర్థులు నష్టపోయేలా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

రెచ్చిపోదాం బ్రదర్

విహారం.. వినోదం.. వీకెండ్ పార్టీ!

- సరికొత్త ఆనందాల కోసం ప్రజల వెతుకులాట
- బృందాలుగా ఏర్పడి విహారయాత్రలు
- స్నేహితులతో కలిసి రిసార్ట్స్‌లో పార్టీలు
- అలాంటి వారిలో 30 నుంచి 45 ఏళ్ల వారే ఎక్కువ
- స్నేహితుల పార్టీలతో చిక్కుల్లో మహిళలు



లబ్బీపేట(విజయవాడతూర్పు) : కోవిడ్ తర్వాత ప్రజలు కొత్త ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. వినోదానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంతోషంగా గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్త పరిచయాలు పెంచుకుని బృందాలుగా ఏర్పడి విహార ప్రాంతాలను సందర్శిస్తున్నారు. వీకెండ్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక పార్టీకి ప్లాన్ చేస్తున్నారు. కొందరు కుటుంబాలతో కలిసి వెళ్తుండగా, మరికొందరు స్నేహితులు(మహిళలు, పురుషులు కలిసి) బృందాలుగా ఏర్పడి విహార యాత్రలను వెళుతున్నారు. వాటర్ ఫాల్స్, ఫారెస్ట్‌లో క్యాంప్‌ఫైర్స్, రిసార్ట్స్‌కి వెళ్లి సరదాగా గడపడం, తరచూ పార్టీలు ఏర్పాటు చేసుకోవడం వంటివి చేస్తున్నారు. ఇటీవల కాలంలో నగరంలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఫ్యామిలీ పరంగా చేస్తున్న యాత్రలు బాగానే సాగుతున్నా, స్నేహితుల గ్రూపుల్లో విష సంస్కృతి వేళ్లూనుకుంటున్నట్టు తెలుస్తోంది.

ఉన్నన్ని రోజులు సంతోషంగా జీవించాలని..

ఒకప్పుడు జీవితంలో స్థిరపడిన తర్వాత, పిల్లలు సెటిల్ అయ్యాక విహార యాత్రలు చేద్దాంలే అనుకునే వారు. కానీ కోవిడ్ లాంటి విపత్తు చూశాక జీవితం ఎప్పుడు ముగుస్తుందో తెలీని పరిస్థితి నెలకొంది. ప్రజల ఆలోచనలు మారాయి. తమ కోర్కెల్ని తీర్చుకునేందుకు తాపత్రయ పడుతున్నారు. ఉన్నన్ని రోజులు సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నారు. అందులో భాగంగా కొత్త ఆనందాలను వెతుక్కుంటున్నారు. టూరిస్ట్ ప్రాంతాలను సందర్శించడం, స్నేహితులతో కలిసి పార్టీలు చేసుకోవడం, కల్చరల్ ప్రోగ్రామ్స్, విందులు, వినోదాలు ఏర్పాటు చేసుకోవడం వంటివి చేస్తున్నారు.

కుటుంబాలతో వెళ్లండి..



కరోనా తర్వాత ప్రజల ఆలోచనా విధానాల్లో చాలా మార్పు వచ్చింది. కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడిపేందుకు చాలా మంది ప్రాధాన్యం ఇస్తున్నారు. వారితో కలిసి విహారయాత్రలకు వెళ్లడం చేస్తున్నారు. మరికొందరు స్నేహితులతో పురుషులు, మహిళలు కలిసి బృందాలుగా ఏర్పడి వీకెండ్ పార్టీల పేరిట రిసార్ట్స్‌కి వెళ్తున్నారు. ఇలాంటి గ్రూపులతోనే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అనైతిక బంధాలకు దారితీస్తున్నాయి. వివాహ బంధాలను తెంచేస్తున్నాయి. ఈ తరహా సమస్యలతో కొందరు దంపతులు మా వద్దకు వస్తున్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపుతున్నాం.

– డాక్టర్ గర్రే శంకరరావు, సైకాలజిస్టు, విజయవాడ

ఆ వయసు వారే..

గ్రూపులుగా ఏర్పడి పార్టీలు ఏర్పాటు చేసుకునే వారిలో 30 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సువారే ఎక్కువగా ఉంటున్నారు. ఆ వయస్సులోనే అవధుల్లేని ఆనందం పొందాలనే కోర్కెలు ఎక్కువగా ఉంటాయని మానసిక నిపుణులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఆ వయస్సులో పిల్లల చదువులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండేవారని, కానీ నేడు పరిస్థితులు మారాయని, నిత్యం సంతోషంగా, ఆనందంగా గడిపేందుకే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని చెబుతున్నారు. వీకెండ్ వచ్చిందంటే చాలు.. ఏదో ఒక పార్టీకి ప్లాన్ చేసుకుంటూ జీవితాన్ని ఎంజాయ్ చేయాలనే ఆలోచనలు చేస్తున్నారు. చదువుకునే రోజుల్లో స్నేహితులు, కొత్త పరిచయాలతో మహిళలు, పురుషులతో కలిసి ఏర్పాటైన గ్రూపులతో ఒక్కోసారి మహిళలు చిక్కుల్లో పడుతున్నారు. స్నేహితుల మధ్య జరుగుతున్న రిసార్ట్ పార్టీలు అనైతిక సంబంధాలకు దారితీస్తున్నాయి. ఇది కుటుంబాల మధ్య వివాదాలకు కారణమవుతోంది. కొన్ని సందర్భాల్లో వివాహ బంధాలు తెగిపోతున్నాయి. ఏదైనా ఒక పరిమితి వరకూ చేస్తే మంచిదని, శృతి మించితే అది విశృంఖలతకు దారితీస్తుందని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.



ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న విజయబాబు, లక్ష్మీపార్వతి తదితరులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తొలి తెలుగు దివ్వె(తెలుగు మూలాల అధ్యయన సంఘం) సహకారంతో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు, సంస్కృత అకాడమీ ఏపీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడ భవానీ ద్వీపంలోని యాంఫీ థియేటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు, తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి హాజరయ్యారు. తొలుత తొలి తెలుగు శాసనకర్త ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడి చిత్రపటానికి నివాళులర్పించారు.

విగ్రహ ఏర్పాటుకు కృషి..

ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ తొలి తెలుగు శాసనకర్త గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ తొలి తెలుగు శాసనాల కేంద్రమైన వైఎస్సార్ కడప జిల్లాతోపాటు ఏపీలోని ప్రధాన నగరాల్లో తొలి తెలుగు శాసనకర్త కాంస్య విగ్రహాలను నెలకొల్పడానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే, ఏపీ ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, అంబేద్కర్ వర్సిటీ ప్రత్యేక అధికారి వెలగా జోషి, తొలి తెలుగు దివ్వె సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీఎల్ఎన్ రాజు, సంస్థ ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు, తొలి తెలుగు మూలాల అధ్యయన సంఘం అధ్యక్షురాలు పిల్లి లక్ష్మీతులసి పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా మిమిక్రీ కళాకారుడు సిల్వెస్టర్, మెజీషియన్ శ్రీనివాస్ ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే చారిత్రక పరిశోధకులు, రచయితలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా సన్మానం జరిగింది.



స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలు లెక్కిస్తున్న అధికారులు,సిబ్బంది.

రామలింగేశ్వరుని ఆదాయం రూ. 42.42 లక్షలు

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు వివిధ రూపాల్లో సమర్పించిన కానుకలు మంగళవారం ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.గంగాధరరావు వివరాలు తెలిపారు. శివరాత్రి మహోత్సవం సందర్భంగా స్వామివారికి భక్తులు గోత్రనామాలతో పరోక్ష అభిషేకం చేసుకున్నందుకు రూ. 1,94,532, స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకున్న భక్తుల ద్వారా రూ. 5,37,800, భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సప్తగిరి గ్రామీణ బ్యాంకు కౌంటర్ ద్వారా స్వామివారికి కట్నకానుకలు రూ. 6,12,464, విరాళాలు రూ. 3,66,791, దేవుడి ప్రభ వేలం ద్వారా రూ. 10.08 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఆలయంలో హుండీ లెక్కింపు ద్వారా రూ. 15,22,441, ఆస్ట్రేలియా డాలర్లు 10, కెనడా డాలర్లు 20, యూఎస్ డాలర్లు రెండు, ఫిలిప్పియన్ పేసో 100 చొప్పున వచ్చాయన్నారు. మొత్తం ఆదాయం రూ. 42,42,028 స్వామి వారికి భక్తుల ద్వారా వచ్చిందని తెలిపారు. హుండీ లెక్కింపులో దేవదాయ అధికారి పి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోధనా పద్ధతులు మారాలి

సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విఠల్‌రావు

లబ్బీపేట(విజయవాడతూర్పు): మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య విద్య బోధనలో ఆధునిక పద్ధతులను అనుసరించాలని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నత్తా శ్రీనివాస విఠల్‌రావు అన్నారు. నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో సిద్ధార్థ వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రివైజ్డ్ బేసిక్ కోర్స్ వర్క్‌షాపు మంగళవారం ప్రారంభమైంది. ఈ వర్క్‌షాపును ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ విఠల్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా, సిద్ధార్థ వైద్య కళాశాలలోని టీచింగ్ వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విఠల్‌రావు మాట్లాడుతూ వైద్యవిద్య బోధనలో మూస పద్ధతులకు స్వస్తిపలికి వేగంగా పరుగెడుతున్న నేటి కాలానికి అనుగుణంగా బోధనలు ఉండాలన్నారు. ఈ వర్క్‌షాపును ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షించగా, ఫిజియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రత్నమంజుల, అప్తమాలజీ ప్రొఫెసర్ డాక్టర్ విజయలక్ష్మి, ఈఎన్‌టీ హెచ్‌ఓడీ డాక్టర్ రవిబాబు పాల్గొన్నారు.



సమన్యాయానికి సలాం

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 60 శాతానికి పైగా శాసన మండలిలో స్థానం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ విజయవాడలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున మంగళవారం నగరంలోని పోలీసు కంట్రోల్ రూం వద్ద ఉన్న వైఎస్సార్ పార్కులో మహనేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పుష్పాభిషేకం, సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

క్రికెట్ సంబరం ప్రారంభం

- ఉత్సాహంగా మొదలైన ఎస్‌పీఎల్ రీజనల్ క్రికెట్ పోటీలు
- తొలి రోజు ఆరు జట్ల మధ్య రసవత్తర పోరు

SAKSHI | SAKSHI DIGITAL MEDIA GROUP | SPL SAKSHI PREMIER LEAGUE | APMDC | APMDC FOUNDATION

చేబ్రోలు: సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) రీజనల్ స్థాయి జూనియర్స్, సీనియర్ పురుషుల క్రికెట్ పోటీలు గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన మూడు మ్యాచ్‌లలో ఆరు జట్ల మధ్య పోరు రసవత్తరంగా సాగింది. మొదటిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు కూడా ఆలోచనలకు బ్రేక్ ఇవ్వకూడదని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. విజయాన్ని, ఓటమిని సరిసమానంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడపై మక్కువ పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. క్రీడాకారులతో పరిచయ కార్యక్రమాల అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లను గుంటూరు జిల్లా సాక్షి బ్రాంచ్ మేనేజర్ టి.గోపి పర్యవేక్షించారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ చాన్సలర్ నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్

నేటి మ్యాచ్‌లు

- జూనియర్స్ విభాగంలో ఏలూరు సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల వర్సస్ గుంటూరు కళ్లం హరనాథరెడ్డి కళాశాల
- రీజనల్ సీనియర్స్ ఫైనల్ మ్యాచ్ నెల్లూరు ఎన్‌బీకేఆర్ వర్సస్ ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల
- రీజనల్ జూనియర్స్ ఫైనల్ మ్యాచ్ మొదటి మ్యాచ్ విజేత వర్సస్ ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్ల మధ్య

మొదటి మ్యాచ్‌లో కళ్లం బోణి..



గెలుపొందిన కళ్లం హరనాథరెడ్డి కళాశాల (గుంటూరు) జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నందు

జూనియర్స్ విభాగంలో మొదటి మ్యాచ్ ఒంగోలు పేస్ డిప్లమో కాలేజీ, గుంటూరు కళ్లం హరనాథరెడ్డి కాలేజ్ జట్ల మధ్య జరిగింది. కళ్లం హరనాథరెడ్డి కళాశాల జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఒంగోలు పేస్ డిప్లమో కాలేజ్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. కళ్లం హరనాథరెడ్డి కాలేజ్ బౌలర్ అవినాష్ 2 వికెట్లతో రాణించారు. అనంతరం 71 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కళ్లం హరనాథరెడ్డి కాలేజ్ 9.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నందు ఎంపికయ్యారు. నందు బ్యాటింగ్‌లో 21 (3 ఫోర్లు, 1 సిక్స్) పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎంఎస్ బాలాజీ 2 వికెట్లతో సత్తా చాటారు.

ఉత్కంఠ పోరులో ఎన్ఆర్ఐ విజయకేతనం

ఎస్‌పీఎల్ జూనియర్స్ రీజనల్ రెండో మ్యాచ్‌లో ఉమ్మడి కృష్ణా ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజ్, నెల్లూరు వివేకానంద జూనియర్ కాలేజ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. మ్యాచ్ నువ్వా.. నేనా అన్నట్లు నడిచింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 61 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ ఇక్బాన్ సింగ్ 19 పరుగులు, ఎం.రూపేష్ 17 పరుగులతో రాణించారు. బౌలర్లలో ఎస్కే వారీషా రెండు వికెట్లు తీశారు. అనంతరం 62 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన వివేకానంద జూనియర్ కళాశాల జట్టు 9.5 ఓవర్లలో 50 పరుగులకు ఆలౌటై 11 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఎన్ఆర్ఐ బౌలర్ ఎస్కే జాఫర్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు.



జయకేతనం ఎగురవేసిన ఎన్నారై కళాశాల (విజయవాడ) జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జాషువా

సీఆర్‌రెడ్డి ఘన విజయం



గెలుపొందిన సీఆర్‌రెడ్డి కళాశాల (ఏలూరు) జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నిఖిల్

ఎస్‌పీఎల్ సీనియర్స్ రీజనల్ మొదటి మ్యాచ్‌లో ఏలూరులోని సీఆర్ రెడ్డి, ఒంగోలులోని పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. సీఆర్‌రెడ్డి బ్యాట్స్‌మెన్‌లలో వి.గగన్ కుమార్ 20 పరుగులు, కె.నాగవెంకట్ 20 పరుగులతో రాణించారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు బౌలర్లలో కె.సాయి కుమార్ 2 వికెట్లతో సత్తా చాటారు. అనంతరం 70 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పేస్ ఇంజినీరింగ్ కళాశాల జట్టు 8.5 ఓవర్లలో 27 పరుగులకు ఆలౌటై 43 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. సీఆర్‌రెడ్డి బౌలర్లలో ఎ.నిఖిల్ 4 వికెట్లతో రాణించి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తా



విజయవాడ స్పోర్ట్స్: జాతీయ 43వ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించి తొమ్మిది పతకాలను కైవసం చేసుకున్నారు. కె.గంగాధరరావు 85 ప్లస్ డిస్కస్‌త్రోలో గోల్డ్, హ్యామర్‌త్రో గోల్డ్, కె.మల్లిఖార్జునరావు 75ప్లస్ 5కే రన్‌లో గోల్డ్, 1500 మీటర్ల వాక్‌లో బ్రాంజ్, ఎ.వి.సుబ్బలక్ష్మి 75 ప్లస్ 800 మీటర్ల రన్‌లో సిల్వర్, సి.హెచ్.రామస్వామి 85ప్లస్ 800 మీటర్ల రన్‌లో బ్రాంజ్, హ్యామర్‌త్రోలో బ్రాంజ్, కె.రణధీర్ 55ప్లస్ 4x400 రిలేలో బ్రాంజ్, 4x100 రిలేలో సిల్వర్ మెడల్‌ను సాధించారు. జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను కృష్ణాజిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి.ప్రసాదరావు అభినందించారు.

తైక్వాండో రాష్ట్ర జట్టులో జిల్లా క్రీడాకారులకు స్థానం



విజయవాడ స్పోర్ట్స్: తైక్వాండో సీనియర్ స్త్రీ, పురుషుల జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర జట్టులో ఏడుగురు విజయవాడ క్రీడాకారులు చోటు దక్కించుకున్నారు. ఇటీవల కాకినాడలో జరిగిన పలు విభాగాల రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయవాడ క్రీడాకారులు వి.ప్రియ గోల్డ్, షేక్ చాన్‌బాషా సిల్వర్, ఎస్.రోహిత్ సిల్వర్, పి.దుర్గాప్రసాద్ గోల్డ్, డి.మహేష్ బ్రాంజ్, పి.విక్టర్‌ఆదిత్య సిల్వర్, పి.గౌరీశంకర్ గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు అనంతరం జరిగిన రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 24 నుంచి చెన్నైలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ ఎస్.ఎ.అజీజ్, తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎం.అంకమరావు అభినందించారు.

క్రైం కార్నర్

ఉరేసుకొని వ్యక్తి బలవన్మరణం

పెనమలూరు: ఉరేసుకొని వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల కేంద్రంలో మంగళ వారం చోటుచేసుకుంది. సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం... భుక్యా స్వామి (40) తాపీమేస్త్రీగా పని చేస్తుంటాడు. ఆయన కుమారుడు హేమంత్‌నాయక్ ఇబ్రహీంపట్నం మండలం కిలేశ్వ రంలోని మేనమామ ధరావత్ బాలాజీ వద్ద ఉండి ఇంటర్ చదివాడు. అయితే గత ఏడాది జరిగిన పరీ క్షల్లో ఫెయిల్ అయ్యాడు. దీంతో తండ్రి స్వామి కొడుకు భవిష్యత్తుపై అప్పటి నుంచి ఎంతో దిగులు చెందుతున్నాడు. కాగా మంగళవారం భార్య వర లక్ష్మి పచ్చళ్ల కంపెనీలో పనికి వెళ్లింది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో స్వామి చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుమారుడు ఇంటర్ ఫెయిల్ అయినందుకే మనస్తా పంతో తన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య వరలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

రైలు కింద పడి యువకుడు...

ఏలూరు టౌన్: గుర్తు తెలియని యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వీరవల్లి రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని యువకుడు రైలు కిం దపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు సుమారు 5.4 అడుగుల ఎత్తు, నలుపు రంగు జుట్టు, తెలుపురంగు ఛాయ కలిగి ఉన్నాడు. మృ తుడి ఒంటిపై కుంకుమ రంగు పొడవు చేతుల చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఏలూరు రైల్వే ఎస్‌ఐ డి.నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ బోధనా సుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివ రాలు తెలిసిన వారు ఫోన్ 94406 27572కు సంప్ర దించాలని కోరారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధం

- 26 నుంచి జనరల్ కోర్సులకు ప్రారంభం
- 210 కేంద్రాలు ఏర్పాటు
- రెండు జిల్లాల్లో హాజరుకానున్న 44,180 మంది విద్యార్థులు
- నాన్ జంబ్లింగ్ విధానంలోనే పరీక్షలు



ఇంటర్ విద్యార్థులు

పెడన: ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధమైం ది. ఈ నెల 26 నుంచి ఎంపీసీ, బైపీసీ విద్యార్థు లకు పరీక్షలు నిర్వహిస్తారు. ఒకేషన్ కోర్సుకు సం బంధించి ప్రాక్టికల్స్ ప్రారంభమై రెండు రోజులైం ది. విద్యార్థులు చదువుకున్న కళాశాలలోనే (నాన్ జబ్లింగ్)విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ కెమెరాలు ద్వారా పర్యవే క్షించడానికి ప్రత్యేక బృందాలను నియమించారు. ఇంటర్మీడియట్ ప్రాంతీయ తనిఖీ అధికారి కార్యా లయంలో సైతం కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంను పరిశీలించేలా సమ న్వయంతో అధికారులు ముందుకు అడుగులు వేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కంట్రోల్ రూంలోని సిబ్బంది అందుబాటులో ఉండనున్నారు. పరీక్షలు సంద ర్భంగా ఏమైనా సమస్యలుంటే కంట్రోల్ రూం నం బరులో రఘునాథ్ 7075136947కు కాల్ చేసి చెప్పవచ్చు.

రెండు జిల్లాల్లో పరిస్థితి ఇదీ...

ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో మొత్తం విద్యార్థులు 44,180 మంది ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఎన్టీ ఆర్ జిల్లాలో 112 పరీక్షా కేంద్రాల్లో 25,234 మంది పరీక్షలు రాయనున్నారు. వీరిలో ఎంపీసీ 20,145, బైపీసీ 5,089 మంది విద్యార్థులు హాజరుకాను న్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఒకేషనల్‌కు సంబం ధించి 16 పరీక్షా కేంద్రాల్లో మొదటి సంవత్సరం వారు 830, ద్వితీయ సంవత్సరం వారు 903 మంది ప్రాక్టికల్ పరీక్షలు రాస్తున్నారు. కృష్ణా జిల్లాలో 69 పరీక్షా కేంద్రాల్లో 15,904 మంది పరీక్షలు రాయను న్నారు. ఎంపీసీ 8,586, బైపీసీ 6,318 మంది హాజరు కానున్నారు. కృష్ణాలో ఒకేషనల్‌కు 15 కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రథమ సంవత్సరం వారు 661, ద్వితీయ సంవత్సరం వారు 648 మంది విద్యార్థు లున్నారు.

కార్పొరేట్ కళాశాలలకు చెక్ పెట్టేలా...

విద్యార్థులు చదువుకున్న కళాశాలల్లోనే ప్రాక్టికల్స్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో మాస్ కాపీ యింగ్ జరగకుండా ఇంటర్మీడియట్ అధికారులు పర్యవేక్షణ పెంచారు. నాన్ జంబ్లింగ్ విధానంలో పరీ క్షలు నిర్వహిస్తుండటం, ఎన్టీఆర్, కృష్ణా రెండు జిల్లాల్లోను 166 ప్రైవేటు కళాశాలలో కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఇలాంటి చోట్లతో పాటు ఇతర కేంద్రాల్లో గతంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిఘా పెంచారు. ఇంటర్మీడియట్ మార్కుల దృష్ట్యా కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ కళాశా లల నిర్వాహకులు ఇన్విజిలేటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో అధికా రులు మరింత అప్రమత్తమయ్యారు.

పటిష్ట చర్యలు చేపట్టాం



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహిం చడానికి అంతా సిద్ధం చేశాం. ఇప్పటికే ఒకేష నల్ వారికి జరుగుతు న్నాయి. ఈ నెల 26 నుంచి జనరల్ వారికి జరగనున్నాయి. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాం. పరీక్షా కేంద్రాల్లోని చీఫ్ సూపరిండెంట్లును అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశాం. సీసీ కెమెరాల నిఘా కూడా ఉంది.

– పెదపూడి రవికుమార్, ఆర్ఐవో, విజయవాడ

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఉయ్యూరు: మండలంలోని కలవపాములలోని దోసపాడు చానల్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామ శివారు దూబా మాలపల్లి బస్టాప్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం దోసపాడు చానల్‌లో లభ్యమైంది. స్థానికులు గుర్తించి రూరల్ పోలీ సులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. 45–50 మధ్య వయస్సు ఉంటుం దని తేల్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ టైరు పేలి వ్యక్తి మృతి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ట్రాక్టర్ టైరుకు గాలి నింపుతుండగా ప్రమాదవశాత్తూ పేలి వ్యక్తి మృతి చెందిన ఘటన భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గొల్లపూడి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. కైకలూరు గ్రామానికి చెందిన అన్వర్ (47) గొల్లపూడి అయ్యప్పస్వామి టెంపుల్ సమీపం లోని పంక్చర్ షాపులో ఆరు నెలలుగా పనిచేస్తున్నాడు. ట్రాక్టర్ టైర్‌కు గాలి నిం పుతుండగా ఒత్తిడి పెరిగి ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ఘటనలో అన్వర్ మెడ భాగంలో బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై అన్వర్ తన యుడు మహమ్మద్ హాఫీజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

APS RTC
టెండరు ప్రకటన
... https://www.apsrtc.ap.gov.in ...
సం. ES/122(05)/2023-P.D.41


సొసైటీ బాధితులకు రూ.1.10 కోట్లు మంజూరు



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న తన్నీరు, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

ఉంగుటూరు: ఆత్కూరు సొసైటీ బాధితులను ఆదుకునేందుకు మం జూరు చేసిన రూ.1.10 కోట్లు పత్రాన్ని ఆ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌తో కలసి సొసైటీ పాల కవర్గానికి అందజేశారు. ఆత్కూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం ఆవరణలో బాధితులు చేపడు తున్న రిలే దీక్షా శిబిరాన్ని మంగళ వారం సందర్శించారు. సొసైటీలో కార్యదర్శి శంకరరావు, క్యాషియర్ శివకుమారి ఖాతాదారుల సొమ్ము రూ.2.65 కోట్లు గోల్‌మాల్ చేసిన విషయం తెలిసిందే. తమ పిల్లల కోసం, వైద్యం కోసం డబ్బులు దాచు కున్న నిరు పేదలను కార్యదర్శి, క్యాషియర్‌లు నమ్మించి మోసం చేశారని బాధితులు ఎమ్మెల్యే, కేడీసీసీ చైర్మన్ వద్ద వాపోయారు. బాధితు లకు న్యాయం చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. బ్యాంకు అధికారులు విచారణ చేసి రూ.2.65 కోట్లు గోల్‌మాల్ జరిగినట్లు నిర్ధారించారు. ఎమ్మెల్యే చొరవతో, సీఎంవో కార్యాలయ ఆదే శాలతో ఆత్కూరు పీఏసీఎస్‌కు కేడీ సీసీ బ్యాంకు నుంచి రూ.1.10 కోట్లు రుణం మంజూరు చేశారు. మంజూరు పత్రాన్ని సొసైటీకి అందజేశారు. వారం రోజుల్లో బాధితుల బ్యాంకు ఖాతాల్లో 50 శాతం నగదు తొలి విడ తగా జమ చేయనున్నట్లు పేర్కొ న్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధం గా సొసైటీలో మోసపోయిన బాధితు లకు ప్రత్యేక రుణ నిధులు కేటాయిం చి ఆదుకోవడంతోనే సీఎం, ఎమ్మెల్యే, కేడీసీసీ చైర్మన్‌లు పేదల పక్షపాతులని బాధితులు, గ్రామ స్తులు అభినందించారు. ఎమ్మెల్యే వంశీమోహన్, తన్నీరు నాగేశ్వరరా వుకు కృతజ్ఞతలు తెలిపారు. గుడివాడ డీఆర్ విజయలక్ష్మి, సీఈవో శ్యామ్‌మనోహర్, డీజీఎం ప్రభాకర్, ఏజీఎం శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ అంజనీకుమారి, సర్పంచ్ ఏస్తే రమ్మ తదితరులున్నారు.

ముగిసిన ఎడ్ల పూటీ లాగుడు పోటీలు



పోటీలో తలపడుతున్న ప్రథమ బహుమతి సాధించిన ఎడ్ల జత

నందిగామ: మహా శివరాత్రిని పుర స్కరించుకొని మండల పరిధిలోని దాములూరు కూడలి సంగమే శ్వర స్వామి ఆలయం, గ్రామ రైతు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలు మంగళవారం రాత్రితో ముగిశాయి. రసవత్తరం గా జరిగిన ఈ పోటీలో చివరకు సీనియర్ విభాగంలో మొత్తం 10 జట్లు పోటీపడ్డాయి. కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథ పల్లి గ్రామానికి చెందిన ఉమా మహేశ్వరరావు, తోట్లవల్లూరు మండలం కళ్ళంవారిపాలెంకు చెందిన సాంబశివారెడ్డి ఎడ్ల జత 8 నిమిషాల వ్యవధిలో రెండు క్వింటాళ్ల బరువుతో 3304 అడు గుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. అదేవిధం గా బాపట్ల జిల్లా చెరుకుపల్లి మం డలంకు చెందిన మోహన నాగరాజు ఎడ్ల జత 2973 అడు గుల దూరాన్ని లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. బాపట్ల జిల్లా దర్వాజి కొత్తపాలెం కు చెందిన రుద్ర చౌదరి ఎడ్ల జత 2735 అడుగుల దూరాన్ని లాగి మూడవ స్థానాన్ని దక్కించుకు న్నాయి. కంకిపాడు కి చెందిన పసుపు నూరి తనుశ్రీ ఎడ్ల జత 2651 అడుగుల దూరాన్ని లాగే నాలుగవ స్థానాన్ని దక్కించుకు న్నాయి. గెలుపొందిన వారికి కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ బహుమతులు అందజే శారు. ఆలయ చైర్మన్ కనగాల వెం కటేశ్వరరావు, రైతు కమిటీ నాయ కులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ DIRECT FINAL YEAR (Discontinued) BA / B.Com / B.Sc/ BCA / BBA / Diploma/ B.Tech / M.Tech / MBA / MCA / M.A/ M.Sc.Cont:9948159688, 8688012330

REAL ESTATE

PLOT FOR SALE

■ VJA కంచికచర్ల, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. శ్రీగంధం మొక్కలతో ఇళ్ల ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- సంప్ర: 93906 65999

TO LET

■ 1200 sft commercial space for rent, 5 rooms wih attached bathrooms in reputated hospital suitable for medical startup office and hostel and godown purpose. Contact no: 9676085219

SERVICES

■ VJA, వన్‌టౌన్ మార్కెట్ టెంపుల్ నందు బఫే ప్లే ట్స్, టిఫిన్ ప్లేట్లు, ఖాళీ కవర్లు, సిల్వర్ కవర్స్, బిర్యానీ బాక్సులు, పెళ్ళిళ్ళకు, శుభకార్యములకు హోటల్స్‌కు ఆర్డర్‌పైనపై చేయబడును ✆97036 39975

BUSINESS OFFER

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9084974058

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

ఇతర వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థల లో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర : ✆ 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముత్తూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747

WANTED

■ Wanted Experienced Godwon Manager for a Reputated Company in Vijayawada. Salary: 15000/- to 18000/-. Contact: 7995833312

■ Wanted Medical Representatives & Manager's in Pharma Company at Vijayawada, bhavanipuram. Age. below 35yrs. Salary + incentives. 9849900832, 9393772612

■ డోర్-టు-డోర్ బిజినెస్ కార్డ్స్ పంచుటకు కావలె ను. రోజుకు రూ. 500/- & లేడీ టెలికాలర్స్ ఇంటి నుండి పనిచేయుటకు & ఇన్సూరెన్స్ ఏజెంట్స్ జీతం 10,000/- మార్కెటింగ్ కొరకు ✆ 90524 70111

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం: యనమలకుదురు, తాడిగడప రింగ్‌రోడ్లో, గంగూరులో 12గం॥ డ్యూటీ, మంచి జీతం + ఇన్సెంటివ్స్. వసతి ✆ 94925 68685

■ ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు విద్యారంగంలో అనుభవము గల లేడీ టెలికాలర్స్ కావలెను. MG రోడ్, లబ్బీపేట,VJA ✆ 87900 06408

■ ప్రముఖ ఆటోమొబైల్ షాపులో పనిచేయుటకు స్టాఫ్, మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. కైలాష్ ఆటోమొబైల్, నవరంగ్ థియేటర్ రోడ్డు, విజయవాడ సంప్ర ✆ 98482 94029

■ JSK Technologies Hiring Web DATA Analys's - 6 No's, Qul: BE / B.Tech / Any Degree (English Medium Only) Freshers Prefered. Sal: 14K permonth. Office Tmings 9am-8pm. ✆ 8522054578 Email: careers@jsktechnologies.in

■ అకౌంటెంట్స్-2 కావలెను. Exp: 1 Year / Freshers, Q: డిగ్రీ, Tally కనకదుర్గ ట్రేడర్స్, మహాత్మా గాంధీ హోల్‌సేల్స్ మార్కెట్ యార్డ్, గొల్లపూడి, VJA. ✆ 93988 28911

■ రిలయన్స్ సంస్థ నందు పనిచేయుటకు ITI ఎలక్ట్రీషియన్స్ A.C టెక్నీషియన్స్ కావలెను. Sal + PF + ESI కల దు. సంప్ర ✆ 99495 51172

■ విజయవాడ సిటీ, సింగ్‌నగర్ ఏరియాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్హత : 10th, డిగ్రీ చదివిన లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. డ్యూటీ 8, 12 గం. కలదు. ఆపైన ✆ 92464 00592

■ Wanted HR Admin Telecallers in VJA & Gosala. Qly: Degree, Sal: 10,000/- to 15,000/- + Incentives, Bonus. Office Timings: 9am-6pm. ✆ 98481 53444

■ దేవి జాబ్స్ సర్వీసెస్. మీ అర్హతలకు తగిన ఉద్యోగాలకై వెంటనే సంప్ర దించండి. పార్ట్ టైమ్ జాబ్స్ కలవు. సంప్ర : ✆ 93908 65252

■ ఈ జోన్ సెక్యూరిటీ సొల్యూషన్స్ సంస్థకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly : 10th to Degree, Age : 21 to 45 yrs, Duty : 8 గం॥, Salary : Rs. 10,000/- ESI, PF కలదు. ✆ 99484 37545

■ ప్రముఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లో కార్గో లోడర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను, జీతం: 22000/- ఆపైన, వ: 18-35, రూమ్+ భోజనం ఫ్రీ. ఫోన్ : 8886188884.

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ బందర్ రోడ్‌లోని ప్రముఖ మాల్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మార్కెటింగ్ కొరకు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. డ్యూటీ : 8 గం. (12 వేలు) 12 గం. (15 వేలు) ✆ 94912 98192, 98498 94578

■ మీ ఫ్రైజ్ మీకు ఆదాయం తెస్తుంది. Rs.1500/- Day Benefits : P/F జాబ్, సౌకర్యవంతమైన పని వేళలు, డైలీ / వీక్లీ ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్ 5 లక్షలు వరకు. ఫోన్: 040-48937671, 94413 26013

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ విజయవాడ, భవానీపురం, HPCL పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్‌టైమ్. వివరములకు: 7396006322

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q:5th- డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999

■ రేపల్లె హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం, జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640300074

■ విజయవాడలోని మెడ్‌ప్లస్ ఫార్మసీ కంపెనీ మెడికల్ షాప్ లో పనిచేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగిన) D/B/M ఫార్మసీ, మెడికల్ షాప్ లో అనుభవం కల పురుషులు మరియు గోడౌన్‌లో పనిచేయుడం కోసం పురుషులు కావలెను. (SSC-Degree) ఫోన్ : 9014114439, 7680005077.

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైమ్/ఒక గంట చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలె ను. వీక్లీ పేమెంట్స్. 7702473849

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవచ్చు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెప్కో బ్యాంక్

(భారత ప్రభుత్వ సంస్థ), విజయవాడ శాఖ
డోర్.నెం.29-13-3, మొదటి అంతస్తు, కాళేశ్వరరావు రోడ్డులో అనుపమ హోటల్ ఎదురుగా, గవర్నర్‌పేట, విజయవాడ-2. ఫోన్:0866-2438850

బంగారపు నగల వేలం ప్రకటన

ఈక్రింద తెలిపిన గోల్డ్‌లోన్ అకౌంట్ల కాలపరిమితి ముగిసినను ఖాతాదారులు సదరు బాకీ చెల్లించని కారణంగా క్రింది గోల్డ్‌లోన్ ఎకౌంట్లకు చెందిన బంగారు ఆభరణాలను బ్యాంక్ ఆవరణలో వేలం వేసి బ్యాంక్ వారు బాకీలను చెల్లు వేసుకొందురని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.వేలం తేది 14-03-2023(మంగళవారం) సమయం: మధ్యాహ్నం గం॥12:00 ని॥లకు. గమనిక: వేలంలో పాల్గొనదలచినవారు ఉదయం గం॥ 11:30 ని॥ల నుండి మధ్యాహ్నం గం॥ 12:00 ని॥ల సమయంలో రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) అక్షన్ డిపాజిట్ చేయవలెను మరియు పాన్‌కార్డుతో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు కాపీలను జమ చేయవలయును.అక్షన్ డిపాజిట్ కట్టినవారు వేలంలో ఆభరణాలు కొనుగోలు చేయని పక్షంలో సదరు డిపాజిట్ మొత్తం చెక్కు రూపంలో మాత్రమే చెల్లించబడునని గమనించగలరు. పాన్ కార్డ్ మరియు ఆధార్ కార్డు ఒక సెట్ జిరాక్స్ మరియు ఒరిజినల్ వెరిఫికేషన్ కొరకు. ఒక వేళ ఖాతాదారుడు మరణించిన యెడల ఈ వేలము నోటీసుకి అతని యొక్క రక్త సంబంధికులు చట్టపరంగా అతని తదనంతరం హక్కుదారులు, బాధ్యులు. ఒక వేళ ఈ వేలం నోటీసు ఖాతాదారుడు స్వీకరించని యెడల ఈ బంగారు వేలమునకు అతడే బాధ్యుడు. వేలమును గెలుపొందిన బిడ్డరు మిగిలిన మొత్తము చెల్లించి బంగారమును స్వాధీనపరుచుకోగలరు.

క్ర.సం	లోన్ నంబరు	బాకీదారుని పేరు మరియు చిరునామా	లోన్ మొత్తం
01	JL-76288	వేదాంతం రామ నాగ సురేష్, తండ్రి: రమణ మూర్తి, 1-4/7-46/2, విద్యాధరపురం, అండమని బ్రహ్మయ్య వీధి, పాత బి.యస్.యన్.ఎల్ ఆఫీస్ దగ్గర, విజయవాడ, ఏ.పి-520012.	రూ.22,000/-
02	JL-77491	నయని మల్లికార్జున ప్రసాద్, తండ్రి: మాణిక్యాల రావు, 29-5-15, గవర్నర్ పేట్, చెరుకుపల్లి వారి వీధి, విజయవాడ, ఏపి.	రూ.44,500/-
03	JL-77663	వేదాంతం రామ నాగ సురేష్, తండ్రి: రమణ మూర్తి, 1-4/7-46/2, విద్యాధరపురం, అండమని బ్రహ్మయ్య వీధి, పాత బి.యస్.యన్.ఎల్ ఆఫీస్ దగ్గర, విజయవాడ, ఏ.పి-520012.	రూ.17,000/-
04	JL-77865	కె. శ్రీనివాసరావు, తండ్రి: కె.సుదర్శన రావు, డి.నెం.30-5-6, దుర్గా అగ్రహారం, కోకా చలపతిరావు హాస్పిటల్ రోడ్, విజయ టాకీస్ దగ్గర, విజయవాడ, ఏపి-520002.	రూ.1,70,000/-
05	JL-77866	కె. శ్రీనివాసరావు, తండ్రి: కె.సుదర్శన రావు, డి.నెం.30-5-6, దుర్గా అగ్రహారం, కోకా చలపతిరావు హాస్పిటల్ రోడ్, విజయ టాకీస్ దగ్గర, విజయవాడ, ఏపి-520002.	రూ.1,45,000/-
06	JL-79059	రాయపురెడ్డి కృష్ణ ఉమా సత్యనారాయణ మూర్తి, తండ్రి: వీర వెంకట నాంచారయ్య, డి.నెం.32-35-38, క్రాంతి వైన్స్ ఎదురుగా, జమీందార్ వీధి, విజయవాడ, ఏపి-520004.	రూ.50,000/-
07	JL-81207	షేక్ చాన్ బాషా, తండ్రి: మహబూబ్ సుభానీ, 45-16-14, గుణదల, మాచవరం, కుమారి బజార్, విజయవాడ, ఏపి-520004.	రూ.1,05,000/-
08	JL-81621	రాయపురెడ్డి కృష్ణ ఉమా సత్యనారాయణ మూర్తి, తండ్రి: వీర వెంకట నాంచారయ్య, డి.నెం.32-35-38, క్రాంతి వైన్స్ ఎదురుగా, జమీందార్ వీధి, విజయవాడ, ఏపి-520004.	రూ.30,000/-
09	JL-82176	మాగంటి ప్రవీణ్ కుమార్, తండ్రి: రామకృష్ణ, 54-14/8-61ఏ, ఫ్లాట్ 22, 4వ లైన్, యస్.బి.ఐ గురునానక్ నగర్ దగ్గర, భారతీనగర్, విజయవాడ, ఏపి-520008.	రూ.1,85,000/-
10	JL-82761	కామారు దుర్గా ప్రసాద్, తండ్రి: కె.కృష్ణ, 24-29-223/8ఏ, దుర్గాపురం, గులాబీ తోట, విజయవాడ, ఏపి-520003.	రూ.48,000/-

వేలము ఎట్టి కారణము చూపకనే నిలిపివేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకువారికి సర్వహక్కులు కలవు.

తేది : 21-02-2023
స్థలం: విజయవాడ

సం/-
డిప్యూటి జనరల్ మేనేజర్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ సి. రవిశంకర్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 8008222340

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు రూల్ 8(6)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

వీరికి: (1) మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), I) సస్పెండ్ చేయబడిన డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు, డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మి నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. II) శ్రీ వి. నాగభూషణ్ రావు (రిజొల్యూషన్ ప్రొఫెషనల్), డి.నం. 1-115, ఆర్.ఎస్.నం. 239/5, 6బి, లక్ష్మి నగర్, మారంపల్లి గ్రామం, గున్నంపల్లి పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీ పాలేటి నాగేశ్వర రావు, తండ్రి శ్రీ పి.కృష్ణ మూర్తి, (3) శ్రీ పాలేటి కృష్ణ మూర్తి చౌదరి, తండ్రి శ్రీ పి.నాగేశ్వర రావు, (4) శ్రీమతి పాలేటి పద్మజ, భర్త శ్రీ పాలేటి నాగేశ్వర రావు, (5) శ్రీ పాలేటి కృష్ణ సింధూర, తండ్రి పి.నాగేశ్వర రావు, (క్ర.సం. 2 నుండి 5 వరకు చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి) R/o. ఫ్లాట్ నం. 504, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, ఖైరతాబాద్, హైదరాబాద్-500082, (6) శ్రీ చుక్కపల్లి శివ రామ పుల్లయ్య, తండ్రి శ్రీ సిహెచ్.రాఘవయ్య, (7) శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రామ పుల్లయ్య (క్ర.సం. 6 మరియు 7 చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి), R/o. డోర్ నం. 7-5-27, చదలవాడ, కృష్ణయ్య స్ట్రీట్, గంగానమ్మ స్ట్రీట్ దగ్గర, తెనాలి, గుంటూరు జిల్లా-522201 (ఆం.ప్ర.), (8) శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, (9) శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు (క్ర.సం. 8 మరియు 9 చిరునామాలు కలిపి దిగువ తెలియజేయబడినవి), R/o. ఫ్లాట్ నం. 410, గిరిశిఖర ఎన్‌క్లేవ్, హిల్‌టాప్ కాలనీ, ఎర్రమంజిల్, హైదరాబాద్-500082. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, ఛాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500 001, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ లాంఛనప్రాయంగా స్వాధీనతలోకి తీసుకోబడినవని అవి దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకునేందుకు 17.03.2023న "ఎక్కడ ఎలా ఉన్నవి", "అక్కడ ఆ విధంగానే" "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అదే స్థితిలో" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీ, రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల యొక్క సమాన చార్జ్, ఉమ్మడి, విడివిడిగా మరియు ఇండిపెండెంట్ చార్జ్ క్రింద తనఖాపెట్టిన సెక్యూరిటీల పైన లయబిలిటీలు/ బకాయి మొత్తాలు తెలియజేసే పట్టిక:

క్ర. సం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 3 కన్సార్షియం బ్యాంకుల మొత్తం బకాయిలు కలిపి 15.06.2022 నాటికి రూ. 91,94,52,059.68 (తొంభై ఒక్క కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + 16.06.2022 నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై వడ్డీ మరియు ఖర్చులు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి (రుణగ్రహీత / గ్యారంటార్లు, కంపెనీచే చెల్లించబడిన మొత్తం మరియు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత అస్తుల వేలం అమ్మకం ద్వారా ఏదైనా మొత్తం రాబట్టుకోబడితే ఆ మొత్తం తగ్గించి) రిజర్వు ధర, ఆస్తి వేలం తేది మరియు సమయం దిగువ తెలియజేయబడినవి :

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ

ఆస్తి నం. 1 (ఎ) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి : స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్‌బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో **304 చ.గజాలు** లేదా 254 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి యావత్తు. **సరిహద్దులు:** డాక్యుమెంట్ నం. 13253/2006 తేది 06.10.2006 ప్రకారం: **తూర్పు:** శ్రీమతి కె.లోహిత కృష్ణ ఆస్తి (30'-7"), **పశ్చిమం:** విజయవాడ నుండి నూజివీడు రోడ్డు (35'-0"), **దక్షిణం:** శ్రీ ధన్నపనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (96'-4"), **ఉత్తరం:** శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (79'-6")

ఆస్తి నం. 1 (బి) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీమతి కన్నెధార లోహిత కృష్ణ, తండ్రి స్వర్గీయ శ్రీ కె.రమేష్ బాబు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ విజయవాడ, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల RS No. 752/1 లో **302 చ.గజాలు** లేదా 252.5 చ.మీ. విస్తీర్ణం గల ACC కన్‌స్ట్రక్టెడ్ షెడ్‌తో సహా ఖాళీ భూమి యావత్తు. **సరిహద్దులు:** డాక్యుమెంట్ నం. 13254/2006 తేది 06.10.2006 ప్రకారం: **తూర్పు:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** శ్రీమతి కన్నెధార భారతి సుధ ఆస్తి (30'-7"), **దక్షిణం:** శ్రీ ధన్నపనేని సత్యనారాయణ మరియు ఇతరుల ఆస్తి (89'-6"), **ఉత్తరం:** శ్రీ కొమ్మారెడ్డి రామిరెడ్డి మరియు ఇతరుల ఆస్తి (89'-6") (ఆస్తి 1(ఎ) మరియు 1(బి) – ఉమ్మడి అమ్మకం).

రిజర్వు ధర: రూ. 88,00,000/-, బయానా: రూ. 8,80,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 2: విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: స్థిరాస్తి యజమాని: శ్రీ చుక్కపల్లి రఘునాథ్ బాబు, తండ్రి శ్రీ సిహెచ్.శివ రాము పుల్లయ్య, SRO పటమట, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా వద్ద నమోదైంది. కృష్ణా జిల్లా, విజయవాడ టౌన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ సమీపాన పటమట వద్ద గల **డోర్ నం. 59/A-21/4/5/2A2** కలిగిన **"శ్రీ వరుణ్ సాయి ఎన్‌క్లేవ్"గా** పిలువబడే, 547.55 చ.గజాలలో 54 చ.గజాల అవిభాజ్య, నిర్దిష్ట పరచని వాటాతోపాటు 1656 చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణం + 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 100 చ.అ.ల కామన్ ఏరియా కలిగి ఉన్న నివాస **ఫ్లాట్ నం. 101, 102 (3BHK)** యావత్తు. **డాక్యుమెంట్ నం. 8341/2012 తేది 30.11.2012** ప్రకారం: **అపార్ట్‌మెంట్ భూమి సరిహద్దులు: తూర్పు:** శ్రీ చనుమోలు కృష్ణమూర్తి మరియు ఇతరుల ఆస్తి, **పశ్చిమం:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** శ్రీమతి కంచర్ల విజయలక్ష్మి మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** శ్రీ కొమ్మినేని రాజేశ్వరి మరియు ఇతరుల ఆస్తి. **ఫ్లాట్ నం. 101, 102 (3BHK) కు సరిహద్దులు: తూర్పు:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ.

రిజర్వు ధర: రూ. 50,00,000/-, బయానా: రూ. 5,00,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

ఆస్తి నం. 3 : "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని : శ్రీ చుక్కపల్లి శివరామ పుల్లయ్య తండ్రి రాఘవయ్య, గుంటూరు జిల్లా, సబ్ రిజిస్ట్రార్, తెనాలి వద్ద నమోదు చేయబడింది. **గుంటూరు జిల్లా, తెనాలి, గంగానమ్మపేట, అంజనేయ నగర్,** 9వ వార్డు, 1వ బ్లాక్, టౌన్ సర్వే నం. 23-1 క్రింద ఉన్న అన్ని సంబంధిత అనుభోగ హక్కులతో పూరి గుడిసె మరియు "పశ్చిమం వైపు రోడ్డు"తో పాటు డోర్ నం. 7-5-1 (పాత), 7-5-26 మరియు 7-5-27 (కొత్త)తో 1264.60 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన భవనం మరియు 0.31 సెంట్లు లేదా **1500 చ.గ.ల** విస్తీర్ణం గల భూమి యావత్తు. **సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 1911/1975 తేది : 11.07.1975** ప్రకారం : **తూర్పు :** శ్రీ జొన్న తాతయ్యకు చెందిన ఇంటి స్థలం (88'.0"), **పశ్చిమం :** మున్సిపల్ రోడ్డు (88'.0"), **ఉత్తరం :** శ్రీ రంగినేని కామేశ్వరమ్మకు చెందిన స్థలం (135'.0"), **దక్షిణం :** శ్రీ జెట్టి సీతారామయ్యకు చెందిన స్థలం (136'.0"). **(గమనికను చూడండి).**

రిజర్వు ధర: రూ. 6,00,00,000/-, బయానా: రూ. 60,00,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 4 : గున్నంపల్లి గ్రామం, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. వద్ద గల భూమి. స్థిరాస్తి యజమాని : ఎస్ఆర్ఓ వద్ద నమోదై ఉండి మెసర్స్ శ్రీమతి పాలేటి పద్మజ భర్త శ్రీ పాలేటి నాగేశ్వరరావు. పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదు ఉండి, ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకాతిరుమల మండలం, గున్నంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల ఆర్.ఎస్.నం. 239/4ఎ లోని ఎ. 5.34 సెంట్లలోని ఎ. 1.92 సెంట్ల దక్షిణం వైపు, ఎ. 0.50 సెంట్లు (0.202 హెక్టార్లు) విస్తీర్ణం గల భూమి యావత్తు. **సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 69/2012, తేది : 04.01.2012** ప్రకారం : **తూర్పు :** శ్రీ గారపాటి సూర్యారావు మరియు ఇతరుల భూమి ఆర్.ఎస్.నం. 239/6ఎ, **దక్షిణం :** మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి ఆర్.ఎస్.నం. 239/4బి, **పశ్చిమం :** గారపాటి చంద్రారావు భూమి, **ఉత్తరం :** మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి ఆర్.ఎస్. నం. 239/4ఎ.

రిజర్వు ధర: రూ. 51,00,000/-, బయానా: రూ. 5,10,000/-, వేలం తేది: 17.03.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

బయానా చెల్లింపు మరియు బిడ్ దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం ఇండియన్ బ్యాంక్స్ అక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ **(https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)** వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు అమ్మకం యొక్క ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ **శ్రీ వి.ఎస్.వి. సత్యనారాయణ, మెసర్స్ రఘు అసోసియేట్స్,** హైదరాబాద్, **ఫోన్ : 8885552284, మొబైల్ : 9440836500** వారిని సంప్రదించవచ్చును మరియు **అధీకృత అధికారి, శ్రీ సి. రవిశంకర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, SAMB, సికింద్రాబాద్, మొబైల్ నం. 8008222340** వారిని కూడా సంప్రదించవచ్చును.

గమనిక : అపరిష్కృతంగా ఉన్న కేసుల స్థితి :

- S.A. No. 179 of 2021, పి. నాగేశ్వరరావు వర్సెస్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిఆర్‌టి-2, హైదరాబాద్ వద్ద అపరిష్కృతంగా ఉంది.
- ఆస్తి నం. 3లో **(అంజనేయ నగర్, గంగానమ్మపేట్, తెనాలి)** ఎస్ఆర్ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు SBI SAMB సికింద్రాబాద్ వారి మధ్య SA No 250/2021, DRT, విశాఖపట్నం వారు వేలం అమ్మకానికి అనుమతినిచ్చారు. భౌతిక స్వాధీనత లీజు కాల వ్యవధి పూర్తి అయిన తరువాత **11.10.2023** తేదీన ఇవ్వబడుతుంది. షెడ్యూలు ఆస్తి యొక్క స్వాధీనత నిర్మాణాత్మక డెలివరీ రూపంలో ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in, (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది : 21.02.2023, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): మొగల్రాజపురం విద్యుత్ సబ్‌స్టేషన్ నిమ్మతోట ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బీవీ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివాలయం వీధి, రావిచెట్టు సెంటర్, దాసరి లింగయ్య వీధి, ఇజ్జాడ అప్పలనాయుడు వీధి, ఆరో డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతం, బ్రహ్మానందరెడ్డి నగర్ కొండ ప్రాంతం, మెట్రో సెంటర్, రిలయన్స్ సెంటర్, రామనాథం వీధి, కృష్ణారావు వీధి, కడియాల వారి వీధిల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

ఆటోనగర్(విజయవాడతూర్పు): రామలింగేశ్వరనగర్ సమీపంలోని స్క్రూబ్రిడ్జి సెక్షన్, 11కేవీ పోలీస్ కాలనీ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సత్యనారాయణనగర్, పోలీస్ కాలనీ, హెడ్ పోస్ట్ కార్యాలయం, ఎస్‌బీఐ బాలాజీనగర్, ఉదయగిరి గంగయ్యరోడ్డు, కోరవారి వీధి, కొత్త ఆంజనేయస్వామి గుడి, జీఎల్‌రావు ఫ్లాట్స్‌తో పాటు మహిత పబ్లిక్ స్కూలు, బాలాజీనగర్‌లో విద్యుత్ ఉండని అధికారులు తెలిపారు.

రింగ్‌రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు న్యూ పీఅండ్‌టీ కాలనీ, ఎస్‌బీహెచ్ కాలనీ, టీచర్స్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, విద్యుత్ కాలనీ, వాసవీ నగర్, ఫన్‌టైమ్స్ రోడ్డు, మారుతీ కో–ఆపరేటివ్ కాలనీ, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ కాలనీ, కమర్షియల్ ట్యాక్స్ కాలనీ, ఎన్.ఎస్.ఆర్.నగర్‌ల్లో విద్యుత్ సరఫరా ఉండదని గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హరిబాబు తెలిపారు.

నైపుణ్యం పెంచుకునేలా విద్యాబోధన



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): వృత్తి విద్యను అభ్యసించే వారిలో నైపుణ్యాలు పెంచేలా రిసోర్స్‌పర్సన్స్ విద్యాబోధన చేయాలని ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ రీజనల్ డైరెక్టర్ వి.హిమబిందు చెప్పారు. స్థానిక రావిచెట్టు సెంటర్‌లోని జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రైనింగ్ సెంటర్లల్లో రిసోర్స్ పర్సన్స్ కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మంగళవారం సంస్థ ఆవరణలో జరిగింది. ఆమె మాట్లాడుతూ నేడు మారుతున్న అవసరాల దృష్ట్యా వృత్తి విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన సాగాలని చెప్పారు. జనశిక్షణ సంస్థాన్ చైర్‌పర్సన్ విద్యాకన్నా, సంస్థ డైరెక్టర్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

3 కాసుల బంగారం, రూ.10 వేల నగదు అపహరణ

ఆటోనగర్(విజయవాడతూర్పు): స్థానిక 16వ డివిజన్ పరిధిలోని 10 ఎంజీడీ వాటర్ ప్లాంట్ రోడ్డులో మంగళవారం తెల్లవారుజామున ఒక ఇంట్లో చోరీ జరిగింది. శిలంకుర్తి సుబ్రహ్మణ్యం ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి మూడు కాసుల బంగారు వస్తువులు, రూ 10 వేల నగదు, రెండు వెండి వస్తువులను అపహరించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికుడు సుబ్రహ్మణ్యం రెండు నెలలుగా రాత్రి పూట తన కూతురు బాలిశెట్టి కోమలి ఇంటి వద్దకు వెళుతున్నాడు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి కూతురు ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు వచ్చి చూడగా.. ఇంటి ప్రధాన ద్వారం గడి పగలగొట్టి కనిపించింది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని వస్తువులు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. బీరువాలో ఉన్న బంగారు వస్తువులు (3 కాసులు) కనపడలేదు. వెండివస్తువులతో పాటు రూ.10 వేల నగదును అపహరించారు. ఆయన పటమట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికులు, కుటుంబసభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాగ్‌స్క్వాడ్ వచ్చి పరిశీలించింది. సుబ్రహ్మణ్యం ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల చెంతనే వైద్యసేవలు

- ఏపీఐఐసీ కాలనీలోని వైఎస్సార్ పట్టణ ఆరోగ్యకేంద్రం
- మూడు డివిజన్ల వాసులకు అందుబాటులో..
- నిత్యం 50 మందికిపైగా ఓపీ
- 63 రకాల పరీక్షలు ఇక్కడే



ఏపీఐఐసీ కాలనీలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం

ఆటోనగర్(విజయవాడతూర్పు): చెంతనే వైద్యసేవలు అందుతుండటతో మూడు డివిజన్ల వాసులకు ఏపీఐఐసీ కాలనీలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వరంగా మారింది. ఈ వైద్యశాలను గతేడాది సెప్టెంబరులో ప్రారంభించారు. ఆరంభం నుంచి రోగులు ఇక్కడకు వైద్యసేవలు బాగానే పొందుతున్నారు. నిత్యం 50 మందికిపైగా ఓపీ సేవలు అందుతున్నాయి. ఇక్కడ సుమారు 63 రకాల రక్త పరీక్షలు చేస్తుండటంతో మూడు డివిజన్ల వాసులు ఇక్కడకు రావడానికి మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా సుమారు 172 రకాల మందులు పైగా ఇక్కడ అందుతున్నాయి. ఇక్కడ డాక్టర్‌తోపాటు స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్ట్, అటెండర్‌తో కలిపి మొత్తం ఆరుగురు ఉన్నారు. వీఎంసీ పరిధిలోని 3,4,11 డివిజన్ల ప్రజలు ఈ వైద్యశాలలో అన్ని రకాల సేవలు పొందుతున్నారు. ప్రధానం బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులు15 రోజులకు ఒక సారి వచ్చి రక్తపరీక్షలు చేయించుకుంటున్నారు. రెండు వారాలకు మందులు తీసుకెళుతున్నారు. గర్భిణులకు కూడా పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరీక్షలు

షుగర్, బీపీ, కిడ్నీ, లివర్ ఫంక్షన్, కొలెస్ట్రాల్, జ్వరాలు, మలేరియా, డెంగ్యూతో పాటు ఇతర ఇన్‌ఫెక్షన్ల సంబంధించి రక్త పరీక్షలు చేస్తున్నారు. గర్భిణులకు వైరల్ మార్కర్స్ పరీక్షలతో పాటు హెచ్‌పీ, గ్రూపు, హెచ్ఐవీ, హెపటైటిస్ బీ పరీక్షలు చేయిస్తున్నారు. వీటిని బయట చేయించుకోవాలంటే సుమారు రూ.2 వేల నుంచి 2500 ఖర్చు చేయాల్సి వస్తుంది. విలువైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మిషన్లపై పరీక్షలు చేస్తున్నారు. ఇవి ఉచితంగా పేదలకు అందుబాటులో ఉన్నాయి.


నర్సులకు సూచనలు ఇస్తున్న డాక్టర్


వైద్యశాలకు వచ్చిన రోగులు

ఓపీ పెరిగింది..

వైద్యశాల ప్రారంభంలో చాలా తక్కువ మంది రోగులు వచ్చేవారు. రాను రాను నాలుగు నెలల నుంచి రోజుకు 50కి పైగా రోగులు వస్తున్నారు. మందులు ఉన్నాయి. అన్ని రకాల రక్తపరీక్షలు చేస్తున్నాం.

– కార్తీక్, ఆరోగ్యకేంద్రం డాక్టర్

అదనపు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ప్రొఫెసర్ జయశంకరప్రసాద్



సర్టిఫికెట్స్ అందిస్తున్న జయశంకర ప్రసాద్, ప్రిన్సిపాల్ అనురాధ

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు చదువుతోపాటు అదనపు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రొఫెసర్ జయశంకరప్రసాద్ చెప్పారు. నలంద డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. విద్యార్థులకు అజూర్ ఫండమెంటల్, జావా, పైథాన్, సెక్యూరిటీ ఫండమెంటల్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ ముగించి, రాత పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్స్ అందజేశారు. ముఖ్యఅతిథిగా కృష్ణా విశ్వ విద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ సీహెచ్ జయశంకర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఈ కోర్సులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ 53 మంది బీఎస్సీ విద్యార్థులు మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ కోర్సులో శిక్షణ పొందగా సర్టిఫికెట్స్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.చంద్రగిరి పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకోవాలి

కృష్ణలంక(విజయవాడతూర్పు): మాతృభాషను కాపాడుకోవాల్సిన అవసరముందని సాహితీ వేత్త, తెలుగు భాషా పండితులు గుమ్మా సాంబశివరావు అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో కేంద్రం ఆధ్వర్యాన మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష కోసం తన జీవితాన్ని అర్పించిన గిడుగు రామమూర్తి పండితులు, వాడుక భాషను ప్రజలకు అలవాటు చేసిన గురజాడ అప్పారావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలుగులో ఉన్నన్ని చమత్కారాలు ఏ భాషలో లేవని, అలాంటి భాష కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావులను స్ఫూర్తిగా తీసుకుని మాతృభాషను కాపాడుకోవాలని సూచించారు. రచయితల సంఘం ఉపాధ్యక్షురాలు సత్యవతి మాట్లాడుతూ తెలుగు భాషకు ఏదో ఒకటి చేయాలని తపన పడే వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎం.బి. విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ పి.మధు, కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఇన్‌చార్జి తులసీరావు పాల్గొన్నారు.


రామమూర్తి, అప్పారావు చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సాంబశివరావు తదితరులు

గుణదల(విజయవాడ తూర్పు): మాతృ భాషను ప్రేమించిన వారే మానవతా విలువలతో వ్యవహరిస్తారని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపాల్ రెవ. డాక్టర్ జి.ఎ.పి.కిషోర్ అన్నారు. కళాశాల ఆడిటోరియంలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరిగింది. కిషోర్ మాట్లాడుతూ భావాలను వ్యక్తపర్చేందుకు భాష ప్రధాన సాధనంగా ఉంటుందన్నారు. అనంతరం స్టెల్లా కాలేజీ విశ్రాంత అధ్యాపకురాలు డాక్టర్ జి.రెజీనాను సన్మానించారు.కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఆర్.రవీంద్రదాస్ పాల్గొన్నారు.


అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవలో రెజీనాను సన్మానిస్తున్న దృశ్యం

విజయవాడ కల్చరల్: మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యాన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాతృభాషలో ముచ్చటగా మూడు నిమిషాలు అంశంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల విద్యార్థులు మాతృభాషలో పలు అంశాలపై తెలుగులో ఒక ఆంగ్లపదం రాకుండా ప్రసంగించడం ఆసక్తిని కలిగించింది. కళాశాల ప్రిన్సిపాల్ మాతృభాష ఆవశ్యకతపై ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగం ఆచార్యులు డాక్టర్ శివకుమార్, తెలుగు శాఖ సహాయక ఆచార్యులు రుద్రపాక జితేంద్రకుమార్, డాక్టర్ నీరజ పాల్గొన్నారు.

అనువ్రత్ సందేశం ఆచరణీయం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సమాజంలో శాంతిస్థాపనకు విలువల పరిరక్షణకు అనువ్రత్ సందేశం ఆచరణీయమని ఆదాయపన్నుల శాఖ విజయవాడ డివిజన్ వార్డు–2 అధికారి కమలేష్‌కుమార్‌శర్మ అన్నారు. అనువ్రత్ సమితి విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో ఆ సంస్థ 75వ సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని గాంధీజీ మహిళా కళాశాల నుంచి జైన్ దేవాలయం వరకూ ర్యాలీని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనువ్రత్ సందేశాలైన నైతిక విలువలు, వ్యసన విముక్తి, సమాజంపై ప్రేమ, పరస్పరం గౌరవించుకోవడం అంశాలు సమాజంలో శాంతిని స్థాపిస్తాయన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి

రామవరప్పాడు: గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కరెన్సీనగర్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి పాటు పడుతున్న కుంభా రవిబాబును ఎంఎల్‌సీ అభ్యర్థిగా జగన్ ప్రతిపాదించడంపై గిరిజన జాతి హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తానని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారని, దాన్ని నిలబెట్టుకుంటూ పదవి ఇవ్వడం గిరిజనుల అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల రామచంద్రయ్య, ట్రైకార్ డైరెక్టర్ మద్దెల రామకృష్ణ, గిరిజన సంఘ నాయకులు నాగేంద్ర నాయక్, కుంభ ఉదయ్ కుమార్, తోకల చిన వీరోజి, కుంభ గోపి తదితరులు పాల్గొన్నారు.

శ్యామలాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): దావు బుచ్చయ్యకాలనీలోని శ్రీ శ్యామలాంబదేవి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు చేశారు. సాయంత్రం భక్తబృందం ఆధ్వర్యాన భజన జరిగింది. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త చింతపల్లి కనకారావు పర్యవేక్షించారు.





నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వీడ్కోలు సభ జరిగింది. సభలో పాల్గొన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజ, బెల్లం దుర్గ, గ్రంథాలయ పరిషత్ జిల్లా చైర్మన్ జమలపూర్ణమ్మ కలిశారు. సీఎంకు మొక్కను బహూకరించారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

జగనన్న విద్యాదీవెనతో మేలు

'గడప గడప'లో లబ్ధిదారుల సంతోషం

కృష్ణలంక(విజయవాడతూర్పు): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న జగనన్న విద్యాదీవెనతో పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోందని మసీదు రోడ్డుకు చెందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. 21వ డివిజన్ 107 వార్డు సచివాలయం పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. పోలీస్ రామయ్య వీధి, ఓర్సు వెంకటయ్య వీధి, బీచ్‌రోడ్డు, లాల్‌బహదూర్ శాస్త్రీ వీధి, పెద్దివారి వీధి, మస్జీద్ రోడ్డు ప్రాంత్రాల్లో 500 గడపలను వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్, స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారితో కలిసి సందర్శించారు. సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందజేశారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం బీసీలకు 11 ఎమ్మెల్సీ సీట్లు కేటాయించిన సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పుష్ప, పాలాభిషేకం చేశారు. 21, 22డివిజన్ల కార్పొరేటర్లు పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు మూలం రెడ్డి సుబ్బారెడ్డి, టి.పి.రెడ్డి, మేడా రమేష్, గోగు గౌరీ, పుప్పాల రాజా తదితరులు పాల్గొన్నారు.


గడప గడపకు మన ప్రభుత్వం ప్రారంభించి 150 రోజుల పూర్తైన సందర్భంగా కృష్ణలంకలో కేక్ కోస్తున్న అవినాష్, డిప్యూటీ మేయర్ దుర్గ

పైలాన్ ఆవిష్కరణ

నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమై 150 రోజులు పూర్తైన సందర్భంగా 21వ డివిజన్‌లోని హైస్కూల్ రోడ్డులో పైలాన్‌ను మంగళవారం దేవినేని అవినాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అవినాష్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, ఇతర నేతలు పాల్గొన్నారు.

నిరుపేదలకు తోపుడుబండ్లు పంపిణీ

కృష్ణలంక(విజయవాడతూర్పు): నిరుపేదలకు సహకరించడానికే దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. మంగళవారం ఆయన కృష్ణలంక 21వ డివిజన్‌కు చెందిన 8 నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి నిమిత్తం 8 బండ్లు అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ చిరువ్యాపారాలు చేసుకుంటున్న తాము అద్దె బండ్లతో ఇబ్బందులు పడుతున్నామని, వారికి సాయం చేయాలని డివిజన్ నాయకులను కోరారని తెలిపారు. దీనిపై స్పందించి ట్రస్ట్ ద్వారా రూ.1.70 లక్షలు విలువ చేసే 3 ఇస్త్రీ బండ్లు, 4 తోపుడు బండ్లు, 1 టిఫిన్ బండిని పంపిణీ చేసినట్లు తెలిపారు.


బండ్లను అందజేస్తున్న దేవినేని అవినాష్

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 21, 22 డివిజన్ల కార్పొరేటర్లు పుప్పాల కుమారి, తాటిపర్తి కొండిరెడ్డి, శివాలయం చైర్మన్ మూలంరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక కేంద్రంగా అంబేడ్కర్ స్మృతివనం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఆనంద ప్రకాష్, కాలే పుల్లారావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రపంచ పర్యాటక కేంద్రంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దడం అభినందనీయమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఆనంద ప్రకాష్, కాలే పుల్లారావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతి వనం పనులను మంగళవారం సాంఘిక సంక్షేమ అధికారులతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రూ.268 కోట్ల నిధులతో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా దేశంలోనే అత్యంత భారీ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఇప్పటికే పెడస్టల్ పనులు పూర్తయ్యాయని, కన్వెన్షన్ పనులకు సంబంధించి బేస్మెంట్, ఫ్లోరింగ్ పనులు పూర్తిచేశారన్నారు. ఏప్రిల్ 14వ తేదీ బీ ఆర్ అంబేడ్కర్ జయంతి రోజున సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారని ఆయన తెలిపారు. విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు సీఎం వైఎస్ జగన్, మంత్రి మేరుగ నాగార్జునకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విజయభారతి, దళిత నాయకులు బూదల శ్రీను, నలకుర్తి రమేష్, కాలే వెంకటరమణరావు, లేళ్లపూడి లాజర్ తదితరులు ఉన్నారు.


స్మృతివనం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యులు ఆనంద ప్రకాష్, పుల్లారావు



విద్యుత్ సమస్యల పరిష్కారానికి సదస్సు


సమావేశంలో విద్యుత్ అధికారులు

గుణదల(విజయవాడ తూర్పు): విద్యుత్ వినియోగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరంగా ఉంటున్నాయని రిటైర్డ్ జడ్జి, సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎస్.ఇమ్మానియేల్ అన్నారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు జరిగింది. ఇమ్మానియేల్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు చేరువ చేయాలని సూచించారు. విద్యుత్ వినియోగంలో ఎదురయ్యే సమస్యలను అధికారులకు తెలియపర్చాలని సూచించారు. విద్యుత్ ఎస్ఈ మురళీమోహన్, ఏఈలు దుర్గాప్రసాద్, రామదాసు, హరిబాబు పాల్గొన్నారు.

క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలతో మానసిక ఒత్తిడి దూరం

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఒత్తిడి దూరమవుతుందని రవీంద్రభారతి విద్యా సంస్థల చైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ అన్నారు. విజయవాడ రూరల్ గొల్లపూడిలోని విజయవాడ రవీంద్రభారతి పాఠశాలలో నిర్వహించిన స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

ఏపీ బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు బేబీరాణి


ఎమ్మెల్సీ అభ్యర్థి ఏసురత్నంను సన్మానిస్తున్న వేముల బేబీరాణి

పటమట(విజయవాడతూర్పు): పాదయాత్రలో ఇచ్చిన విధంగా బీసీలకు తమ ప్రభుత్వంలో అగ్రస్థానం కల్పిస్తామని సీఎం జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, దాన్ని నిలబెట్టుకుని బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారని ఏపీ బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు, సూర్యవంశ వడియరాజుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అడ్వకేట్ వేముల బేబీరాణి అన్నారు. ఆమె మంగళవారం ఎమ్మెల్యేకోటా నుంచి ఎంపిక చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏసురత్నంను పటమటలో కలిసి సన్మానించారు. ఆమె మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా బీసీలకు 11 ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించి బీసీల బాంధవుడిగా నిరూపించుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో వైఎస్సార్ సీపీకి పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

రిటైల్ అస్సెట్స్ సెంట్రల్ ప్రోసెసింగ్ సెంటర్-1, కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టిఆర్ జిల్లా.

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.10-03-2023

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (2002 చట్టంలోని 54) మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ సైట్ https://www.mstcecommerce.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ అక్కురపాక భాస్కరాచారి, తండ్రి: ఎ. చంద్రయ్య ఆచారి, డోర్ నెం.24-28/2-33, నరసింహారావు వీధి, దుర్గాపురం, విజయవాడ, కృష్ణా జిల్లా. హెచ్‌యల్ అకౌంట్ నెంబర్లు: 37736749018, 37736520044, 39467147354

బకాయి మొత్తం: ది.11-10-2022 నాటికి రూ.29,21,442/- మరియు తదుపరి చెల్లించవలసిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలతో సహా.

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ అక్కురపాక భాస్కరాచారి, తండ్రి: ఎ. చంద్రయ్య ఆచారి

స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, విజయవాడ టౌను, గుణదల, కార్మెల్ నగర్, సమీప డోర్ నెం.49-4-20/1, డి.నెం.161/3, ప్లాట్ నెం.16, మేఘన రెసిడెన్సి, 4వ అంతస్థు, ఫ్లాట్ నెం.503, ప్లింత్ ఏరియా 1225 చ॥అడుగులు, కామన్ ఏరియా 140 చ॥అడుగులు, పార్కింగ్ ఏరియా 100 చ॥అడుగులుతోపాటు మొత్తం విస్తీర్ణం 1032.5 చ॥గ॥లలోని అవిభాజ్యపు, అనిర్దిష్టపు భాగము 57 చ॥గ॥లు శ్రీ అక్కురపాక భాస్కరాచారి, తండ్రి: చంద్రయ్య ఆచారి గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.5317/2012, తేది:17-10-2012, విజయవాడ తూర్పు డిఆర్‌ఓ, విజయవాడ, కృష్ణా జిల్లా. **భవనము హద్దులు:** తూర్పు: 40 అడుగుల రోడ్డు, దక్షిణం: భీమిశెట్టి కోటయ్య గారికి చెందిన ఆస్తి, పడమర: బండి సుబ్బారావు గారికి చెందిన భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.17లోని స్థలం. **ఫ్లాట్ హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.502, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర: రూ.32,22,000/- ధరావత్తు: రూ. 3,22,200/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 10-03-2023 మ॥2.00 గం॥ నుండి మ॥ 3.00 గం॥ వరకు

సొమ్మును సమర్పించుటకు A/c No:30733231487, IFSC Code: SBIN0011098, Name of the Bank, SBI, SARC, (RACPC-1, Vijayawada, Krishna District) వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.mstcecommerce.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.

తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ యంయస్‌టిసి లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: 033-22901004 వారి వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆస్తుల వివరాలు అక్కుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.6302629944, (యస్‌పిఎ మేనేజర్) మొబైల్:9491740146, ఇ-మెయిల్ ఐడి: sbi.05252@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: DRS Associates, మొబైల్ నెం:9014758586 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం : విజయవాడ
తేది : 21-02-2023

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

సీఐపై దాడి కేసులో 10 మంది

టీడీపీ నేతలకు రిమాండ్

గన్నవరం/నాగాయలంక (అవనిగడ్డ)/కోనేరుసెంటర్/పటమట/లబ్బీపేట(విజయవాడతూర్పు): కృష్ణాజిల్లా గన్నవరంలో విధి నిర్వహణలో ఉన్న సీఐ పి.కనకారావును కులం పేరుతో దూషిస్తూ, రాళ్లతో కొట్టి గాయపరిచిన కేసులో టీడీపీ నేతలకు కోర్టు రిమాండ్ విధించింది. వీరిలో టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిని ప్రభుత్వాస్పత్రికి, పదిమందిని గన్నవరం సబ్‌జైలుకు తరలించారు. గన్నవరంలో సోమవారం టీడీపీ నేతలు సృష్టించిన ఘర్షణకు సంబంధించి పోలీసులు మొత్తం నాలుగు కేసులు నమోదు చేశారు. వీటిలో మూడు టీడీపీ నేతలు, కార్యకర్తలపై.. ఒకటి ఎమ్మెల్యే అనుచరులపై నమోదైంది. పట్టాభి తనను కులం పేరుతో దూషించడమేగాక ఆయనతోపాటు దొంతు చిన్నా, జాస్తి వెంకటేశ్వరరావు మరో ఎనిమిదిమంది తనను రాళ్లతో కొట్టి తీవ్రంగా గాయపర్చడంతోపాటు చంపేవిధంగా అనుచరులను ప్రేరేపించారని సీఐ కనకారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభి తదితరులపై అట్రాసిటీ సహా పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న తమను నెట్టేసినట్లు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కుండేటి రఘుబాబు, మేకల కోటేశ్వరరావు, కొలుసు వరప్రసాద్ తదితరులపై ఎస్‌ఐ రమేష్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై మరో కేసు నమోదైంది. టీడీపీ నేతలు పట్టాభి, మూల్పూరి కళ్యాణి, కోనేరు సందీప్, గూడవల్లి నరసయ్య, జాస్తి వెంకటేశ్వరరావు తనను కులం పేరుతో దూషించినట్లు గొన్నూరు సీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరులు యతేంద్రరామకృష్ణ, మోహన్‌రంగా తదితరులు తమ ఇంటికి వచ్చి బెదిరించినట్లు టీడీపీ నేత దొంతు చిన్నా భార్య రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

సీఐపై దాడికేసులో..

సీఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. టీడీపీ నేతలు పట్టాభి, చిన్నా, వీరంకి గురుమూర్తి, లావు వంశీకృష్ణ, జాస్తి ఆదిశేషు, లావు వంశీకృష్ణ, చల్లగుళ్ల సందీప్, గురివిందగుంట దేవేందర్, ముప్పరాజు కార్తీక్, గుజ్జర్లపూడి బాబూరావు, కంచర్ల సూర్యప్రకాష్‌లను అరెస్ట్‌చేసి మంగళవారం స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. పట్టాభి తనను పోలీసులు కొట్టినట్లు ఆరోపించడంతో ఆయనకు విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యచికిత్స చేసిన తర్వాత రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరుపరచాలని జడ్జి బి.శిరీష పోలీసులను ఆదేశించారు. మిగిలిన పదిమందికి రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు పట్టాభిని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి, మిగిలినవారిని గన్నవరం సబ్‌జైలుకు తరలించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీఐ కనకారావును పరామర్శిస్తున్న కృష్ణా జిల్లా పోలీసుల సంక్షేమ సంఘం నాయకులు

పోలీసులపై టీడీపీ నాయకుల దౌర్జన్యం

గన్నవరం ఘటనకు సంబంధించి మచిలీపట్నం, నాగాయలంకల్లో సోమవారం అర్ధరాత్రి టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగి, పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. గన్నవరం నుంచి తొమ్మిదిమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు మచిలీపట్నంలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి తరలించారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో గన్నవరం టీడీపీకి చెందిన ఒక న్యాయవాది తొమ్మిదిమంది అనుచరులతో అక్కడికి వెళ్లి భద్రత విధుల్లో ఉన్న సిబ్బందిపై దౌర్జన్యం చేసి పోలీసులు నిర్బంధించిన తొమ్మిదిమంది నాయకులు, కార్యకర్తలను కారుల్లో తప్పించారు. ఈ సమాచారం అందుకున్న ఎస్పీ జాషువ వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది జీపీఎస్ ద్వారా తప్పించుకున్న వారిని వెంబడించి నిమిషాల వ్యవధిలో న్యాయవాదితో సహా అందరినీ పట్టుకుని బందరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ వాణి ఫిర్యాదు మేరకు మొత్తం 19 మందిపై కేసు నమోదు చేశారు. గన్నవరం ఘటనకు సంబంధించి పోలీసులు అదుపులోకి తీసుకున్న మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను సోమవారం అర్ధరాత్రి నాగాయలంక పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆయన అనుచరులు, స్థానిక టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆందోళన చేశారు. బోడెని చూసేందుకు అనుమతించాలంటూ సీఐ శ్రీనివాస్‌తో వాగ్వాదానికి దిగారు. టీడీపీ మహిళా నేత తలశిల స్వర్ణలత, కొందరు తెలుగు తమ్ముళ్లు సచివాలయ మహిళా కానిస్టేబుల్‌తో దురుసుగా మాట్లాడారు. మంగళవారం ఉదయం అసెంబ్లీ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ స్టేషన్‌లో బోడెను పరామర్శించారు. బోడె ప్రసాద్‌ను స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు.

పోలీసులతో పట్టాభి భార్య వాగ్వాదం

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని పట్టాభి ఇంటివద్ద మంగళవారం ఆయన భార్య చందన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించిన ఆమె నిరపరాధి అయిన తన భర్తను విడుదల చేయకపోతే డీజీపీ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తామని ప్రకటించటంతో పోలీసులు అభ్యంతరం చెప్పారు. దీనిపై ఆమె పోలీసులతో పరుష పదజాలంతో వాగ్వాదానికి దిగారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణితో కలిసి పలువురు టీడీపీ నేతలు పట్టాభి ఇంటిపైకెక్కి ఆందోళన చేపట్టారు. పట్టాభి కుటుంబ సభ్యులను మంగళవారం రాత్రి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు పరామర్శించారు.

వీడియో ఫుటేజీలు పరిశీలిస్తున్నాం



టీడీపీ నాయకుడు పట్టాభి తొందరపాటు చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలే గన్నవరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాయని ఎస్పీ పి.జాషువ చెప్పారు. ఆయన దాడికి ప్రేరేపించడంతోనే సీఐ కనకారావు గాయపడ్డారని తెలిపారు. మచిలీపట్నంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కార్యాలయంపై దాడికి సంబంధించి వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నామన్నారు. సుమోటోగా రైటింగ్, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీ వారి దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీఐ కనకారావును మంగళవారం పోలీసుల సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు జయపాల్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ మస్తాన్‌ఖాన్ పరామర్శించారు.

రెచ్చగొట్టి మరీ రచ్చ రచ్చ

"వాడో పిల్ల సైకో. నేనే గన్నవరం వెళతా!. ఎవడేం పీకుతాడో చూస్తా. ఆ వంశీ సంగతి తేలుస్తా. నియోజకవర్గంలోంచి బయటకు విసిరేస్తా" అంటూ గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ముందు రెచ్చగొట్టింది... టీడీపీ నాయకుడు పట్టాభి.

"దొంతు చిన్నా ఇంటికి వచ్చి వంశీ మనుషులు బెదిరించారని మీరంతా కేసు పెట్టండి. నేనూ వస్తా. వంశీ సంగతి తేలుస్తా" అని గన్నవరం టీడీపీ నేతలతో చెప్పింది... పట్టాభి.

అన్నట్టుగానే వెళ్లాడు. తనతో పాటు కొంతమందిని అక్కడికి తీసుకువెళ్లటంతో పాటు స్థానిక తెలుగుదేశం నాయకులను కూడా వెంటేసుకుని... దండయాత్రకు బయలుదేరాడు. అక్కడ అలజడి సృష్టించబోయాడు. వంశీ అనుచరులు, అభిమానులు దీన్ని అడ్డుకోబోయారు. అప్పుడే ఇరువర్గాలకూ ఘర్షణ జరిగింది. తెలుగుదేశం నేతలు ముందే ఘర్షణకు సిద్ధమై మారణాయుధాల్లాంటి పరికరాలు తీసుకెళ్లటం వల్లే... స్థానిక సీఐ కనకారావు నుదుటిపై తీవ్ర గాయమైందనేది ప్రత్యక్ష సాక్షుల మాట.

కానీ ఇప్పుడు జరుగుతున్నదేంటో తెలుసా? బాధితులను పరామర్శించటానికంటూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు బయలుదేరారు. ఆయన అనుకూల మీడియా రభస మొదలెట్టింది. మొత్తానికి అందరూ కలిసి... అసలిక్కడ ప్రజాస్వామ్యమే లేదంటూ ఆక్రందనలు మొదలుపెట్టారు. అదీ కథ.

(సాక్షి ప్రతినిధి, విజయవాడ)

అసలిక్కడ బాధితులెవరు? చంద్రబాబు నాయుడు ఓదార్చాల్సింది ఎవరిని? ఓదార్చటం కన్నా ముందు తెలుగుదేశం నేతల్ని మందలించాలి కదా? ఇలాంటి సవాళ్లు, బెదిరింపులు రాజకీయాల్లో సరికాదని చెప్పాలి కదా? గన్నవరం నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా నియమించిన బచ్చుల అర్జునుడు దురదృష్టవశాత్తూ ఆరోగ్యం దెబ్బతిని ఆసుపత్రిలో చేరితే... ఆ స్థానాన్ని ఆక్రమించడానికి ఇంత అత్యుత్సాహం తగదని పట్టాభికి చెప్పాలి కదా? అవేమీ లేకుండా పట్టాభికి తోడుగా మీరంతా ఎందుకు వెళ్లలేదని పార్టీ నాయకులకు చంద్రబాబు నాయుడే క్లాసు తీసుకున్నారంటే ఆయన మానసిక స్థితిని ఎలా అంచనా వేసుకోవాలి? రాజకీయ పునర్వైభవం కోసం ఏ స్థాయికైనా దిగజారుతున్నారనేగా అర్థం!!. పట్టాభి కూడా అంతే. అవును మరి! ఆవు చేలో మేసినపుడు దూడ గట్టున మేస్తుందా!!?

విజయవాడే కాదు. కృష్ణా జిల్లాలో అందరికీ ఇటీవల సంకల్పసిద్ధి అనే ఫైనాన్స్ కంపెనీ చేసిన మోసం గురించి తెలిసే ఉంటుంది. నిర్వాహకులను పట్టుకోవటంతో పాటు పోలీసులు కేసులూ పెట్టారు. అయితే దాన్ని అదునుగా తీసుకున్న తెలుగుదేశం నేతలు కొన్నాళ్లుగా సంకల్పసిద్ధి నిర్వాహకులతో సంబంధం ఉందంటూ గన్నవరం ఎమ్మెల్యే వంశీ, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమకు ఆ సంస్థ వివరాలు గానీ, నిర్వాహకుల ఊరూపేరూ గానీ ఏమీ తెలియవని వారిద్దరూ పలు సందర్భాల్లో స్పష్టంగా చెప్పారు. అయినా సరే తెలుగుదేశం నేతలు తమ విమర్శలు కొనసాగిస్తుండటంతో... దీనిపై కోర్టులో పరువు నష్టం దావా వేశారు వల్లభనేని వంశీ. కాకపోతే దీన్ని కూడా తెలుగుదేశం నేతలు ఎగతాళి చేశారు. అసలు వంశీకి పరువంటూ ఉంటే కదా... కేసులు వెయ్యాల్సింది? అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. వంశీని విమర్శిస్తూ... ఆయన సంగతి తేలుస్తానని టీడీపీ నేత దొంతు చిన్నా ఆవేశంతో ఊగిపోయాడు. ఇదిగో... ఇదే కారణంతో వంశీ అనుచరులు చిన్నా ఇంటికి వెళ్లారు. ఆ సమయానికి ఆయన లేకపోవటంతో... ఇలాంటి వ్యాఖ్యలు మంచివి కాదని, నోరు అదుపులో ఉంచుకోమని ఆయనకు చెప్పాలంటూ చిన్నా భార్యతో మాట్లాడి వెళ్లిపోయారు. ఇది తెలుసుకున్న పట్టాభి... దీన్నో అవకాశంగా మార్చుకుని అధినేత దగ్గర మార్కులు కొట్టేయాలనుకున్నారు. విజయవాడ నుంచి మనుషులను తీసుకుని వెళ్లి మరీ అక్కడ వారందరితో కలిసి ర్యాలీగా పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చెయ్యడానికి వెళ్లారు. అయినా పోలీసులకు ఫిర్యాదు చెయ్యాలంటే బాధితులు వెళితే సరిపోదా? ఇన్ని వందల మంది ర్యాలీగా వెళ్లాలా? అలా వెళ్లారంటే ఏమిటర్థం? వాళ్లు వెళ్లింది దండయాత్రకనేగా?

క్లుప్తంగా గన్నవరంలో ఘర్షణలకు దారితీసిన ఘటనలు ఇవే. సోమవారం టీడీపీ మూక పోలీసులకు ఫిర్యాదు చేసి వస్తుండగా ఇరు వర్గాలూ ఎదురుపడటంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకుని పరిస్థితిని చల్లబరిచారు. తరవాత టీడీపీ కార్యాలయానికి చేరుకున్న ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి ముందే పగలగొట్టిన నాపరాళ్లతో పాటు చేతికందిన కర్రలు, రాడ్లు సిద్ధం చేసుకున్నారు. అంతలో అటుగా వెళుతున్న వంశీ అనుచరులను చూసి రెచ్చగొట్టేలా అరవటంతో... అక్కడ ఇరువర్గాలూ ఘర్షణకు దిగాయి. వీరిని వారించబోయిన పోలీసులకూ టీడీపీ నేతల చేతిలో గాయాలయ్యాయి. ఎస్పీ జాషువా అప్రమత్తంగా వ్యవహరించి, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పరిస్థితి కుదుట పడింది. అదీ జరిగిన కథ.

దూషణల్లో నెంబర్–1 చంద్రబాబే...

వాస్తవానికి కొన్నాళ్లుగా ముఖ్యమంత్రితో సహా ఆయన కుటుంబాన్ని తెలుగుదేశం నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వీరందరిలోనూ చంద్రబాబే ముందుంటూ... ఎక్కడకు వెళ్లినా, ఏ సభలోనైనా పదుల సార్లు 'సైకో' అంటూ ముఖ్యమంత్రిపై తీవ్ర దూషణకు దిగుతున్నారు. అదే కోవలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయాల్సిందిగా తన పార్టీ కార్యకర్తలకు, జీతగాళ్లకు కూడా చెబుతున్నారు. ఏ చిన్నఘటన జరిగినా వారిని ఉసిగొల్పుతూ సోషల్ మీడియాలో ట్వీట్లు చేయిస్తున్నారు. తనకు వంత పాడే మీడియా సహకారంతో అధికార పార్టీనే తిరిగి వేలెత్తి చూపిస్తున్నారు. గడిచిన మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనలో వేలెత్తి చూపే అంశాల్లేక... ప్రజల్లోకి వెళ్లడానికి మొహం చెల్లక ఇలాంటి రచ్చకు దిగుతున్నారనేది తెలియనిదేమీ కాదు. ఈ నెలలోనే కృష్ణా జిల్లాలో మచిలీపట్నం, గుడివాడ, గన్నవరంలో మూడు ఘటనలు జరిగాయంటే పరిస్థితి చెప్పకనే తెలుస్తుంది. చిన్న విషయాలను పెద్దవి చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు టీడీపీ నేతలు ఎంతలా ప్రయత్నిస్తున్నారో అర్థమవుతుంది.

మచిలీపట్నం, గుడివాడలోనూ..



మంగళవారం నాగాయలంక స్టేషన్ ముందు పోలీసులతో టీడీపీ నేతలు, కార్యకర్తల వాగ్వాదం

మచిలీపట్నంలో ఈ నెల 7న ఇదే విధంగా టీడీపీ శ్రేణులు దాడులకు తెగబడ్డాయి. నిబంధనలు పాటించాలని కోరిన పోలీసులపై టీడీపీ నేత కొల్లు రవీంద్ర రెచ్చిపోయారు. ప్రభుత్వ భూమిలో వైసీపీ జిల్లా కార్యాలయం నిర్మిస్తున్నారని, దానిని అడ్డుకొంటామంటూ రవీంద్ర కార్యకర్తలతో కలిసి వచ్చి అమలులో ఉన్న 30 పోలీస్ యాక్ట్‌ను ఉల్లంఘించారు. పోలీసులు ప్రజా రవాణాకు అంతరాయం కలుగుతుందని, ధర్నాకు అనుమతి లేదని, ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని నచ్చజెప్పారు. దీంతో రవీంద్ర, ఇతర టీడీపీ నేతలు, కార్యకర్తలు రెచ్చిపోయారు. రవీంద్ర పోలీసులను నెట్టుకుంటూ, దుర్భాషలాడుతూ, నడి రోడ్డులో ఎస్సైపై చెయ్యి చేసుకున్నారు. ఆ మరునాడే గుడివాడలోనూ టీడీపీ నాయకులు బరితెగించారు. కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ, ఆక్రమణలు తొలగిస్తున్న మున్సిపల్ ఉద్యోగులపై దౌర్జన్యం చేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు మునిసిపల్ అధికారులకు వేలు చూపిస్తూ బూతులతో రెచ్చిపోయారు. కోర్టు ఆదేశాలను అడ్డుకోవడం నేరమని చెప్పిన పోలీసులు, అధికారులపై జులుం ప్రదర్శించారు.

జిల్లా వార్తలు

మాతృభాషలో మాట్లాడడం ఆత్మగౌరవ చిహ్నం

విజయవాడకల్చరల్: మాతృభాషా పరిరక్షణ కోసం కృషి చేయాలని మాతృభాషలోనే మాట్లాడడం ఆత్మగౌరవంగా భావించాలని అమ్మనుడి సంపాదకుడు డాక్టర్ సామల రమేష్ బాబు అన్నారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో మంగళవారం భాషోద్యమ సమాఖ్య 20 వ వార్షికోత్సవం, అమ్మనుడి సంపాదకీయాల సమాహారం, అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం, భాషోద్యమ వెబ్ సైట్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సామల రమేష్ బాబు మాట్లాడుతూ యువతను భాషోద్యమం వైపు నడిపించాల్సిన అవసరముందన్నారు. తాము 2003లో భాషోద్యమ సమాఖ్యను ప్రారంభించామన్నారు. పంజాబ్ యూనివర్సిటీ ఆచార్యుడు జోగా సింహ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా మాతృభాష అవసరాన్ని ప్రజలు, పాలకులు గుర్తిస్తున్నారని దానిని స్వాగతించాల్సిన అవసరముందన్నారు. మాతృభాషను విస్మరిస్తే మనుగడ లేదన్నారు. భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు గారపాటి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమాఖ్య ద్వారా మాతృభాష ఆవశ్యకతపై సదస్సులు నిర్వహిస్తునట్లు తెలిపారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షుడు ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలో విద్యావిధానంలో వస్తున్న మార్పులను పరిశీలించాల్సిన అవసరముందన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్, విశ్రాంత ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు మాతృభాష ఆవశ్యకత అంశంగా ప్రసంగించారు. అమ్మనుడి సంపాదకీయాలను అతిథులు ఆవిష్కరించారు. భాషోద్యమ వెబ్ సైట్‌ను అతిథులు ఆవిష్కరించారు. విద్యార్థులతో జరిగిన ముఖాముఖీ కార్యక్రమంలో పలు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు మాతృభాష ఆవశ్యకతను వివరించారు.



అమ్మనుడి సంపాదకీయాలను ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్, సామల రమేష్‌బాబు, ముక్తేశ్వరరావు

మాతృభాషతోనే మనో వికాసం

విజయవాడ కల్చరల్: మాతృభాషతోనే మనో వికాసం కలుగుతుందని మాతృభాషా ఉద్యమం ఇంటినుంచే ప్రారంభం కావాలని విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. ఎంబీవీకే సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ఎంబీవీకే భవన్‌లో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ గుమ్మా మాట్లాడుతూ మాతృభాషతో పాటు భవిష్యత్ కోసం ఇతర భాషలను కూడా అధ్యయనం చేయాలన్నారు. విశ్రాంత అధ్యాపకరాలు డాక్టర్ కావూరి సత్యవతి భాష ఆవశ్యకతపై ప్రసంగించారు. ఎంబీవీకే సంస్థ బాధ్యులు జిడుగు రవీంద్రనాథ్, పిన్నమనేని మురళీకృష్ణ, సీపీఎం నాయకులు పి.మధు, గుండు నారాయణరావు, రామతీర్థ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గుడివాడ బ్రాంచి (01461): # 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ-521301.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ శాఖ (01461), # 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారిచే హామీగా ఉంచి, బ్యాంకువారు స్వాధీనత చేసుకొనబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిక దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ శాఖ (01461), # 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 10-03-2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది ఈ-ఆక్షన్ ముందు వరకు

1) ఋణగ్రహీత / హామీదారుల వివరములు: మెస్సర్స్ గాయత్రి బయో సొల్యూషన్స్ (ఇండియా) ప్రై.లి., డి.నెం. 2-1-50/1, ఫ్లాట్ నెం. 402, ఎస్‌విఆర్ టవర్స్, జె.పి. రోడ్డు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి – 534202. 2) శ్రీ వంకదరు సూర్యనారాయణ, తండ్రి: శ్రీ వెంకటేశ్వరరావు, డి.నెం. 5-183/2, రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా, ఉయ్యూరు, కృష్ణా జిల్లా – 521165. 3) శ్రీ సేరెళ్ల రామకోటయ్య, తండ్రి: శ్రీ రాములు, డి.నెం. 17-74/1, చిలుకూరివారి వీధి, ఆకివీడు, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి – 543235. 4) శ్రీ గుర్రం గోపరసరావు, తండ్రి: జి. పురుషోత్తం, డి.నెం. 2-1-50/1, ఎస్‌విఆర్ టవర్స్, 4వ అంతస్తు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి – 534202. 5) శ్రీ కడియం వెంకట సుబ్బారావు, తండ్రి: శ్రీ అప్పన్న, డి.నెం. 20-11-184, రెస్ట్‌హౌస్ రోడ్డు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి – 534202.

బకాయి మొత్తం: తేది: 31-12-2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 8,78,39,479.38/- మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

ఆస్తి వివరములు: శ్రీ గుర్రం గోపరసరావు, తండ్రి: పురుషోత్తం గారి పేరిట కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, దావులూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 93/4, 96/3 వద్ద 1440 చ॥గజలు లేదా 29.75 సెంట్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. స్థలమునకు హద్దులు: తూర్పు: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ఆర్.ఎస్.నెం. 93/4కి చెందిన భూమి, పడమర: ప్లాట్ నెం. 16 నుండి 21, ఉత్తరం: ప్లాట్ నెం. 39

రిజర్వు ధర: రూ. 69,30,000/- ధరావత్తు: రూ. 6,93,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

2) ఋణగ్రహీత / హామీదారుల వివరములు: 1) జల్లారి పూర్ణచంద్రరావు, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం. 20-39, గాంధీనగర్, పామర్రు, పామర్రు మండలం, కృష్ణా జిల్లా, ఏపి – 521157. 2) కస్తూరి సూర్య నరసింహారావు, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం. 15/14, వల్లపల్లి రోడ్డు, అరెండల్‌పేట, పామర్రు, పామర్రు మండలం, కృష్ణా జిల్లా, ఏపి – 521157. 3) సూరపెల్ల సంజీవ్ గాంధీ, తండ్రి: సుబ్బారావు, డి.నెం. 1-35/1, అర్తమూరు గ్రామం, ఉండి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఏపి – 533340

బకాయి మొత్తం: తేది: 31-12-2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 1,12,09,365.38/- మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

ఆస్తి వివరములు: శ్రీ జల్లారి పూర్ణచంద్రరావు, తండ్రి: వెంకటేశ్వరరావు గారి పేరిట కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, దావులూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 93/4, 96/3, ప్లాట్ నెం. 12, 13,14,15,16,17,18,19,20,21 వద్ద 2682.06 చ॥గజల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. ఐటమ్ నెం. 1 కి హద్దులు (ప్లాట్ నెం. 12 నుండి 15): ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: ఆర్.ఎస్.నెం. 93/4 (పి) కి భూమి, తూర్పు: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ఆర్.ఎస్.నెం. 93/5 (పి) భూమి, ఐటమ్ నెం. 2 (ప్లాట్ నెం. 17 నుండి 21) హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 22, దక్షిణం: ప్లాట్ నెం. 16, తూర్పు: ప్లాట్ నెం. 40 నుండి 44 వరకు, పడమర: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, ఐటమ్ నెం. 3 (ప్లాట్ నెం. 16) హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 22, దక్షిణం: ప్లాట్ నెం. 16, తూర్పు: ప్లాట్ నెం. 40 నుండి 44 వరకు, పడమర: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు.

రిజర్వు ధర: రూ. 1,35,20,000/- ధరావత్తు: రూ. 13,52,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం సెరాసులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం మొబైల్ నెం. 8886737999, బ్రాంచి Mail ID :Ubin0801461@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహ-బాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది: 20-02-2023
ప్రదేశం: గుడివాడ
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి

నిత్య పర్యవేక్షణ..నాణ్యమైన గోరుముద్ద

- రుచిగా, శుచిగా పిల్లలకు పెట్టడమే లక్ష్యం
- ప్రతిరోజూ హెచ్‌ఎం తనిఖీ చేసి, ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు
- ఉన్నతాధికారుల తనిఖీల్లో గుర్తించిన లోపాలకు సకాలంలో వివరణ
- బ్యాడ్ రిమార్క్స్‌కు వివరణ ఇవ్వకుంటే హెచ్‌ఎంలపై చర్యలు



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులకు మరింత శుచిగా, రుచిగా జగనన్న గోరుముద్ద(మధ్యాహ్న భోజనం) పెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పిల్లలకు పెట్టే భోజనాన్ని ప్రతిరోజూ ప్రధానోపాధ్యాయులు పరిశీలించాలనే నిబంధన విధించింది. అంతేకాదు తాము తనిఖీ చేసిన అంశాలను ప్రభుత్వం రూపొందించిన ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ ఆఫ్ మిడ్‌డే మీల్స్ అండ్ శానిటేషన్(ఐఎంఎంఎస్) యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకుంది. ప్రతిరోజూ హెచ్‌ఎం తనిఖీతో పాటు విద్యాశాఖలోని ఉన్నతాధికారులు, సచివాలయ విద్యా సెక్రటరీ, స్వయం సహాయక సంఘాలు, పేరెంట్స్ కమిటీలు కూడా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించనున్నారు. మొత్తంగా నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం విద్యార్థులకు పెట్టడమే ప్రభుత్వ లక్ష్యంగా నిర్ణయించింది. జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ ప్రతిరోజూ యాప్‌లో నమోదు చేసిన అంశాలను పరిశీలిస్తున్నారు.

ప్రతిరోజూ యాప్‌లో నమోదు

విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పెట్టేందుకు ఏజెన్సీ వారు తయారు చేసిన వంటకాలను ప్రతిరోజూ పాఠశాల హెచ్‌ఎం తనిఖీ చేస్తారు. తనిఖీల కోసం రూపొందించిన ఐఎంఎంఎస్ యాప్‌లో నాణ్యతా ప్రమాణాల వివరాలు, హెచ్‌ఎం రిమార్క్స్ నమోదు చేయాల్సి ఉంది. వంటకాల ఫొటోలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థుల హాజరుతో సంబంధం లేకుండా మధ్యాహ్న భోజనం ఎంతమంది చేశారో (ఎండీఎం) ఆ హాజరును కూడా నమోదు చేస్తున్నారు. దాని ప్రకారమే వంట ఏజెన్సీలకు బిల్లులు ఇస్తారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేసింది.

ఉన్నతాధికారుల బ్యాడ్ రిమార్క్స్‌కు వివరణ

జగనన్న గోరుముద్ద పథకాన్ని హెచ్‌ఎంలతో పాటు, పేరెంట్స్ కమిటీ, వార్డు/గ్రామ సచివాలయ విద్యా సెక్రటరీ(వారంలో రెండు సార్లు), సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల వారు (మూడు నెలలకోసారి) తనిఖీ చేస్తారు. వీరితో పాటు, ఎంఈఓ, విద్యాశాఖ ఉన్నతాధికారులు సైతం తనిఖీలు చేసి నాణ్యతను పరిశీలిస్తారు. వారి పరిశీలనలో వంటల విషయంలో ఏమైనా లోపాలు ఉంటే వాటిని ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేశారు. ఆ బ్యాడ్ రిమార్క్స్‌కు పదిహేను రోజుల్లోగా హెచ్‌ఎం వివరణ ఇవ్వాల్సి ఉంది. అలా ఇవ్వని జిల్లాలోని పలువురు హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి.

యాప్ నాణ్యతను పట్టేస్తుంది

జగనన్న గోరుముద్ద కోసం ప్రభుత్వం రూపొందించిన ఐఎంఎంఎస్ యాప్ ఆహార పదార్థాలను నాణ్యతను ఇట్టే పట్టేస్తుంది. తనిఖీల సమయంలో యాప్‌లోని కెమెరాతో ఆహారాన్ని ఫొటో తీయగానే దానిలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా దాని నాణ్యతను గ్రహిస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

ప్రతిరోజూ తనిఖీ చేయాల్సిందే



పాఠశాలలో జగనన్న గోరుముద్ద(మధ్యాహ్న భోజనాన్ని)ను ప్రతిరోజూ ప్రధానోపాధ్యాయులు తనిఖీ చేసి ఐఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలి. ఆహారం నాణ్యతను రిమార్క్స్ రాయాలి. ఎంత మంది పిల్లలు భోజనం చేస్తున్నారో అటెండెన్స్ అప్లోడ్ చేయాలి. ఉన్నతాధికారులు తనిఖీల సమయంలో గుర్తించిన లోపాలకు వివరణలు ఇవ్వడంలో కొందరు ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యాప్‌లో టికెట్స్(వివరణ) పెండింగ్ లేకుండా పదిహేను రోజుల్లో పూర్తి చేయాలి. అలా చేయని కొందరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి. అలా చేయని వారిపై చర్యలు తప్పవు.

–సీవీ రేణుక, డీఈఓ, ఎన్టీఆర్ జిల్లా

పరిశోధనలు మానవాళికి ప్రయోజనకరం కావాలి

- ప్రాజెక్టు స్మార్ట్ సొల్యూషన్ ఫర్ ఎకో పొల్యూషన్‌కు జాతీయ స్థాయిలో ప్రశంస
- మేలో డల్లాస్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సులో ప్రదర్శనకు ఎంపిక
- ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు, గైడ్ టీచర్లకు అభినందన



గైడ్ టీచరు లక్ష్మీదేవిని సత్కరిస్తున్న మట్టా రాధాకృష్ణమూర్తి

పెడన: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి మానవాళికి ఉపయోగపడే విధంగా పరిశోధనలు చేసేలా ప్రోత్సహించాలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత డీవీఈఓ మట్టా రాధాకృష్ణమూర్తి అన్నారు. స్థానిక బట్టా జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టు స్మార్ట్ సొల్యూషన్ ఫర్ ఎకో పొల్యూషన్ జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుని వచ్చే మే నెలలో అమెరికాలోని డల్లాస్‌లో జరగనున్న అంతర్జాతీయ సదస్సులో ప్రదర్శనకు ఎంపికైంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు, గైడ్ టీచర్లకు మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం ఎ.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అలాంటి విద్యార్థులను ప్రోత్సహిస్తే మానవాళి మనుగడకు కావలసిన ఆరోగ్యవంతమైన ఆవిష్కరణలు రూపొందుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు ఎస్ఎంటీ దుర్గామణికంఠ, వి.వినయ్‌కుమార్, సీహెచ్ తరుణ్‌బాబులతో పాటు గైడు టీచరు కొల్లాటి లక్ష్మీదేవిని ఘనంగా సత్కరించారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన భౌతిక శాస్త్ర అధ్యాపకుడు కె.నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తోడ్పాటు అవసరమన్నారు. విద్యార్థులను, గైడ్‌ను అభినందించినవారిలో హెచ్‌ఎం జయలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ కేపీ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.





మర్యాదపూర్వక కలయిక

విజయవాడ ఎ.కన్వెన్షన్ హాలులో మంగళవారం జరిగిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలసి పుష్పగుచ్ఛాలు అందజేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ టి.కె.రాణా

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సుప్రసిద్ధ నటి హెలెన్ గొప్ప నాట్యగత్తెగా అందరికీ తెలుసు.
రచయిత సలీం భార్యగా,
సల్మాన్ ఖాన్ మారుతల్లిగా కూడా తెలుసు.
కాని ఆమెకు ఒక వెంటాడే గతం ఉంది.
తన కుమారుడు అర్బాజ్ ఖాన్ చేస్తున్న తాజా షోలో
ఆమె ఆ గతాన్ని గుర్తు చేసుకుంది.
ఆ జ్ఞాపకాలు కదిలించేవిగా ఉన్నాయి.


హెలెన్

● వెంటాడే గతం

తొమ్మిది నెలలు నడిచాను

'నేను ఇవాళ ఈ స్థాయికి వచ్చానంటే, సినిమాల్లో నిలబడ్డానంటే దానికి మా అమ్మే కారణం. ఆమె చాలా ఆత్మస్థయిర్యం ఉన్న స్త్రీ' అని గుర్తు చేసుకున్నారు 84 ఏళ్ల హెలెన్. సాధారణంగా ఇంటర్వ్యూలకు దూరంగా ఉండే హెలెన్ నటుడు అర్బాజ్ ఖాన్ టాక్ షో 'ది ఇన్విన్సిబుల్స్'లో పాల్గొని మాట్లాడింది. ఆ సందర్భంగా తన బాల్యాన్ని, తల్లిని గుర్తు చేసుకుంది.

'మా అమ్మది బర్మా (మయన్మార్). నాన్న ఆంగ్లో ఇండియన్. నేను పెద్దదాన్ని. నా తర్వాత తమ్ముడు. చెల్లెలు. 1943లో అమ్మ గర్భంతో ఉండగా నాన్న చనిపోయాడు. అప్పుడే బర్మాను జపాన్ ఆక్రమించింది. అంతటా రెండో ప్రపంచ యుద్ధ మేఘాలు. బర్మాలో ఉండే పరిస్థితి లేదు. ఆ సమయానికి నాకు ఆరేళ్లు. అమ్మ నన్ను తమ్ముణ్ణి చెల్లెల్ని తీసుకుని ఇండియా వెళ్లడానికి ఎయిర్‌పోర్ట్‌కు వెళితే సరిగ్గా మేము వెళ్లే సమయానికి జపాన్ విమానాలు వచ్చి బాంబులు వేశాయి. ఇక విమానంలో వెళ్లే పరిస్థితి లేదు. దాదాపు 350 మంది నడక ద్వారానే ఇండియాకు బయలుదేరాం. అమ్మ ప్రెగ్నెంట్ అయినా భయపడక నన్ను, తమ్ముణ్ణి, చెల్లెల్ని తీసుకుని ఆ బిడారులో బయలుదేరింది. 9 నెలల పాటు నడిచాం. దారిలోని పల్లెల్లో కొంత మంది మాకు అన్నం పెట్టేవాళ్లు. బ్రిటిష్ సైనికులు కనిపించి తినడానికి ఇచ్చేవారు. దారిలో అమ్మకు అబార్షన్ అయ్యింది. చెల్లెలు చనిపోయింది. నేను, తమ్ముడు ఎముకల గూడుగా మారాం. ఇండియా చేరేనాటికి 350 మందిలో సగం మందిమే మిగిలాం. మేము మొదట అస్సాంకు తర్వాత కోల్‌కతాకు చేరాం. ఆ తర్వాతే బాంబే వచ్చి స్థిరపడ్డాం' అని చెప్పిందామె.

మరి సినిమా రంగానికి ఎలా వచ్చారు అని అర్బాజ్ అడగగా– 'బాంబేలో మేమున్న ఇంటి ఎదురుగా ఒక మణిపూరి డాన్సర్ ఉండేది. ఆమె దగ్గర అమ్మ నాకు మణిపురి నేర్పించింది. ఆ రోజుల్లో కుకూ అనే డాన్సర్ సినిమాల్లో ఫేమస్. ఆమెకు అమ్మతో స్నేహం కుదిరింది. ఆమెలా నేనూ డాన్సర్ అవ్వాలని అమ్మ అనుకుంది. కుకు నన్ను సినిమాల్లోకి గ్రూప్ డాన్సర్‌గా తీసుకెళ్లింది. దేవ్ ఆనంద్ నటించిన 'బారిష్' (1957)లోని 'మిస్టర్ జాన్ బాబాఖాన్' పాటతో ఐటమ్ గర్ల్‌గా మారాను. 'హౌరాబ్రిడ్జ్' (1958)లోని 'మేరా నామ్ చిన్ చిన్ చూ' పాటతో నాకు స్టార్‌డమ్ వచ్చింది' అని చెప్పిందామె.

'మా నాన్న (రచయిత సలీం ఖాన్)తో మీ స్నేహం ప్రేమ, పెళ్లి దాకా ఎలా దారి తీసింది' అని అర్బాజ్ అడగగా '1970లో నా ఆస్తి మొత్తం పోయింది (హెలెన్ మొదటి భర్త పి.ఎన్.అరోరా వల్ల). కోర్టు కేసుల్లో చిక్కుకున్నాను. ఆ సమయంలో మీ నాన్న నా ఇబ్బందిని గమనించి తాను రాసే సినిమాల్లో నాకు వేషాలు వచ్చేలా చూశాడు. అలా ప్రేమ ఏర్పడింది. పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు నా కోసం ఆయన తన కుటుంబం నుంచి విడిపోయి రావడం నాకు ఏమాత్రం ఇష్టం లేదు. అందరూ కలసి ఉండేలా చూడమని గట్టిగా కోరాను. మీ అమ్మ (సల్మా ఖాన్), మీరు ఆ రోజుల్లో ఎక్కువ వేదన అనుభవించి ఉంటారు. నేనైతే మీ అమ్మకు ఎదురుపడటానికి కూడా భయపడేదాన్ని. ఏమైనా కొన్నాళ్లకు మీరంతా నన్ను యాక్సెప్ట్ చేశారు. నన్ను హెలెన్ ఖాన్‌గా గౌరవించారు. సల్మా, నేను మంచి ఫ్రెండ్స్ అయ్యాం. అర్పిత (సల్మాన్ చెల్లెలు) పెళ్లిలో శుభలేఖలో నా పేరు కూడా వేశారు. ఇంతకన్నా ఏం కావాలి?' అందామె. ●

వైరల్

నువ్వు సల్లగుండాలే



బ్రిటన్‌కు చెందిన జర్నలిస్ట్, టీవీ ప్రెజెంటర్ తాను చేస్తున్న 'టైమ్‌లెస్ తమిళనాడు' టీవీ ప్రోగ్రామ్ కోసం తమిళనాడులోని మదురైలో అడుగు పెట్టింది. మదురై అద్భుత అందాల అనుభూతి నుంచి పూర్తిగా బయటికి రాకముందే మల్లెపూలు అమ్మే మహిళ రూపంలో ఆమెకు అపురూపమైన స్నేహం కలిసింది.

ఈవిడ మదురై తమిళ యాస ఆమెకు అర్థం కాకపోవచ్చు.

ఆవిడ బ్రిటీష్ ఇంగ్లీష్ ఈవిడకు అర్థం కాకపోవచ్చు... అయితే అదేమీ వారి స్నేహానికి అడ్డుగోడ కాలేదు. పూలమ్మ ఎలెక్స్‌కు జడ వేసి మల్లెపూలు పెట్టేది.

ఆ జడ చూసుకుని ఎలెక్స్ మురిసిపోయేది!

తన స్టైల్లో జోకులు చెప్పేది పూలమ్మ. అవి అర్థం కాక ఎలెక్స్ తెల్లముఖం వేసే లోపే దారిన పోయే దానయ్యలు తమకు తెలిసిన ఇంగ్లీష్‌లో ఎలెక్స్‌కు ఎక్స్‌ప్లెయిన్ చేసేవాళ్ళు.

మదురై నుంచి వెళ్లే క్రమంలో తన సెలబ్రిటీ పూలమ్మతో ఫొటోలు దిగింది ఎలెక్స్.

కథ ఇదే అయితే అది మదురైలో మాత్రమే ఆగిపోయి ఉండేది. అయితే ఎలెక్స్ స్వదేశానికి చేరుకున్న తరువాత పూలమ్మతో తాను ఉన్న చిన్న వీడియో క్లిప్‌ను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. తక్కువ సమయంలోనే ఈ క్లిప్‌కు 4.7 లక్షల వ్యూస్ వచ్చాయి.

ఈ వీడియో క్లిప్‌లో పెద్ద పెద్ద మాటలేవీ లేకపోవచ్చు. అయితే వారి భావోద్వేగాన్ని, అనుబంధాన్ని నెటిజనులు తమదైన శైలిలో వ్యాఖ్యానించారు.

'మల్లెపూలు అందమైనవి. మీ స్నేహం అంతకంటే అందమైంది' అన్నారు.

'గ్రేట్ క్రాస్ కల్చరలిజం' అంటూ వీరి స్నేహాన్ని ఆకాశానికెత్తారు!

తమిళనాడులోని సముద్రపు అందాలు, కొండలు, కోవెలల సౌందర్యం, తేయాకు తోటల పచ్చదనం, చల్లని మనసున్న హిల్ స్టేషన్‌ల గురించి చెబుతూ 'అద్భుతం' అన్నది ఎలెక్స్. అయితే వీరి వీడియో క్లిప్ మాత్రం సామాజిక మాధ్యమాల్లో మహా అద్భుతంగా మారింది! ●

తాము ఇష్టపడే వస్తువును కొనడానికి వెబ్‌సైట్లలోకి వెళ్లే యువతరం... అక్కడ కనిపించే సుదీర్ఘమైన సమాచారాన్ని చదవడం బోర్‌గా ఫీలవుతున్నారు. అలా అని వస్తువు గురించి పూర్తిగా తెలుసుకోకుండా కొనుగోలు చేయడానికి ఇష్టపడడం లేదు. ఈ నేపథ్యంలో లైవ్ 'షాపర్‌టైన్‌మెంట్'ను ఇష్టపడుతున్నారు. వెబ్‌సైట్లలో వన్‌సైడ్ కమ్యూనికేషన్ ఇష్టపడని వారికి లైవ్‌కామర్స్ యాప్‌లు దగ్గరయ్యాయి.

షాపర్‌టైన్‌మెంట్‌కు స్వాగతం



యూత్ పల్స్

మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన 25 సంవత్సరాల కనిక షిండే యాక్టివ్ ఆన్‌లైన్ షాపర్. రియల్ టైమ్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ కోసం లైవ్ స్ట్రీమింగ్‌కు ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పుడు ఆమె నోట పదేపదే వినిపిస్తున్న మాట షాపర్‌టైన్‌మెంట్.

'షాపర్‌టైన్‌మెంట్‌లో షాప్‌కు వెళ్లి సరదాగా షాపింగ్ చేసిన అనుభూతి కలుగుతుంది. లిప్‌స్టిక్ నుంచి ఐ షాడోస్ వరకు మనం ఎంపిక చేసుకునే వస్తువుల విషయంలో స్పష్టత వస్తుంది. ఆ వస్తువులకు సంబంధించి సందేహాలకు వెంటనే సమాధానాలు దొరుకుతాయి' అంటుంది కనిక.

> ఇ-కామర్స్ ప్రపంచంలో కస్టమర్ రివ్యూలు కొనుగోలు ప్రక్రియలో కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఇవి కొన్నిసార్లు గందరగోళంగా మారి ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలోకి నెడతాయి. ఇలాంటి సమయంలోనే షాపర్‌టైన్‌మెంట్‌కు ప్రాధాన్యత పెరుగుతుంది.
> – హరిత, కోళికోడ్ (కేరళ)

నాసిక్‌లోని కనిక షిండే మాత్రమే కాదు మన దేశంలో చిన్న, పెద్ద పట్టణాలు అనే తేడా లేకుండా జెన్–జెడ్, మిలీనియల్స్ రియల్ టైమ్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ కోసం 'షాపర్‌టైన్‌మెంట్'కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పుడది వారికి ప్యాషన్‌గా కూడా మారింది.

> వెబ్‌సైట్లలో కనిపించే సుదీర్ఘమైన సమాచారం చదవాలంటే బోర్‌గా ఉంటుంది. మనం కావాలనుకున్న వస్తువును కంటితో చూసి కొనుగోలు చేయడంలోనే మానసిక తృప్తి ఉంటుంది.
> – శాంతిస్వర, చెన్నై

చైనీస్ డిజిటల్ మార్కెట్‌లో పుట్టిన 'షాపర్‌టైన్‌మెంట్' (కాంబినేషన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఇ–కామర్స్, వీడియో కంటెంట్) ట్రెండ్ ఇప్పుడు మన దేశంలోనూ హల్‌చల్ చేస్తోంది.

చైనాలో 'షాపర్‌టైన్‌మెంట్' అనేది పాపులర్ ట్రెండ్‌గా ఉంది. చైనాకు చెందిన దిగ్గజ షాపింగ్ ప్లాట్‌ఫామ్ 'టవ్‌భావ్' షాపర్‌టైన్‌మెంట్‌కు ఊపు ఇచ్చింది. అమ్మకాల్లో కొత్త చరిత్ర సృష్టించింది.

'ఇది కేవలం మరో మార్కెటింగ్ ట్రెండ్ కాదు. రిటైల్ ఇండస్ట్రీ ముఖచిత్రాన్ని మార్చే పరిణామం' అంటున్నారు విశ్లేషకులు.

చైనాలోని షార్ట్ వీడియో ప్లాట్‌ఫామ్స్ దౌయిన్, క్లైష్ 'షాపర్‌టైన్‌మెంట్' ట్రెండ్ దూసుకుపోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

యువతరాన్ని దృష్టిలో పెట్టుకొని చిన్నసంస్థల నుంచి పెద్ద సంస్థల వరకు 'షాపర్‌టైన్‌మెంట్'కు పెద్ద పీట వేస్తున్నాయి. ఫ్లిప్‌కార్ట్ ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ప్లాట్‌ఫాం 'మింత్రా' లైవ్ వీడియో స్ట్రీమింగ్ యాప్ లాంచ్ చేసింది.

2026 కల్లా 'షాపర్‌టైన్‌మెంట్' అమ్మకాలు గణనీయంగా పెరగనున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ●

సినిమా

వెయ్యి కోట్ల పఠాన్

- దేశవ్యాప్తంగా ఐదో స్థానం
- హిందీలో రెండో స్థానం



బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాడు 'పఠాన్'. షారుక్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటించిన హిందీ స్పై ఫిల్మ్ 'పఠాన్'. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దీపికా పదుకోన్, జాన్ అబ్రహాం ప్రధాన పాత్రలు పోషించగా, డింపుల్ కపాడియా, అశుతోష్ రాణా కీ రోల్స్ చేశారు. దాదాపు రూ. 250 కోట్ల బడ్జెట్‌తో యశ్‌రాజ్ ఫిలింస్ పతాకంపై ఆదిత్యా చోప్రా నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది జనవరి 25న విడుదలైంది. ఫిబ్రవరి 20 (సోమవారం)కి 'పఠాన్' చిత్రం రూ. 1000 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు యశ్ రాజ్ ఫిలింస్ సంస్థ ప్రతినిధులు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు.

దేశంలో 623.. విదేశాల్లో 377 కోట్లు

దేశవ్యాప్తంగా రూ. 623 కోట్ల గ్రాస్, ఓవర్‌సీస్‌లో రూ. 377 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను 'పఠాన్' రాబట్టిందని చిత్ర యూనిట్ పేర్కొంది. అలాగే సినిమా విడుదలైన తొలి దశలోనే రూ. 1000 కోట్ల గ్రాస్‌ను రాబట్టిన తొలి హిందీ చిత్రంగా కూడా 'పఠాన్' నిలిచిందని చిత్ర యూనిట్ చెబుతోంది. కాగా ఆమిర్ ఖాన్ హీరోగా నటించిన 'దంగల్' చిత్రం ఆల్రెడీ వెయ్యి కోట్లు వసూలు చేసిన హిందీ చిత్రంగా రికార్డుల్లో ఉంది. అయితే తొలిసారి రిలీజ్ చేసినప్పుడే ఈ ఫీట్ సాధించలేదట. ఆ తర్వాత కొన్ని నెలలకు చైనాలో రిలీజ్ చేశాక ఈ సినిమా వసూళ్లు జోరందుకున్నాయని, దీంతో 'దంగల్' వెయ్యి కోట్లు వసూలు చేసిన హిందీ చిత్రంగా నిలిచిందని బాలీవుడ్ టాక్. ఇక విడుదలైన తక్కువ రోజుల్లోనే రూ. 250 కోట్లు వసూలు చేసిన తొలి హిందీ చిత్రం 'పఠాన్' అని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే 'దంగల్' తర్వాత హిందీలో వెయ్యి కోట్లు సాధించిన రెండో చిత్రం రికార్డ్ 'పఠాన్'దే. కాగా తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం రూ. 20 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.

ఐదో ఇండియన్ సినిమా

భారతీయ చిత్రాల్లో రూ. 1000 కోట్లు వసూళ్లను సాధించిన తొలి సినిమా రికార్డు ప్రభాస్ 'బాహుబలి: ది కన్‌క్లూజన్' దక్కించుకుంది. ఆ తర్వాత ఆమిర్ ఖాన్ 'దంగల్', ఎన్టీఆర్– రామ్‌చరణ్‌ల 'ఆర్ఆర్ఆర్', యశ్ 'కేజీఎఫ్' చిత్రాలు ఉన్నాయి. అయితే అత్యధిక వసూళ్ల పరంగా మాత్రం ఈ జాబితా కాస్త మారుతుంది. ఈ లెక్కల ప్రకారం 'దంగల్' (దాదాపు 2000 కోట్లు) తొలి స్థానంలో ఉండగా, ఆ తర్వాత 'బాహుబలి: ది కన్‌క్లూజన్' దాదాపు 1800 కోట్లు, కేజీఎఫ్: ఛాప్టర్ 2 దాదాపు 1200 కోట్లు, దాదాపు 'ఆర్ఆర్ఆర్' 1200 కోట్లు (ప్రస్తుతానికి జపాన్ వసూళ్లను కలుపుకుని... ఇంకా అక్కడ 'ఆర్ఆర్ఆర్' సినిమా ప్రదర్శితమవుతోంది) సాధించాయి.

బాద్‌షా ఈజ్ బ్యాక్

'పఠాన్'కు ముందు షారుక్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం 'జీరో' (2018). ఈ చిత్రం పరాజయాన్ని చవి చూసింది. దీంతో షారుక్ మరో చిత్రం ఒప్పుకోవడానికి చాలా టైమ్ తీసుకున్నారు. ఎన్నో కథలు విని ఫైనల్‌గా 'పఠాన్'కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. షారుక్ నిర్ణయం ఎంత కరెక్టో ఈ సినిమా వసూళ్లు చెబుతున్నాయని బాలీవుడ్ అంటోంది. అలాగే నాలుగేళ్ల తర్వాత ఈ బాలీవుడ్ బాద్‌షా బ్లాక్‌బాస్టర్ హిట్ సాధించడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ●


> నిజానికి 'పఠాన్' రూ. 970 కోట్ల (22 రోజులకు) గ్రాస్ సాధించిన సమయంలో వసూళ్లు కాస్త నెమ్మదించాయి. దీంతో సినిమా యూనిట్ టికెట్ ధరలను తగ్గించింది. ప్రముఖ మల్టీప్లెక్స్‌లలో ఒక రోజు మొత్తం రూ. 110కే టికెట్స్‌ను అమ్మారు. ఆ తర్వాత కూడా కొన్ని మల్టీప్లెక్స్‌లలో 'పఠాన్' సినిమా టికెట్ ధరలు కాస్త తగ్గి ఉన్నాయి. ఎప్పుడైతే టికెట్ ధర తగ్గిందో అప్పుడు ప్రేక్షకుల సంఖ్య పెరిగింది. ఇదే వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరేందుకు దోహదపడిందని తెలుస్తోంది. అలాగే కార్తీక్ ఆర్యన్ హీరోగా నటించిన హిందీ చిత్రం 'సెహ్‌జాదా' (తెలుగు హిట్ 'అల.. వైకుంఠపురములో..' హిందీ రీమేక్) సినిమా ఫిబ్రవరి 10న విడుదల కావాల్సింది. కానీ 'పఠాన్'ని దృష్టిలో ఉంచుకుని ఈ సినిమాని వారం రోజులు ఆలస్యంగా అంటే ఫిబ్రవరి 17న రిలీజ్ చేశారు. అయితే 'సెహ్‌జాదా' హిందీ బాక్సాఫీస్‌పై ప్రభావం చూపలేకపోయింది. కానీ ఈ సినిమా వారం రోజులు ఆలస్యంగా విడుదల కావడం మాత్రం బాక్సాఫీస్ పరంగా 'పఠాన్'కు కలిసొచ్చిందనే చెప్పాలి. అలాగే ఫిబ్రవరి 17న విడుదలైన హాలీవుడ్ మూవీ 'యాంట్ మ్యాన్' తాజా వెర్షన్ కూడా 'పఠాన్' కలెక్షన్స్‌ను ప్రభావితం చేయలేకపోయింది.

ప్రముఖ ఎడిటర్ జీజీ కృష్ణారావు కన్నుమూత



ప్రముఖ ఎడిటర్ జీజీ కృష్ణారావు (87) మంగళవారం ఉదయం బెంగళూరులో తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడకు చెందిన జీజీ కృష్ణారావు చెన్నై నుంచి సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఎడిటర్‌గానే కాదు.. అసోసియేట్ డైరెక్టర్, ప్రొడక్షన్ డిజైనర్‌గానూ పని చేశారాయన. బాపు, ఆదుర్తి సుబ్బారావు, కె. విశ్వనాథ్, దాసరి నారాయణరావు, జంధ్యాల వంటి ఎందరో ప్రముఖ దర్శకుల చిత్రాలకు ఎడిటర్‌గా చేశారాయన. 'శంకరాభరణం, వేటగాడు, బొబ్బిలి పులి, సర్దార్ పాపారాయుడు, సాగర సంగమం, స్వాతిముత్యం, శుభలేఖ' వంటి దాదాపు 300 సినిమాలకు ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు కృష్ణారావు. డైరెక్టర్ కె. విశ్వనాథ్‌తో కృష్ణారావుకు మంచి అనుబంధం ఉండేది. అందుకే ఆయన తెరకెక్కించిన దాదాపు అన్ని సినిమాలకు కృష్ణారావు పని చేశారు. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన 'సప్తపది'కి కృష్ణారావు తొలిసారి నంది అవార్డు అందుకున్నారు. ఈ సినిమా నుంచే ఎడిటింగ్ విభాగంలో నంది అవార్డు ఇవ్వడం ప్రారంభమైంది. అనంతరం 'సాగర సంగమం, శుభ సంకల్పం' చిత్రాలకు కూడా నంది అవార్డులు సొంతం చేసుకున్నారాయన. కృష్ణారావుకి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బెంగళూరులోని తన కుమార్తె వద్ద ఉంటున్న ఆయన అక్కడే తుదిశ్వాస విడిచారు. జీజీ కృష్ణారావు మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. "ఎడిటింగ్ శాఖకు గౌరవాన్ని తెచ్చిన వారిలో కృష్ణారావుగారు ఒకరు. ఆయన మరణంతో తెలుగు ఫిలిం ఎడిటర్స్ ఒక పెద్ద దిక్కును కోల్పోయారు" అని తెలుగు ఫిలిం ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మార్తాండ్ కె. వెంకటేష్ ఓ ప్రకటన విడుదల చేశారు.

రామ్‌చరణ్ ప్రెజెంట్స్....



మంగళవారం రామ్‌చరణ్ అమెరికా వెళ్లారు. ఎందుకంటే... హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవంలో రామ్‌చరణ్ ఓ ప్రెజెంటర్‌గా ఉన్నారు. కాలిఫోర్నియాలోని బెవర్లీ హిల్స్ వేదికగా ఈ నెల 24న సిక్త్ హెచ్‌సీఏ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. నిర్వాహకుల ఆహ్వానం మేరకు రామ్‌చరణ్ అక్కడకు ఓ ప్రెజెంటర్‌గా వెళ్లారు. ఇక ఈ అవార్డుల జాబితాలో 'ఆర్ఆర్ఆర్' (రౌద్రం..రణం..రుధిరం)కు నాలుగు (బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్షన్ ఫిల్మ్, బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్) నామినేషన్స్ దక్కాయి. మరి.. అవార్డ్స్ వస్తాయా? అనేది చూడాలి.

క్యారెక్టర్ ఉంటే తిరుగుండదు - రాజేంద్ర ప్రసాద్


● సోహైల్, కృష్ణారెడ్డి, రాజేంద్రప్రసాద్, మీనా, అచ్చిరెడ్డి, కల్పన

"యాక్టర్ కావటానికి నటన తెలిస్తే చాలు.. కానీ, సక్సెస్‌ఫుల్ యాక్టర్ కావాలంటే తప్పకుండా క్యారెక్టర్ కావాలి.. అది ఉంటే తిరుగుండదని ఈ తరం నటీనటులకు చెబుతున్నాను. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు'" అని నటుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోహైల్, మృణాళిని జంటగా రాజేంద్ర ప్రసాద్, మీనా కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు'. ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో కె. అచ్చిరెడ్డి సమర్పణలో కోనేరు కల్పన నిర్మించిన ఈ సినిమా మార్చిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ– "'వినోదం' సినిమా తర్వాత నేను చేసిన కంప్లీట్ కామెడీ మూవీ 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు'. ప్రేక్షకుల నవ్వులు చూసేందుకు ఎదురు చూస్తున్నాను" అన్నారు. మీనా మాట్లాడుతూ– "రాజేంద్రప్రసాద్‌గారితో 30ఏళ్ల తర్వాత ఈ మూవీలో చేశాను. కృష్ణారెడ్డిగారితో సినిమా చేసే అవకాశం ఇన్నేళ్లకు కుదిరింది. తొలిసారి ఒక లేడీ ప్రొడ్యూసర్‌తో (కల్పన) పని చేయడం హ్యాపీ" అన్నారు. "ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రమిది" అన్నారు కె. అచ్చిరెడ్డి. "ఈ సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు సోహైల్.

విజిల్స్ వేసే సన్నివేశాలుంటాయి - శశిధర్ చావలి



"ఫ్యామిలీ అండ్ యూత్‌కి కనెక్ట్ అయ్యే సినిమా 'మిస్టర్ కింగ్'. సెకండ్ హాఫ్‌లో యూత్ విజిల్స్ వేసి చప్పట్లు కొట్టే సన్నివేశాలుంటాయి. క్లైమాక్స్ ఫ్యామిలీ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది" అని డైరెక్టర్ శశిధర్ చావలి అన్నారు. శరణ్ కుమార్, యశ్విక నిష్కల, ఊర్వీ సింగ్ హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'మిస్టర్ కింగ్'. బీఎన్ రావు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు శశిధర్ చావలి మాట్లాడుతూ– "'నా ఇష్టం' చిత్రంతో సహాయ దర్శకుడిగా నా ప్రయాణం మొదలుపెట్టాను. 'బాహుబలి 1'కి ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లో చేశాను. ఆ తర్వాత విరించితో కలసి 'మజ్ను' సినిమాకి పని చేశాను. అనంతరం 'మిస్టర్ కింగ్' ఛాన్స్ వచ్చింది. మంచి క్యారెక్టర్ ఉన్న ఓ కుర్రాడి ప్రయాణమే ఈ చిత్రం. ప్రేమకు సంబంధించిన కథ. సామాన్య ప్రేక్షకుడు తనని తాను హీరోగా చూసుకునేలా హీరో పాత్ర ఉంటుంది. మిస్టర్ కింగ్ పాత్రకి శరణ్ చక్కగా సరిపోయాడు. బీఎన్ రావుగారు ఎక్కడా రాజీపడలేదు. మణిశర్మగారి నేపథ్య సంగీతం అద్భుతంగా ఉంటుంది" అన్నారు.

అనుబంధాలు గుర్తుకొస్తాయి - 'దిల్' రాజు


● వేణు, 'దిల్' రాజు


"తెలంగాణకి చెందిన పల్లెటూర్లో జరిగే కథ 'బలగం'. మా సినిమా చూస్తే కుటుంబంలోని బంధాలు, అనుబంధాలు గుర్తొస్తాయి. వేణు చక్కగా తీశాడు. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం" అని 'దిల్' రాజు అన్నారు. ప్రియదర్శి, కావ్య, సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ముఖ్య పాత్రల్లో వేణు ఎల్దండి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'బలగం'. 'దిల్' రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్, హన్షిత నిర్మించారు.

ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ - వెంకీ

"'సార్'లాంటి సినిమాలు తీయడం ఆషామాషీ కాదు.. గుండె ధైర్యం కావాలి. ఇలాంటి ఒక మంచి చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు నమస్కరిస్తున్నాను" అని నటుడు, దర్శక–నిర్మాత ఆర్. నారాయణ మూర్తి అన్నారు. ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ద్విభాషా చిత్రం 'సార్' (తమిళంలో 'వాతి'). సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల 17న విడుదలైంది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆర్. నారాయణమూర్తి. "'సార్' కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్" అన్నారు వెంకీ అట్లూరి. "కె. విశ్వనాథ్‌గారిలా 'సార్' చిత్రంతో తనదైన ముద్రను ఆరంభించాడు వెంకీ" అన్నారు తనికెళ్ల భరణి.


● వెంకీ, సంయుక్త, నాగవంశీ

మొన్న నేను.. ఈరోజు గీత్! - విశ్వక్ సేన్


● గీత్, విశ్వక్ సేన్

"కష్టపడితే సక్సెస్ సాధిస్తాం. ఇందుకు ఉదాహరణ మేమే. మొన్న నేను ఇండస్ట్రీకి వచ్చాను.. ఈ రోజు గీత్ ఆనంద్ వచ్చాడు.. రేపు ఎవరో ఒకరు వస్తారు. 'గేమ్ ఆన్'ని ప్రేక్షకులు హిట్ చేయాలి" అని హీరో విశ్వక్ సేన్ అన్నారు. గీత్ ఆనంద్ హీరోగా, నేహా సోలంకి, వాసంతి హీరోయిన్లుగా దయానంద్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గేమ్ ఆన్'. వెంకటేశ్వరరావు కస్తూరి, సాక్షి రవి సమర్పణలో రవి కస్తూరి నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని విశ్వక్ సేన్ రిలీజ్ చేశారు. "ఈ సినిమా నిరుత్సాహపరచదు" అన్నారు దయానంద్. "2023లో సౌత్ నుంచి వచ్చిన మంచి సినిమాల్లో 'గేమ్ ఆన్' తప్పకుండా ఉంటుంది" అన్నారు గీత్ ఆనంద్. "మా సినిమా కొత్త ట్రెండ్ సెట్ చేస్తుంది" అన్నారు రవి కస్తూరి.

పల్లెటూర్లో పరేషాన్

తిరువీర్, పావని కరణం జంటగా రూపక్ రోనాల్డ్‌సన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన చిత్రం 'పరేషాన్'. తెలంగాణలోని ఓ పల్లెటూరు నేపథ్యంలో సాగే ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా జరిగిన ఈ సినిమా టీజర్ రిలీజ్ కార్యక్రమంలో తిరువీర్ మాట్లాడుతూ– "ఈ సినిమా చాలా సహజంగా వుంటుంది" అన్నారు. "అందరం ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాం" అన్నారు రూపక్ రోనాల్డ్‌సన్. "ఇదొక ప్రత్యేకమైన సినిమా" అన్నారు సిద్ధార్థ్.


● పావని, తిరువీర్



"నా జీవితంలో టెన్నిస్ ఎప్పటికీ అంతర్భాగంగా ఉంటుంది. అయితే టెన్నిస్ మాత్రమే జీవితం కాదు. ప్రొఫెషనల్ అథ్లెట్‌గా ఎదుగుతున్న సమయంలోనే అలా భావించాను. కాబట్టి ఏనాడూ ఓటమి భయం లేదు. ఓడితే మళ్లీ వచ్చి గెలవగలమనే ధైర్యంతోనే ఆడాను. పరాజయాలు నాపై ప్రభావం చూపలేదు. ఓడినప్పుడు కొద్దిసేపు బాధపడినా దాంతో ప్రపంచం ఆగిపోదని నాకు తెలుసు. డబుల్స్ కారణంగానే నాకు గుర్తింపు దక్కింది. దానికి నేను గర్విస్తున్నా. సింగిల్స్‌లోనూ మన దేశం నుంచి ఎవరికీ సాధ్యం కాని రీతిలో టాప్-30లోకి వచ్చాను కాబట్టి అదీ గొప్ప ఘనతే. మణికట్టుకు శస్త్రచికిత్సల తర్వాత సింగిల్స్‌లో ఆడటం ఇబ్బందిగా మారడంతో డబుల్స్‌కు మారాను తప్ప ఆడలేక కాదు. ఎక్కడైనా నంబర్‌వన్ అంటే చిన్న విషయం కాదు. ఒలింపిక్ పతకం లేకపోయినా నేను సాధించినదాంతో సంతృప్తిగా ఉన్నా. నేనో ట్రెండ్ సెట్టర్‌గా భావించడం లేదు. నాకు వచ్చిన, నచ్చిన రీతిలో ఆడుతూ పోయాను. ఆ క్రమంలోనే ఈ విజయాలన్నీ వచ్చాయి."



సలామ్ సానియా

టెన్నిస్‌కు వీడ్కోలు పలికిన భారత స్టార్

చివరి టోర్నీ దుబాయ్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఓటమి

సానియా మీర్జా అంటే మూడు డబుల్స్ గ్రాండ్‌స్లామ్, మూడు మిక్స్‌డ్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ మాత్రమేనా? సానియా మీర్జా అంటే 43 డబుల్స్ ట్రోఫీలు, 91 వారాలు వరల్డ్ నంబర్‌వన్ మాత్రమేనా? సానియా మీర్జా అంటే 20 ఏళ్ల పాటు టెన్నిస్ సర్క్యూట్‌లో ప్రొఫెషనల్‌గా కొనసాగడం మాత్రమేనా? వీటన్నింటికి సమాధానం 'కాదు' మాత్రమే!

మన దేశంలో అమ్మాయిలు క్రీడల్లో అడుగు పెట్టడమే అరుదుగా అనిపించిన సమయంలో సానియా టెన్నిస్‌ను ఎంచుకొని కొత్త బాటను వేసింది. తన ఆటను, తన సామర్థ్యాన్ని నమ్ముకొని ముందుకు వెళ్లింది. ఈ క్రమంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంది. ఆమె టెన్నిస్‌కే పరిమితం కాదు. భారత క్రీడలకే ఆమె ఒక 'వండర్ ఉమన్'.



ఎన్నో ఏళ్లుగా మహిళల క్రీడలకు సంబంధించి ఉన్న మూసను సానియా బద్దలు కొట్టింది. ఆటతోనే కాకుండా అవసరమైతే మాటతోనూ తలపడింది. తన స్థాయి ప్లేయర్‌ను ఒక 'ఎర'గా వేశారంటూ పురుషాధిక్య సమాజపు నైజాన్ని నేరుగా ప్రశ్నించింది. తన ఆటలో సంధించిన ఏస్‌ల తరహాలోనే మాటల్లో కూడా అంతే పదును చూపించింది.

ఎలాంటి టెన్నిస్ నేపథ్యం లేని నగరం నుంచి, సాంప్రదాయ కట్టుబాట్లతో కూడిన తన సొంత నేపథ్యం నుంచి వచ్చి ప్రపంచ ర్యాంకింగ్స్‌లో సింగిల్స్‌లో 27 వరకు, డబుల్స్‌లో నంబర్‌వన్ వరకు సానియా ఎదగగలిగింది. ఒక స్టార్‌గా, దిగ్గజంగా ఆటపై సానియా ముద్ర అనమానం. శ్రమించే తత్వం, పట్టుదలతో ఆమె సాధించిన ఘనతలు స్ఫూర్తిదాయకం.

సానియాకు పెద్ద సంఖ్యలో వీరాభిమానులున్నారు. వేర్వేరు కారణాలతో ఆమెను ద్వేషించే వారూ ఉన్నారు. కానీ అవునన్నా, కాదన్నా ఏ రూపంలోనైనా ఆమె గుర్తింపును మాత్రం ఎవరూ కాదనలేరు. దశాబ్ద కాలానికి పైగా భారత క్రీడల్లో 'సానియా మానియా' అన్ని చోట్లా కనిపించింది, వినిపించింది. ఆమె ఏం చేసినా అది వార్తగా నిలిచింది.

టెన్నిస్‌లో ఉచ్ఛస్థితికి చేరుతున్న సమయంలో వెంట నడిచి వచ్చిన వివాదాలను ఆమె లెక్క చేయలేదు. చాలా మందిలా కన్నీళ్లు పెట్టుకొని కుప్పకూలిపోలేదు... మొండిగా నిలబడింది. అంతే వేగంగా వాటికి తగిన రీతిలో జవాబిచ్చింది. ఎవరి కోసమో తాను మారలేదు, తాను అనుకున్నట్లు ఆడింది, ఆటను ఆస్వాదించింది, అద్భుతాలు చేసింది.

భారత టెన్నిస్ చరిత్రలో కేవలం ఐదుగురు మహిళలు మాత్రమే సింగిల్స్‌లో టాప్-200 వరకు రాగలిగారు. అందులో నలుగురు కనీసం వందో ర్యాంక్‌కు చేరువగా కూడా రాలేదు. అలా చూస్తే సానియా సాధించిన 27వ ర్యాంక్ విలువేమిటో అర్థమవుతుంది. దీంతో పాటు డబుల్స్‌లో శిఖరాన నిలిచి శాసించిన సానియా మీర్జా ఉజ్వల టెన్నిస్‌కు తెర పడింది.

-సాక్షి క్రీడా విభాగం

పట్టుదలతో పైపైకి...

సానియా మీర్జాకు 11 ఏళ్ల వయసు... హైదరాబాద్‌లోని ఒక కోర్టులో ఆమె సాధన కొనసాగుతోంది... అప్పటికి ఆమె రాకెట్ పట్టుకొని ఐదేళ్లవుతోంది. అయితే ఆమె కెరీర్‌పై తండ్రి ఇమ్రాన్ మీర్జాకు ఇంకా ఎలాంటి స్పష్టతా రాలేదు. సానియా ఏమాత్రం ఆడగలదు, అసలు పోటీ ప్రపంచంలో నిలబడగలదా, భవిష్యత్తు ఉంటుందా అనే సందిగ్ధత... అప్పటికే సన్నిహితులు కొందరు 'మన అమ్మాయికి ఇలాంటి చిన్న స్కర్ట్‌లతో టెన్నిస్ అవసరమా' అంటూ మాటలు విసురుతూనే ఉన్నారు. మరో మిత్రుడు వచ్చి 'ఏంటి సానియాను మార్టినా హింగిస్‌ను చేద్దామనుకుంటున్నావా' అంటూ వ్యంగ్య వ్యాఖ్య ఒకటి చేసి వెళ్లిపోయాడు. 16 ఏళ్ళ వయసుకే సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ గెలిచి హింగిస్ సంచలనం సృష్టించిన రోజులవి. అలాంటి మాటలతో ఒక దశలో ఇమ్రాన్‌లో ఆందోళన పెరిగింది. కానీ దానిని బయట పడనీయలేదు. తర్వాతి రోజుల్లో మార్టినా హింగిస్‌తోనే జత కట్టి వరల్డ్ నంబర్‌వన్ జోడీగా నిలవడంతో పాటు 14 డబుల్స్ టైటిల్స్ కలిసి సాధించడం విశేషం. సహజసిద్ధమైన ప్రతిభకు తోడు కష్టపడే గుణం, పట్టుదల, పోరాటతత్వం, ఓటమిని అంగీకరించని నైజం వెరసి సానియాను అగ్ర స్థానానికి చేర్చాయి. కెరీర్ ఆరంభంలో విమానాలకు పెద్దగా ఖర్చు పెట్టలేని స్థితిలో దేశవ్యాప్తంగా టోర్నీలు ఆడేందుకు ఆ కుటుంబం ఒక పాత కారును ఉపయోగించింది. అప్పుడు రోడ్డు ద్వారా ప్రయాణించిన దూరం ఎన్ని కిలోమీటర్లో కానీ... ఈ సుదీర్ఘ టెన్నిస్ ప్రయాణం మాత్రం వెలకట్టలేని విధంగా భారత క్రీడా చరిత్రలో నిలిచిపోయింది.

జూనియర్ వింబుల్డన్ విజేతగా...



ఆటలో ఓనమాలు నేర్చుకున్న తర్వాత హైదరాబాద్‌లో చిన్న టోర్నీలు మొదలు జాతీయ స్థాయిలో కూడా వేర్వేరు నగరాల్లో జరిగే పోటీల్లో సానియా పోటీ పడింది. వెంటనే విజయాలు రాకపోయినా ఆమె ఆటలో ప్రత్యేకత ఉందని, దూకుడు కనిపిస్తోందని మాత్రం భారత టెన్నిస్ వర్గాల్లో చర్చ మొదలైంది. 13 ఏళ్ల వయసులో జాతీయ అండర్-14, అండర్-16 టైటిల్స్ గెలవడంతో సానియాకు అసలైన గుర్తింపు లభించింది. జూనియర్ స్థాయిలో ఆమె 10 సింగిల్స్, 13 డబుల్స్ టైటిల్స్ నెగ్గింది. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోయేందుకు ఆమెకు ఎక్కువ సమయం పట్టలేదు. 2003 వింబుల్డన్ టోర్నీలో జూనియర్ బాలికల డబుల్స్‌లో రష్యాకు చెందిన అలీసా క్లైబనోవాతో కలిసి సానియా విజేతగా నిలిచింది. ఈ గెలుపుతో ఆమె భారత టెన్నిస్‌లో కొత్త తారగా అందరి దృష్టిలో పడింది.

సొంతగడ్డపై...



సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఫిబ్రవరి 2003లో తన సొంత నగరంలో జరిగిన హైదరాబాద్ ఓపెన్‌లో వైల్డ్‌కార్డ్‌గా బరిలోకి దిగింది. అక్కడ తొలి రౌండ్‌లోనే ఓటమి ఎదురైనా రెండేళ్ల తర్వాత ఇదే వేదికపై ఆమె తనకు కావాల్సిన ఫలితాన్ని అందుకుంది. ఇదే హైదరాబాద్ ఓపెన్‌లో విజేతగా నిలిచి సింగిల్స్‌లో డబ్ల్యూటీఏ తొలి టైటిల్ సొంతం చేసుకుంది. సానియా కెరీర్‌లో ఇదే ఏకైక సింగిల్స్ ట్రోఫీ. ఆపై మరో నాలుగు టోర్నీల్లో ఫైనల్ చేరినా, ఆమె రన్నరప్ స్థానానికే పరిమితమైంది.

అందని ఒలింపిక్ పతకం



సానియా కెరీర్‌లో ఎన్నో ఘనతలు ఉన్నా... ప్రతిష్టాత్మక ఒలింపిక్ పతకాన్ని మాత్రం ఆమె సొంతం చేసుకోలేకపోయింది. 2008, 2012, 2016, 2020ల్లో నాలుగు ఒలింపిక్స్‌లోనూ పాల్గొన్నా ఆమెకు అది లోటుగా ఉండిపోయింది. 2016 రియో ఒలింపిక్స్‌లో రోహన్ బోపన్నతో కలిసి కాంస్య పతక పోరులో ఓడి నాలుగో స్థానం సాధించడమే ఆమె అత్యుత్తమ ప్రదర్శన. ఆసియా క్రీడల్లో 2 స్వర్ణాలు, 3 రజతాలు, 3 కాంస్యాలతో పాటు కామన్వెల్త్ క్రీడల్లో ఒక రజతం, ఒక కాంస్యం ఆమె గెలుచుకుంది.

27వ ర్యాంక్‌కు...





2005లో యూఎస్ ఓపెన్‌లో నాలుగో రౌండ్ వరకు చేరడంతో 'డబ్ల్యూటీఏ న్యూ కమర్'గా గుర్తింపు తెచ్చుకున్న తర్వాత సింగిల్స్‌లో కొంత కాలం సానియా జోరు కొనసాగింది. టైటిల్స్ లేకపోయినా పలువురు అగ్రశ్రేణి క్రీడాకారిణులపై సాధించిన కొన్ని సంచలన విజయాలు ఆమె సత్తాను చూపించాయి. ముఖ్యంగా హార్డ్ కోర్టుల్లో ప్రదర్శనతో ఆమె ర్యాంక్ మెరుగవుతూ వచ్చింది. ఎట్టకేలకు 2007 ఆగస్టులో సానియా సింగిల్స్‌లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 27వ స్థానానికి చేరింది. ఇది ఆమె సింగిల్స్ కెరీర్‌లో అత్యుత్తమ దశ. అయితే ఆ తర్వాత దీనిని నిలబెట్టుకోవడంలో ఆమె విఫలమైంది. వరుస పరాజయాలు, మణికట్టు గాయాలు ఆమె సింగిల్స్ ఆటకు ప్రతిబంధకంగా మారాయి. దాంతో సింగిల్స్‌కు పూర్తిగా గుడ్‌బై చెప్పి డబుల్స్‌పైనే దృష్టి పెట్టాలని సానియా నిర్ణయించుకుంది. ఆమె తీసుకున్న ఈ కీలక నిర్ణయం భవిష్యత్తులో ఆమె కెరీర్‌కు కొత్త ఊపిరి పోసింది.

డబుల్స్ స్టార్‌గా...



సొంతగడ్డపై హైదరాబాద్ ఓపెన్‌లోనే లీజెల్ హ్యూబర్ కలిసి డబుల్స్‌లోనూ తొలి టైటిల్ (2004) సాధించిన సానియా సింగిల్స్ నుంచి పూర్తిగా తప్పుకున్న తర్వాత వరుస విజయాలు అందుకుంది. మహిళల డబుల్స్‌లో 82 మందితో జత కట్టిన సానియా 17 మంది వేర్వేరు భాగస్వాములతో కలిసి ఏకంగా 43 డబ్ల్యూటీఏ టైటిల్స్ గెలవగలిగింది. వీరందరిలోనూ 70వ భాగస్వామి అయిన మార్టినా హింగిస్‌తో ఆమె అద్భుత ఫలితాలు సాధించింది. ఒక దశలో ఈ జోడీ ఓటమి అనేదే లేకుండా సాగింది. 2015-16 మధ్య కాలంలో వీరిద్దరు వరుసగా 41 మ్యాచ్‌లలో గెలుపొందడం పెద్ద విశేషం. గ్రాండ్‌స్లామ్ మిక్స్‌డ్ డబుల్స్‌లో 14 మందితో ఆమె జోడీగా బరిలోకి దిగింది. ఇదే క్రమంలో 2015 ఏప్రిల్‌లో సానియా మొదటిసారి వరల్డ్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో 'వరల్డ్ నంబర్‌వన్' స్థానానికి చేరింది.

అమ్మగా మారాక...



హింగిస్‌తో కలిసి గెలిచిన 14 టైటిల్స్‌ను పక్కన పెట్టినా... ఇతర భాగస్వాములతో కలిసి సానియా ఖాతాలో 29 ట్రోఫీలు ఉన్నాయి. అయినా సరే సానియా-హింగిస్ జోడీ ఎన్నో చిరస్మరణీయ విజయాలు సాధించింది. అగ్నికి వాయువు తోడైనట్లుగా సానియా అద్భుత ఫోర్‌హ్యాండ్, హింగిస్ బ్యాక్ హ్యాండ్ కలిసి ప్రత్యర్థులను పడగొట్టాయి. అయితే కారణాలేమైనా హింగిస్‌తో విడిపోయిన తర్వాత సానియాకు సంతృప్తికర ఫలితాలు రాలేదు. ఆ తర్వాత 4 టోర్నీల్లోనే ఆమె విజేతగా నిలిచింది. 2018 ఆరంభంలో గాయాలతో కొన్ని టోర్నీలకు దూరమైన సానియా అదే ఏడాది చివర్లో కొడుకు పుట్టడంతో టెన్నిస్‌కు నిరవధిక విరామం ఇచ్చింది. అయితే ఏడాదిన్నర తర్వాత మళ్లీ పూర్తి ఫిట్‌గా మారి పునరాగమనం చేసిన అనంతరం మరో రెండు టైటిల్స్ గెలవడం విశేషం. చివరకు ఈ ఏడాది జనవరిలో తన రిటైర్మెంట్ గురించి సానియా ప్రకటన చేసింది. దుబాయ్ ఓపెన్ తన ప్రొఫెషనల్ కెరీర్‌లో చివరి టోర్నమెంట్ అని ప్రకటించింది.

పురుషాహంకారాన్ని ప్రశ్నిస్తూ...



కెరీర్ ఆరంభంలో వచ్చిన కీర్తికనకాదులతో పాటు పలు వివాదాలు సానియాతో నడిచొచ్చాయి. జాతీయ జెండాను అవమానించినట్లు వార్తలు, స్కర్ట్‌లపై 'ఫత్వా'లు జారీ, మసీదులో షూటింగ్, కొన్ని అసందర్భ వ్యాఖ్యలు, ఆ తర్వాత పాకిస్తానీ అయిన షోయబ్ మలిక్‌తో వివాహం... ఇలాంటివన్నీ ఆమెను ఒక వివాదాస్పదురాలిగా చిత్రీకరించాయి. వీటి వల్ల ఆమె చాలా సందర్భాల్లో 'నెగెటివ్' వార్తల్లో నిలిచింది. వాటిపై వివరణలు ఇచ్చుకునేందుకు ఆమె చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది. అయితే తర్వాతి రోజుల్లో తాను మరింత పరిణతి చెందానని, ఇలాంటివి పట్టించుకోవడం మానేశానని ఆమె చెప్పుకుంది. నిజంగా కూడా ఆపై కెరీర్ కీలక దశలో ఆమె తన ఆటతో మినహా మరే అంశంతోనూ 'వార్త'గా మారలేదు. అయితే 2012 లండన్ ఒలింపిక్స్ సందర్భంగా రేగిన వివాదం సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలు మాత్రం సానియా వ్యక్తిత్వం గురించి చెబుతాయి. పురుషుల డబుల్స్‌లో లియాండర్ పేస్‌తో కలిసి బరిలోకి దిగేందుకు మహేశ్ భూపతి, రోహన్ బోపన్న నిరాకరించగా... విష్ణువర్ధన్‌ను 'ఐటా' ఎంపిక చేసింది. అయితే మిక్స్‌డ్ డబుల్స్‌లో సానియా మీర్జా తనతో కలిసి ఆడతానని హామీ ఇస్తేనే విష్ణుతో కలిసి బరిలోకి దిగుతానని పేస్ షరతు పెట్టాడు. ఈ విషయం తర్వాత తెలుసుకున్న సానియా దీనిని 'పురుషాహంకారం'గా పేర్కొంది. పేస్ కోసం తనను 'ఎర'గా వేశారంటూ విరుచుకుపడింది. వేర్వేరు సందర్భాల్లో కూడా ముక్కుసూటి జవాబులతో ఘాటుగా సమాధానాలు ఇవ్వడం సానియా శైలి. పెళ్లయిన ఆరేళ్ల తర్వాత కూడా ఇంకా 'జీవితంలో స్థిరపడలేదేంటి' అంటూ ఒక సీనియర్ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నపై... 'నేను వరల్డ్‌నంబర్ కావడంకంటే తల్లిగా మారలేదేంటని మీరు అడుగుతున్నట్లున్నారు. నేనే కాదు ప్రతీ మహిళకు ఇలాంటి ప్రశ్నలే ఎదురవుతాయి. పెళ్లి చేసుకొని పిల్లల్ని కంటే తప్ప స్థిరపడినట్లు కాదా. నేను ఎన్ని గ్రాండ్‌స్లామ్ గెలిచినా వాటికి విలువ లేనట్లుంది' అని తీవ్రంగా జవాబిచ్చింది.

సానియా... ఓటమితో ముగింపు

తన ప్రొఫెషనల్ టెన్నిస్ కెరీర్ చివరి టోర్నీలో భారత స్టార్ సానియా మీర్జాకు తొలి రౌండ్‌లోనే ఓటమి ఎదురైంది. మంగళవారం జరిగిన దుబాయ్ ఓపెన్ టోర్నీ మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో సానియా మీర్జా (భారత్)-మాడిసన్ కీస్ (అమెరికా) జోడీ 4-6, 0-6తో వెరోనిక కుదెర్‌మెతోవా-లుద్మిలా సమ్‌సనోవా (రష్యా) ద్వయం చేతిలో ఓడిపోయింది. గంటపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సానియా-కీస్ జోడీ తమ సర్వీస్‌ను ఐదు సార్లు కోల్పోయింది. తొలి రౌండ్‌లో ఓడిన సానియా-కీస్‌లకు 7,900 డాలర్ల (రూ. 6 లక్షల 54 వేలు) ప్రైజ్‌మనీ లభించింది.



వ్యక్తిగతం...



1986 నవంబర్ 15న సానియా మీర్జా ముంబైలో పుట్టింది. 2010లో పాకిస్తానీ క్రికెటర్ షోయబ్ మలిక్‌ను వివాహం చేసుకున్న సానియాకు నాలుగేళ్ల కుమారుడు ఇజ్‌హాన్ ఉన్నాడు. 'ఏస్ అగైనెస్ట్ ఆడ్స్' పేరుతో ఆమె ఆటోబయోగ్రఫీ వచ్చింది. కెరీర్‌లో ఎన్నో కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించిన సానియా జీవితాన్ని సినిమాగా తీయాలని ప్రతిపాదనలు వచ్చినా అవి ఫలించలేదు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరు కలిసి 'మీర్జా మలిక్ షో' అనే చాట్ షోను సమర్పిస్తున్నారు. ఇది పాకిస్తాన్‌లోని 'ఉర్దూ ఫ్లిక్స్' ఓటీటీలో ప్రసారమవుతోంది. భారత ప్రభుత్వం ద్వారా అర్జున, ఖేల్‌రత్న, పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు ఆమె అందుకుంది.

ఆ ఆరు గ్రాండ్‌స్లామ్‌లు...

మహిళల డబుల్స్: వింబుల్డన్ (2015), యూఎస్ ఓపెన్ (2015), ఆస్ట్రేలియన్ ఓపెన్ (2016; అన్నీ మార్టినా హింగిస్‌తో).



మిక్స్‌డ్ డబుల్స్: ఆస్ట్రేలియన్ ఓపెన్ (2009), ఫ్రెంచ్ ఓపెన్ (2012; ఈ రెండూ మహేశ్ భూపతితో); యూఎస్ ఓపెన్ (2014; బ్రూనో సోరెస్‌తో).

కెరీర్ రికార్డ్

సింగిల్స్: విజయాలు 271, పరాజయాలు 161
డబుల్స్: విజయాలు 536, పరాజయాలు 248
కెరీర్ ప్రైజ్‌మనీ: 72 లక్షల 65 వేల 246 డాలర్లు (రూ. 60 కోట్ల 20 లక్షలు)

1 భారత్ నుంచి డబ్ల్యూటీఏ టైటిల్ (సింగిల్స్, డబుల్స్) గెలిచిన, గ్రాండ్‌స్లామ్ సింగిల్స్‌లో నాలుగో రౌండ్‌కు చేరిన, వరల్డ్ ర్యాంకింగ్ టాప్-50లో నిలిచిన, మహిళల గ్రాండ్‌స్లామ్ గెలిచిన, డబ్ల్యూటీఏ ఫైనల్స్ గెలిచిన, వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచిన తొలి భారత ప్లేయర్ సానియా మీర్జా.

రుద్రాంక్ష్ పసిడి గురి



కైరో (ఈజిప్ట్): ప్రపంచకప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత షూటర్ల పతకాల వేట కొనసాగుతోంది. మంగళవారం భారత్ ఖాతాలో ఒక స్వర్ణం, ఒక కాంస్యం చేరింది. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో రుద్రాంక్ష్ బాలాసాహెబ్ పాటిల్ పసిడి పతకం సాధించగా... మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో తిలోత్తమ సేన్ కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఫైనల్లో రుద్రాంక్ష్ 16-8తో మాక్సిమిలన్ ఉల్‌బ్రిచ్ (జర్మనీ)పై గెలిచాడు. ఎనిమిది మంది షూటర్లు పాల్గొన్న ర్యాంకింగ్ రౌండ్‌లో రుద్రాంక్ష్ 262 పాయింట్లు, ఉల్‌బ్రిచ్ 260.6 పాయింట్లు స్కోరు చేసి ఫైనల్‌కు అర్హత సాధించారు. మిరాన్ మారిసిచ్ (క్రొయేషియా; 260.5 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకున్నాడు. 74 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లో రుద్రాంక్ష్ 629.3 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచి ర్యాంకింగ్ రౌండ్‌కు చేరాడు. టాప్-8లో నిలిచిన షూటర్లు ర్యాంకింగ్ రౌండ్‌లో పోటీపడతారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ర్యాంకింగ్ రౌండ్‌లో తిలోత్తమ సేన్ 262 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం సాధించింది. ప్రస్తుతం భారత్ 3 స్వర్ణాలు, 2 కాంస్యాలతో కలిపి ఐదు పతకాలతో టాప్ ర్యాంక్‌లో ఉంది.

క్వార్టర్ ఫైనల్లో సాకేత్ జోడీ



దోహా: ఖతర్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో సాకేత్ మైనేని-యూకీ బాంబ్రీ (భారత్) జోడీ శుభారంభం చేసింది. దోహాలో మంగళవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సాకేత్-యూకీ ద్వయం 6-3, 6-4తో ప్యుయెట్జ్-జాన్ లెనార్డ్ స్ట్రఫ్ (జర్మనీ) జోడీని ఓడించింది. 70 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాకేత్-యూకీ నాలుగు ఏస్‌లు సంధించారు. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో రోహన్ బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ 5-7, 6-1, 10-3తో జ్వెరెవ్ (జర్మనీ)-లామ్ బ్రాడీ (బ్రిటన్) ద్వయంపై గెలిచింది.

వార్నర్ కూడా అవుట్

భారత్‌తో మిగతా టెస్టులకు దూరమైన ఆసీస్ ఓపెనర్



న్యూఢిల్లీ: భారత పర్యటనలో మైదానంలోనే కాకుండా మైదానం బయట కూడా ఆస్ట్రేలియా కష్టాలు కొనసాగుతున్నాయి. కాలి కండరాల గాయంతో ఇప్పటికే పేస్ బౌలర్ హాజల్‌వుడ్ సిరీస్ నుంచి తప్పుకొని స్వదేశానికి వెళ్లిపోగా... హాజల్‌వుడ్ సరసన తాజాగా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ కూడా చేరాడు. రెండో టెస్టులో గాయపడ్డ వార్నర్ 'బోర్డర్-గావస్కర్ ట్రోఫీ'లోని మిగతా రెండు టెస్టులకూ దూరమయ్యాడు. అతను స్వదేశానికి పయనమవుతాడని, అయితే వచ్చే నెలలో జరిగే మూడు వన్డేల సిరీస్‌కల్లా జట్టుకు అందుబాటులో ఉంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) వర్గాలు తెలిపాయి. 'ఢిల్లీలో జరిగిన రెండో టెస్టులో వార్నర్ మోచేతికి ఫ్రాక్చర్ అయింది. వైద్య పరీక్షల అనంతరం గాయం తీవ్రత దృష్ట్యా పూర్తిగా కోలుకునేందుకు పునరావాస శిబిరానికి పంపాలని సీఏ నిర్ణయించింది. నాలుగు టెస్టుల సిరీస్ ముగిశాక జరిగే వన్డే సిరీస్ ఆడతాడని బోర్డు అంచనా వేస్తుంది' అని సీఏ తెలిపింది. 36 ఏళ్ల ఓపెనర్ ఈ పర్యటనలో నిరాశ పరిచాడు. మైదానంలో గాయపడటంతో అతని స్థానంలో కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్‌గా రెన్‌షా బరిలోకి దిగాడు. మూడో టెస్టు మార్చి 1 నుంచి ఇండోర్‌లో, నాలుగో టెస్టు 9 నుంచి అహ్మదాబాద్‌లో జరుగుతుంది.

'టాటా' డబ్ల్యూపీఎల్

భారత కంపెనీకి టైటిల్ హక్కులు

న్యూఢిల్లీ: భారత మల్టీనేషనల్ కంపెనీ 'టాటా' మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కుల్ని కైవసం చేసుకుంది. ఇప్పటికే ఈ దేశీయ కార్పొరేట్ దిగ్గజం పురుషుల లీగ్ ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. 'టాటా' చైనా మొబైల్ సంస్థ 'వీవో' స్థానంలో ఐపీఎల్‌లోకి ప్రవేశించింది. తాజాగా మహిళల లీగ్‌లోనూ భాగమైంది. ఐదేళ్ల పాటు డబ్ల్యూపీఎల్ టైటిల్ స్పాన్సర్‌గా 'టాటా' కొనసాగనుంది. అయితే ఎంతమేరకు ఈ ఒప్పందం కుదిరిందనే వివరాలను అటు బోర్డుగానీ, ఇటు కార్పొరేట్ సంస్థగానీ వెల్లడించలేదు. వచ్చే నెల 4 నుంచి డబ్ల్యూపీఎల్ పోటీలన్నీ ముంబైలోని రెండు వేదికలు బ్రబోర్న్, డీవై పాటిల్ స్టేడియాల్లో జరగనున్నాయి.

సాక్షి బిజినెస్
బుధవారం
22-2-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సూచీ	ముగింపు	మార్పు
సెన్సెక్స్ ▽	60,673	19
నిఫ్టీ ▽	17,827	18

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	11,549	▽	237
డోజోన్స్	33,282	▽	544
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,978	▽	37
డాక్స్	15,398	▽	80
షాంఘై	3,307	△	16
నికాయ్	27,473	▽	59

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై

	ధర	మార్పు
బంగారం (24 క్యారట్)	56,384	▽ 217
బంగారం (22 క్యారట్)	56,158	▽ 216
వెండి (కిలో)	65,770	△ 10

ఫారెక్స్ రేట్లు రూ.లలో

	కరెన్సీ		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.00	83.67
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	86.83	89.92
€	యూరో	ఒకటి	97.94	101.26
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	60.65	62.60
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	56.04	58.42
S$	సింగపూర్ డాలర్	ఒకటి	60.94	62.92
SAR	సౌదీ రియాల్	పదింటికి	21.08	22.75
UAE D	యూఏఈ దిర్హామ్	పదింటికి	21.64	23.44
¥	చైనా యువాన్	పదింటికి	10.92	12.99

త్వరలోనే నగదును మించి డిజిటల్!

- ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం
- సింగపూర్ పేనౌ, యూపీఐ కనెక్టివిటీ ఆవిష్కరణ
- ఇరు దేశాల మధ్య సులభతరం కానున్న చెల్లింపులు



న్యూఢిల్లీ: ఏకీకృత చెల్లింపుల విధానం (యూపీఐ) ద్వారా పేమెంట్స్ పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే నగదు లావాదేవీలను డిజిటల్ లావాదేవీలు అధిగమించగలవని ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశీయంగా తీర్చిదిద్దిన ఈ పేమెంట్ సిస్టమ్ అత్యంత సురక్షితమైనదిగా ఉంటోందనడానికి దీని ద్వారా భారీ స్థాయిలో లావాదేవీలు జరుగుతుండటమే నిదర్శనమని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సింగపూర్‌కు చెందిన పేనౌ, యూపీఐ మధ్య సీమాంతర కనెక్టివిటీని మంగళవారం ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ విషయాలు వివరించారు. మోదీ, సింగపూర్ ప్రధాని లీ హిసియన్ లూంగ్ సమక్షంలో యూపీఐ–పేనౌ లింకేజీని ఉపయోగించి ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్, సింగపూర్ మానిటరీ అథారిటీ (ఎంఏఎస్) ఎండీ రవి మీనన్ లాంఛనంగా లావాదేవీ జరిపారు. 'భారత్, సింగపూర్ మధ్య మైత్రిని, ఫిన్‌టెక్ .. నవకల్పనల్లో సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి సంబంధించి నేడు చాలా ప్రత్యేకమైన రోజు' అని మోదీ ట్వీట్ చేశారు. 2018లో మోదీ సింగపూర్‌లో పర్యటించినప్పుడు పేనౌ, యూపీఐని అనుసంధానించే ఆలోచనకు బీజం పడిందని లీ తెలిపారు. 'అప్పటి నుంచి ఇరు దేశాల బ్యాంకులు ఈ దిశగా కృషి చేశాయి. మొత్తానికి ఇది సాకారం కావడం సంతోషదాయకం' అని ఆయన పేర్కొన్నారు.

ఏటా 1 బిలియన్ డాలర్ల రెమిటెన్సులు..

భారత్, సింగపూర్ మధ్య ఏటా 1 బిలియన్ డాలర్ల పైగా సీమాంతర రిటైల్ చెల్లింపులు, రెమిటెన్సుల లావాదేవీలు జరుగుతున్నాయి. ఇరు దేశాల ప్రజలు మొబైల్ ఫోన్ ద్వారా చౌకగా సీమాంతర లావాదేవీలు జరిపేందుకు యూపీఐ–పేనౌ అనుసంధానం తోడ్పడగలదని మోదీ చెప్పారు. వ్యక్తుల మధ్య సీమాంతర చెల్లింపులు జరిపేందుకు భారత్ ఒప్పందాన్ని కుదుర్చుకున్న తొలి దేశం సింగపూర్ అని ఆయన తెలిపారు. 2022లో యూపీఐ ద్వారా రూ. 126 లక్షల కోట్లకు పైగా విలువ చేసే 7,400 కోట్ల లావాదేవీలు జరిగాయని, ఇది దాదాపు 2 లక్షల కోట్ల సింగపూర్ డాలర్ల విలువకు సరిసమానమని ప్రధాని వివరించారు. 'ఈ నేపథ్యంలో చాలా మంది నిపుణులు త్వరలోనే భారత్‌లో డిజిటల్ వాలెట్ లావాదేవీలు.. నగదు లావాదేవీలను అధిగమిస్తాయని అంచనా వేస్తున్నారు' అని ఆయన పేర్కొన్నారు.

లావాదేవీలు ఇలా...

ఆర్‌బీఐ, ఎంఏఎస్, ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్‌ఐపీఎల్), బ్యాంకింగ్ కంప్యూటర్ సర్వీసెస్ (బీసీఎస్), ఇతరత్రా బ్యాంకులు, నాన్–బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు కలిసి యూపీఐ–పేనౌ లింకేజీని తీర్చిదిద్దాయి. దీనితో ఇరు దేశాల ప్రజలు తమ తమ మొబైల్ యాప్‌ల ద్వారా సురక్షితంగా సీమాంతర నిధుల బదలాయింపు లావాదేవీలు చేయవచ్చు. తమ బ్యాంక్ ఖాతాలు లేదా ఈ–వాలెట్లలో డబ్బును యూపీఐ ఐడీ, మొబైల్ నంబరు లేదా వర్చువల్ పేమెంట్ అడ్రస్ (వీపీఏ) ద్వారా పంపించవచ్చని ఆర్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. దీని ప్రకారం.. తొలి దశలో భారతీయ యూజర్లు రోజుకు రూ. 60,000 వరకూ (1,000 సింగపూర్ డాలర్లు) పంపించవచ్చు. లావాదేవీ చేసేటప్పుడే రెండు కరెన్సీల్లోనూ విలువను సిస్టమ్ చూపిస్తుంది. ఎస్‌బీఐ, ఐఓబీ, ఇండియన్ బ్యాంక్, ఐసీఐసీఐ ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రెమిటెన్సుల సేవలను.. యాక్సిస్, డీబీఎస్ ఇండియా కేవలం ఇన్‌వార్డ్ రెమిటెన్సుల సేవలను అందిస్తాయి.

బీమా సంస్థలు పెరగాలి..

- అప్పుడే అందరికీ బీమా సాకారం
- ఐఆర్‌డీఏఐ చైర్మన్ దేవాశిష్ పాండా



ముంబై: దేశంలో 2047 నాటికి అందరికీ బీమాను చేరువ చేయాలన్న లక్ష్యం సాకారానికి మరిన్ని బీమా సంస్థలు రావాల్సిన అవసరం ఉందని బీమా రంగ అభివృద్ధి, నియంత్రణ సంస్థ (ఐఆర్‌డీఏఐ) చైర్మన్ దేవాశిష్ పాండా అభిప్రాయపడ్డారు. విస్తృతమైన, వైవిధ్యమైన బీమా ఉత్పత్తులు, మరిన్ని పంపిణీ భాగస్వాములు కూడా కావాలన్నారు. ప్రైవేటు ఈక్విటీ అండ్ వెంచర్ క్యాపిటల్ పరిశ్రమ అసోసియేషన్ వార్షిక సదస్సును ఉద్దేశించి పాండా మాట్లాడారు. ''బీమా పరిశ్రమలో ప్రైవేటు సంస్థలకు ద్వారాలు తెరిచి రెండు దశాబ్దాలకు పైనే గడిచింది. బీమా మార్కెట్ ఎంతో వృద్ధి చెందింది. గడిచిన ఐదేళ్లలో బీమా రంగం ఏటా 10 శాతం వృద్ధిని చూసింది. అయినప్పటికీ 2021నాటికి బీమా విస్తరణ 4.2 శాతంగానే ఉంది. మరింత మందికి చేరువ కావాల్సి ఉంది. 140 కోట్ల జనాభా ఉన్న వైవిధ్యభరిత దేశం. అందరికీ ఒక్కటే విధానం సరిపోదు. అధిక ధనవంతులు, పేద ప్రజల కోసం విభిన్నమైన బీమా పరిష్కారాలు అవసరం. అలాంటి వినూత్నమైన ఉత్పత్తులను నేడు ఉన్న 70 కంపెనీల నుంచి సాధ్యం కాదు. కనుక మరిన్ని కంపెనీలు రావాలి. విస్తృతమైన బీమా ఉత్పత్తులు, పంపిణీదారులు కూడా అవసరం. అప్పుడే 2047 నాటికి అందరికీ బీమా లక్ష్యాన్ని సాధించగలం'' అని దేవాశిష్ పాండా వివరించారు.

జీ-20 దేశాల ప్రయాణికులకు యూపీఐ సేవలు



ముంబై: విదేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు పెద్ద ఉపశమనం కలిగించే నిర్ణయాన్ని ఆర్‌బీఐ తీసుకుంది. జీ–20 దేశాలకు చెందిన ప్రయాణికులు యూపీఐ ఆధారిత చెల్లింపులు చేసేందుకు వీలుగా ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ వాలెట్స్‌ను అమల్లోకి తెచ్చింది. బెంగళూరు, ముంబై, న్యూఢిల్లీ విమానాశ్రయాల్లో ఈ వాలెట్స్‌ను జారీ చేస్తారు. దేశవ్యాప్తంగా క్యూఆర్ కోడ్ ఆధారిత యూపీఐ చెల్లింపులను స్వీకరించే 5 కోట్లకుపైగా వర్తకుల వద్ద యాత్రికులు తమ లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ప్రస్తుతానికి ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, పైన్ ల్యాబ్స్, ట్రాన్స్‌కార్ప్ ఇంటర్నేషనల్ ఈ వాలెట్స్‌ను జారీ చేస్తాయి.

ఐకామ్ ప్లాంటులో కారకల్ ఆయుధాలు



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: అధునాతన ఆయుధాల తయారీ, సరఫరాలో ప్రపంచస్థాయి దిగ్గజం కారకల్ ఇంటర్నేషనల్‌తో హైదరాబాద్‌కు చెందిన ఐకామ్ టెలీ సాంకేతిక బదిలీ ఒప్పందం కుదుర్చుకుంది. యూఏఈలోని అబుదాబిలో ప్రపంచంలోనే అతిపెద్ద ట్రై–సర్వీస్ డిఫెన్స్ ఎగ్జిబిషన్లలో ఒకటైన ఐడీఈఎక్స్ 2023 కార్యక్రమంలో మంగళవారం ఇరు సంస్థల మధ్య డీల్ కుదిరింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ (ఎంఈఐఎల్) గ్రూప్ కంపెనీ అయిన ఐకామ్.. భారత రక్షణ రంగానికి అవసరమైన ఆయుధాల తయారీలో భాగస్వామిగా ఉంది. తాజా డీల్ ప్రకారం హైదరాబాద్ ప్లాంటులో కారకల్ టెక్నాలజీతో చిన్న పాటి ఆయుధాలను తయారు చేస్తామని ఐకామ్ టెలి ఎండీ పి.సుమంత్ తెలిపారు. క్షిపణులు, కమ్యూనికేషన్స్, ఈడబ్ల్యూ సిస్టమ్స్, రాడార్లు, ఎలక్ట్రో–ఆప్టిక్స్, మందుగుండు, షెల్టర్లు, డ్రోన్, కౌంటర్–డ్రోన్ సిస్టమ్స్‌ను ఐకామ్ ఇప్పటికే తయారు చేస్తోంది. 1989లో ప్రారంభమైన ఐకామ్‌కు హైదరాబాద్ శివారులో 110 ఎకరాల్లో ప్లాంటు ఉంది.

వరుసగా మూడోరోజూ నష్టాలే..

- ఫెడ్ మినిట్స్ వెల్లడికి ముందు అప్రమత్తత
- స్వల్ప నష్టాలతో ముగిసిన సూచీలు



ముంబై: రోజంతా పరిమిత శ్రేణిలో కదలాడిన స్టాక్ సూచీలు మంగళవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. అమెరికా ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశం వివరాల వెల్లడి(బుధవారం)కి ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు. క్రూడాయిల్ ధరల్లో లాభాల స్వీకరణ, ప్రపంచ ఆర్థిక మందగమన ఆందోళనలు సెంటిమెంట్‌పై ఒత్తిడి పెంచాయి. ఉదయం సూచీలు స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. మార్కెట్లో చోటు చేసుకున్న అప్రమత్తతతో ట్రేడింగ్ ఆద్యంతం లాభనష్టాల మధ్య దోబూచులాడాయి. మిడ్ సెషన్‌లో నుంచి కొంత సేపు లాభాల్లో కదలాడినా..., ఆఖర్లో కీలక రంగాల్లో అమ్మకాలు తలెత్తడంతో సూచీలు మూడోరోజూ నష్టాల ముగింపు తప్పలేదు. ట్రేడింగ్‌లో 393 పాయింట్ల పరిధిలో కదలాడిన సెన్సెక్స్ 19 పాయింట్లు నష్టపోయి 60,673 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 60,584 కనిష్టాన్ని, 60,977 గరిష్టాన్ని తాకింది. నిఫ్టీ 18 పాయింట్లు పతనమై 17,827 వద్ద నిలిచింది. రోజంతా 17,800 – 17,925 పాయింట్ల శ్రేణిలో ట్రేడైంది. బ్యాంకింగ్, రియల్టీ, ఆటో, ఐటీ షేర్లు అధికంగా నష్టపోయాయి. బీఎస్‌ఈ స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు వరుసగా 0.30%, 0.21 శాతం చొప్పున నష్టపోయాయి. పారిశ్రామిక, వినిమయ, క్యాపిటల్ గూడ్స్, విద్యుత్ షేర్లు స్వల్పంగా లాభపడ్డాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.235 కోట్ల షేర్లను అమ్మేయగా, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.526 కోట్ల షేర్లను కొన్నారు. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 9 పైసలు నష్టపోయి 82.79 స్థాయి వద్ద స్థిరపడింది. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా కదలాడాయి.

5జీ సేవలకు మరింత స్పెక్ట్రం కావాలి

సీవోఏఐ వెల్లడి



న్యూఢిల్లీ: 5జీ సేవలను విస్తరించాలంటే మరింత స్పెక్ట్రం అవసరమని టెల్కోల సమాఖ్య సీవోఏఐ డైరెక్టర్ జనరల్ ఎస్‌పీ కొచర్ తెలిపారు. కీలకమైన 6 గిగాహెర్ట్జ్ బ్యాండ్ స్పెక్ట్రంను టెలికం సంస్థలకు కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలా జరగని పక్షంలో 5జీ సేవలను విస్తరించడం, వేగంగాను.. చౌకగాను అందించడంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని కొచర్ వివరించారు. భారీ జనాభా ఉండే ప్రాంతాల్లో.. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నెట్ సర్వీసులను విస్తరించడానికి అత్యంత నాణ్యమైన 6 గిగాహెర్ట్జ్ బ్యాండ్ అనువుగా ఉంటుంది. దీంతో ఈ బ్యాండ్‌లో స్పెక్ట్రం కోసం వైఫై సంస్థలు, టెల్కోల మధ్య పోటీ ఉంటోంది. నగరాల్లో విస్తృతంగా మొబైల్ నెట్‌వర్క్‌ను పెంచుకోవాలంటే 6 గిగాహెర్ట్జ్ బ్యాండ్ కీలకమని కొచర్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే టెలికం శాఖకు విజ్ఞప్తి చేశామని ఆయన చెప్పారు. దీనిపై ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటైందని వివరించారు.

కాల్ డ్రాప్స్‌పై రాష్ట్ర స్థాయి డేటా సాధ్యం కాదు

కాల్ అంతరాయాలకు సంబంధించి రాష్ట్రాల వారీగా డేటా ఇవ్వాలన్న టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ ఆదేశాలు ఆచరణ సాధ్యం కాదని కొచర్ పేర్కొన్నారు. యూజర్లకు ఎట్టి పరిస్థితుల్లోనైనా నాణ్యమైన సేవలను అందించేందుకు టెల్కోలు ప్రయత్నిస్తుంటాయని, కానీ ఈ సూచనలను అమలు చేయాలంటే క్షేత్ర స్థాయిలో అడ్మినిస్ట్రేషన్‌పరంగా అనేక సవాళ్లు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల ప్రకారం టెలికం సేవలను ప్రస్తుతం సర్కిళ్ల వారీగా, ఎల్‌ఎస్‌ఏ (లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియా)వారీగా అందిస్తున్నామని, దానికి అనుగుణంగానే డేటా కూడా ఉంటుందని కొచర్ తెలిపారు. ఇవన్నీ వివిధ జ్యూరిడిక్షన్లలో ఉంటాయి కాబట్టి రాష్ట్రాలు, జిల్లాల స్థాయిలో డేటా ఇవ్వాలంటే వ్యయ ప్రయాసలతో కూడుకున్న వ్యవహారమని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పాటిస్తున్న ఎల్‌ఎస్‌ఏ (లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియా) స్థాయి డేటా విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కొచర్ వివరించారు. రాష్ట్ర స్థాయి డేటా వెల్లడి ఆదేశాలపై పునరాలోచన చేయాలని ట్రాయ్‌ను సీవోఏఐ కోరినట్లు చెప్పారు.

భవిత
• ప్రభుత్వ ఉద్యోగాల సమగ్ర సమాచారం జాబ్ పాయింట్ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి
ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉద్యోగాలకు సంబంధించిన స్టడీమెటీరియల్, సిలబస్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్, గైడెన్స్, బిట్‌బ్యాంక్, కరెంట్ అఫైర్స్, ఆన్‌లైన్ టెస్టులు మొదలైన వాటి కోసం www.sakshieducation.com చూడొచ్చు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

టీఎస్ఎస్పీడీసీఎల్‌లో 1553 జూనియర్ లైన్‌మ్యాన్ పోస్టులు

హైదరాబాద్‌లో ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎస్ఎస్పీడీసీఎల్).. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన జూనియర్ లైన్ మ్యాన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 1553(లిమిటెడ్ రిక్రూట్‌మెంట్–553,జనరల్ రిక్రూట్‌మెంట్–1000).
» **అర్హత:** పదో తరగతితోపాటు ఐటీఐ(ఎలక్ట్రికల్ ట్రేడ్/వైర్‌మ్యాన్) లేదా ఇంటర్మీడియట్ వొకేషనల్ కోర్సు(ఎలక్ట్రికల్ ట్రేడ్) ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.24,340 నుంచి రూ.39,405 చెల్లిస్తారు.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, పోల్ క్లైంబింగ్ టెస్ట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
» **రాతపరీక్ష కేంద్రాలు:** జీహెచ్ఎంసీ/హెచ్ఎండీసీ పరిధిలోని వివిధ కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
» **ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రారంభతేది:** 08.03.2023. » **ఆన్‌లైన్ దరఖాస్తు ఫీజు, చెల్లింపు చివరితేది:** 28.03.2023.
» **పరీక్ష తేది:** 30.04.2023.
» **వెబ్‌సైట్:** www.tssouthernpower.com

టీఎస్ఎస్పీడీసీఎల్‌లో 48 అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు

హైదరాబాద్‌లో ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎస్ఎస్పీడీసీఎల్).. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన అసిస్టెంట్‌ఇంజనీర్(ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 48
» **అర్హత:** బ్యాచిలర్స్ డిగ్రీ(ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ /ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.64,295 నుంచి రూ.99,345 చెల్లిస్తారు.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **రాతపరీక్ష కేంద్రాలు:** జీహెచ్ఎంసీ/హెచ్ఎండీసీ పరిధిలోని వివిధ కేంద్రాల్లోపరీక్ష నిర్వహిస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రారంభతేది:** 23.02.2023. » **ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు చివరితేది:** 15.03.2023.
» **పరీక్ష తేది:** 30.04.2023.
» **వెబ్‌సైట్:** www.tssouthernpower.com

అస్సాం రైఫిల్స్‌లో 616 పోస్టులు

షిల్లాంగ్‌లోని అస్సాం రైఫిల్స్, డైరెక్టర్ జనరల్ కార్యాలయం.. గ్రూప్ బి, గ్రూప్ సి విభాగాల్లో రాష్ట్రాల వారీగా టెక్నికల్, ట్రేడ్స్‌మ్యాన్ పోస్టుల భర్తీకి మే నెలలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 616
» **తెలుగు రాష్ట్రాల్లో ఖాళీలు:** ఆంధ్రప్రదేశ్–25, తెలంగాణ–27.
» **ట్రేడులు:** బ్రిడ్జి అండ్ రోడ్(మేల్, ఫిమేల్), రెలీజియన్ టీచర్(మేల్), క్లర్క్(మేల్, ఫిమేల్), ఆపరేటర్ రేడియో అండ్ లైన్(మేల్), రేడియో మెకానిక్(మేల్), పర్సనల్ అసిస్టెంట్(మేల్, ఫిమేల్), ల్యాబొరేటరీ అసిస్టెంట్(మేల్), నర్సింగ్ అసిస్టెంట్(మేల్), వెటర్నరీ ఫీల్డ్ అసిస్టెంట్(మేల్), ఫార్మసిస్ట్(మేల్, ఫిమేల్), వాషర్‌మ్యాన్(మేల్), ఫిమేల్ సఫాయి(ఫిమేల్), బార్బర్(మేల్), కుక్(మేల్), మేల్ సఫాయి(మేల్), ప్లంబర్(మేల్), ఎలక్ట్రీషియన్(మేల్), ఎలక్ట్రికల్ ఫిట్టర్ సిగ్నల్(మేల్), లైన్‌మ్యాన్ ఫీల్డ్(మేల్), ఎలక్ట్రీషియన్ మెకానిక్ వెహికల్(మేల్), డ్రాఫ్ట్స్‌మ్యాన్(మేల్, ఫిమేల్).
» **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, 10 +2, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, స్కిల్ టెస్ట్/ట్రేడ్ టెస్ట్, రాతపరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 19.03.2023.
» **ర్యాలీ ప్రారంభం:** 01.05.2023 నుంచి.
» **వెబ్‌సైట్:** assamrifles.gov.in

ఎయిర్ ఇండియా, తిరుపతిలో 28 ఉద్యోగాలు

తిరుపతిలోని ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్, తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేసేందుకు ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 28
» **పోస్టుల వివరాలు:** కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ /జూనియర్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్–09, ర్యాంప్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్/యుటిలిటీ ఏజెంట్ కమ్ ర్యాంప్ డ్రైవర్–05,హ్యాండీమ్యాన్–14.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఎస్ఎస్‌సీ/పదో తరగతి/10+2/ఐటీఐ /డిప్లొమా/గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులవ్వాలి. **వయసు:** 28 నుంచి 33 ఏళ్లు ఉండాలి. » **వేతనం:** నెలకు రూ.11,700 నుంచి రూ.16,530 చెల్లిస్తారు.
» **ఎంపిక విధానం:** ట్రేడ్ టెస్ట్/పీఈటీ/పర్సనల్/వర్చువల్ ఇంటర్వ్యూలో మెరిట్ ఆధారంగా.
» **ఇంటర్వ్యూ వేదిక:** ఓల్డ్ టెర్మినల్ బిల్డింగ్, ఓల్డ్ ఎయిర్‌పోర్ట్, రేణిగుంట, తిరుపతి–517520.
» **ఇంటర్వ్యూ తేది:** 23.02.2023.
» **ఇంటర్వ్యూ సమయం:** ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు.
» **వెబ్‌సైట్:** www.aial.in

అవుతారా.. బ్యాంక్ పీవో!

» బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 500 పీవో కొలువులు
» రాత పరీక్ష, జీడీ, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక



బ్యాంకింగ్ రంగంలో అత్యంత క్రేజీ పోస్టు.. పీవో! ప్రభుత్వ రంగ బ్యాంకు.. బ్యాంక్ ఆఫ్ ఇండియా పీవో పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకు శాఖల్లో రెగ్యులర్ ప్రాతిపదికన 500 పీవో (ప్రొబేషనరీ ఆఫీసర్) పోస్టులను భర్తీ చేయనుంది. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపికైన వారు ముందుగా ఏడాది వ్యవధి ఉండే పీజీడీబీఎఫ్ కోర్సు పూర్తిచేయాలి. అనంతరం అసిస్టెంట్ మేనేజర్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ నేపథ్యంలో.. బ్యాంక్ ఆఫ్ ఇండియా భర్తీ చేసే పీవో పోస్టులు, ఎంపిక ప్రక్రియ, పీజీడీబీఎఫ్ కోర్సు తదితర వివరాలు..

- **మొత్తం పీవో పోస్టులు:** 500
- **విభాగాల వారీగా ఖాళీలు:** జనరల్ బ్యాంకింగ్ స్ట్రీమ్‌లో క్రెడిట్ ఆఫీసర్ పోస్టులు–350, స్పెషల్ స్ట్రీమ్‌లో ఐటీ ఆఫీసర్ పోస్టులు–150.

అర్హతలు

క్రెడిట్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకునే వారు ఏదైనా విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఐటీ ఆఫీసర్ ఉద్యోగాలకు కంప్యూటర్ సైన్స్ /ఐటీ/ఎలక్ట్రానిక్ విభాగాల్లో బీఈ/బీటెక్ లేదా ఇవే విభాగాల్లో పీజీ లేదా ఏదైనా డిగ్రీతోపాటు డీఓఈఏసీసీలో బీ లెవల్ ఉత్తీర్ణత ఉండాలి.

వయసు

ఈ రెండు పోస్టులకు ఫిబ్రవరి 01, 2023 నాటికి 20 నుంచి 29 ఏళ్లలోపు వయసు ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు; దివ్యాంగులకు పదేళ్ల గరిష్ఠ వయో పరిమితిలో సడలింపు లభిస్తుంది.

తుది ఎంపిక ఇలా

ఆన్‌లైన్ పరీక్ష, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్ రాత పరీక్షలో సాధించిన మెరిట్, గ్రూప్ డిస్కషన్‌లో చూపిన ప్రతిభ, ఇంటర్వ్యూల్లో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా, రిజర్వేషన్లను అనుసరించి తుది ఎంపిక చేస్తారు.

రాత పరీక్ష విధానం

- తొలుత కంప్యూటర్ ఆధారిత పరీక్షను ఆబ్జెక్టివ్ పద్ధతిలో 200 మార్కులకు–155 ప్రశ్నలకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. దీంతోపాటు డిస్క్రిప్టివ్ విధానంలో 2 ప్రశ్నలను అడుగుతారు. వీటికి 25 మార్కులుంటాయి. దీనికి అరగంట సమయం కేటాయిస్తారు.
- ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించే పరీక్షలో నాలుగు విభాగాల నుంచి ప్రశ్నలుంటాయి. ఇందులో ఇంగ్లిష్ లాంగ్వేజ్ 35 ప్రశ్నలు–40 మార్కులు, రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 45 ప్రశ్నలు–60 మార్కులు, జనరల్/ఎకనామీ/బ్యాంకింగ్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు–40 మార్కులు, డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ విభాగం నుంచి 35 ప్రశ్నలు–60 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- నెగిటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కులో నుంచి పావు వంతు తగ్గిస్తారు.
- ఆబ్జెక్టివ్ విభాగంలోని ఇంగ్లిష్ లాంగ్వేజ్, డిస్క్రిప్టివ్ ఇంగ్లిష్ పేపర్లలో అర్హత సాధిస్తే సరిపోతుంది. వీటిలో సాధించిన మార్కులు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.
- ఆబ్జెక్టివ్ పరీక్షలో అర్హత సాధించేందుకు జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు కనీసం 40 శాతం, ఇతరులు కనీసం 35శాతం మార్కులు సాధించాలి.

గ్రూప్ డిస్కషన్

రాత పరీక్షలో మెరిట్‌తోపాటు, రిజర్వేషన్ ప్రకారం ఎంపిక చేసిన కొంత మందిని గ్రూప్ డిస్కషన్‌కు పిలుస్తారు. దీనికి 40 మార్కులుంటాయి. ఇందులో జనరల్, ఈడబ్ల్యూఎస్‌లు కనీసం 40 శాతం, ఇతర అభ్యర్థులు కనీసం 35శాతం మార్కులు పొందాల్సి ఉంటుంది.

ఇంటర్వ్యూ

గ్రూప్ డిస్కషన్‌లో అర్హత సాధించిన వారిని ఇంటర్వ్యూకు పిలుస్తారు. మొత్తం 60 మార్కులకు ఇంటర్వ్యూ ఉంటుంది. జనరల్, ఈడబ్ల్యూఎస్‌లు 40 శాతం, ఇతరులు కనీసం 35 శాతం మార్కులు సాధించాలి.

పీజీడీబీఎఫ్ కోర్సు

- తుది ఎంపికలో అర్హత సాధించిన వారికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ (పీజీడీబీఎఫ్) కోర్సు ఏప్రిల్ మొదటి వారంలో మణిపాల్ క్యాంపస్‌లో ప్రారంభ మవుతుంది. మొత్తం కోర్సు ఫీజు రూ.3.5 లక్షలు. జీఎస్టీ ఇందుకు అదనంగా చెల్లించాలి. ఇందులో భాగంగా వసతి, భోజన సౌకర్యాలు కూడా అందిస్తారు. కోర్సు ఫీజు కోసం రుణ సౌకర్యం కూడా ఉంది. ఏడాది కోర్సు అనంతరం ప్రతి నెల కొంత మొత్తం చొప్పున సులభ వాయిదాల్లో రుణ మొత్తాన్ని చెల్లించే వెసులుబాటు ఉంది.
- ఈ కోర్సులో మొత్తం నాలుగు ట్రైమిస్టర్లు ఉంటాయి. మొదటి మూడు ట్రైమిస్టర్లకు నెలకు రూ.2500 స్టయిపెండ్‌గా చెల్లిస్తారు. చివరి ట్రైమిస్టర్లో ఏదైనా బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జాబ్ ట్రైనింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ సమయంలో నెలకు రూ.15,000 స్టయిపెండ్ అందుతుంది.
- విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకున్న వారికి అసిస్టెంట్ మేనేజర్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. కనీసం మూడేళ్లు విధుల్లో కొనసాగుతామని రూ.లక్ష సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది. సంబంధిత గడువు తీరిన తర్వాత సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని తిరిగి ఇస్తారు. అలాగే సంస్థలో ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న వారికి కోర్సు ఫీజు కూడా వెనక్కి ఇచ్చేస్తారు.

వేతనాలు

ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.36,000 వరకు మూలవేతనంగా అందుతుంది. ఈ మూలవేతనంతోపాటు డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు అదనంగా లభిస్తాయి. అన్నీ కలుపుకొని సుమారు రూ.60 వేల వరకు వేతనం పొందవచ్చు.

ప్రిపరేషన్ పక్కాగా

- ఇప్పటికే బ్యాంకింగ్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు అదే ప్రిపరేషన్‌తో ఈ పరీక్షను కూడా రాయవచ్చు. తాజాగా ప్రిపరేషన్ మొదలు పెట్టాలనుకునే వారు పరీక్ష సిలబస్‌ను పూర్తిగా అధ్యయనం చేయాలి. ఇచ్చిన సిలబస్‌లో బేసిక్ అంశాలతో ప్రిపరేషన్ మొదలు పెడితే.. అనంతరం ఆయా అంశాలపై పట్టు సాధించవచ్చు.
- ప్రిపరేషన్‌లో భాగంగా ఎక్కువగా మాక్ టెస్టులను రాయాలి. వీలైనన్నీ మాదిరి ప్రశ్నలను ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి మార్కులు సాధించడమే కాకుండా.. నిర్ణీత సమయంలో వేగంగా సమాధానాలు గుర్తించడానికి సన్నద్ధత లభిస్తుంది. కష్టమనిపించే అంశాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి. మాక్ టెస్టుల్లో చేసే తప్పులను గుర్తించి.. అవి పునరావృత్తం కాకుండా చూసుకోవాలి. నెగిటివ్ మార్కుల నిబంధన ఉన్నందున తెలియని ప్రశ్నలను వదిలేయడం మంచిది. ఎందుకంటే.. వాటితో సమయం వృథా అవుతుంది.
- ఆబ్జెక్టివ్ పరీక్షతోపాటు డిస్క్రిప్టివ్ పరీక్షను రాయాల్సి ఉంటుంది. కాబట్టి ప్రిపరేషన్‌లోనే దాన్ని కూడా భాగం చేసి ప్రాక్టీస్ చేయాలి.
- డేటా అనాలసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్‌కు అధిక ప్రాధాన్యమివ్వాలి. దీని తర్వాత రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ ప్రధానమైంది. ఈ రెండు విభాగాల్లో మెరుగైన మార్కులు పొందిన వారు మాత్రమే తర్వాత దశకు చేరుకోగలుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నలకు సమాధానాలు గుర్తించడానికి షార్ట్‌కట్ మెథడ్స్‌ను అనుసరించాలి.
- గత పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలతోపాటు వీలైనన్ని ఎక్కువ మాక్‌టెస్టులు, ప్రాక్టీస్ టెస్టులను రాయాలి. దీని ద్వారా ఆయా అంశాలపై ఏ మేరకు అవగాహన ఉందో తెలుస్తుంది.

ముఖ్యసమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 25, 2023
- **వెబ్‌సైట్:** https://bankofindia.co.in

క్లుప్తంగా...

స్వామినాథన్ సిఫార్సు మేరకు మద్దతు ధర కల్పించాలి

- క్వింటా వరిధాన్యానికి రూ.3,780 ప్రకటించాలి
- కేంద్రానికి ఏపీ రైతు సంఘాల సమాఖ్య వినతి

సాక్షి, అమరావతి: ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కల్పించి రైతులను, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘాల సమాఖ్య (ఎఫ్ఎఫ్ఏ) కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ (సీఏసీపీ) చైర్మన్‌కు లేఖ రాశారు. ఎఫ్ఎఫ్ఏ మంగళవారం నిర్వహించిన సమావేశంలో త్వరలో కేంద్రం ప్రకటించనున్న కనీస మద్దతు ధరల విషయమై సుదీర్ఘంగా చర్చించారు. సమాఖ్య ఏపీ శాఖ అధ్యక్షుడు సీఎస్ఆర్ కోటిరెడ్డి మాట్లాడుతూ పెట్టుబడి ఖర్చు ఏటా 20–25 శాతం పెరుగుతోందని, కానీ ఎమ్మెస్పీ ధరలు మాత్రం 3 నుంచి 5 శాతానికి మించి పెరగడం లేదన్నారు. ప్రస్తుతం పెరిగిన పెట్టుబడి, కౌలు ఖర్చుతో కలిపి ఎకరాకు రూ.63వేలు ఖర్చవుతుంటే, ఎమ్మెస్పీ ప్రకారం కేవలం రూ.51వేలు మాత్రమే వస్తోందని తెలిపారు. ప్రతి కౌలురైతు రూ.12వేలు, భూ యజమానులు రూ.8వేల వరకు నష్టపోతున్నారని చెప్పారు. డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం పెట్టుబడికి కనీసం 50 శాతం అదనంగా అంటే రూ.63వేలకు మరో రూ.31,500 కలిపి మొత్తం రూ.94,500 వచ్చేలా చేయగలిగితేనే రైతు గట్టెక్కగలుగుతాడని తెలిపారు.ఈ లెక్కన క్వింటా వరిధాన్యానికి రూ.3,780గా ఎమ్మెస్పీ నిర్ణయించాలని సూచించారు. వరితో పాటు ఇతర ప్రధాన పంటల కనీస మద్దతు ధరలతో భరోసా కల్పించాలని కోరారు.

ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్ -2 ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి/లబ్బీపేట (విజయవాడ తూర్పు): ఎంబీబీఎస్ చివరి సంవత్సరం పార్ట్ -2 పరీక్ష ఫలితాలను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య వర్సిటీ మంగళవారం విడుదల చేసింది. గత డిసెంబర్, జనవరి నెలలో నిర్వహించిన ఈ పరీక్షల్లో 77 మంది డిస్టింక్షన్ సాధించారు. 1,860 మంది ఫస్ట్ క్లాస్, 1,635 మంది సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారు. రీ టోటలింగ్ కోసం విద్యార్థులు మార్చి3లోగా దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు రూ. 2,000 చెల్లించాల్సి ఉంటుంది. https:// epay. drntruhs. in/ online/ retotal పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో రీటోటలింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి.

వలంటీర్లకున్న అధికారంపై స్పష్టతనివ్వండి

లబ్ధిదారుల ఎంపికపై సెర్ప్ సీఈవోకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి : వివిధ పథకాల లబ్ధిదారుల ఎంపికలో వలంటీర్లకున్న అధికారం ఏమిటో స్పష్టతనివ్వాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) సీఈవో ఇంతియాజ్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇందుకోసం ఈ నెల 28న స్వయంగా తమ ముందు హాజరు కావాలని ఆదేశించింది. వైఎస్సార్ చేయూత పథకంలో కొందరు లబ్ధిదారుల తొలగింపుపై దాఖలైన వ్యాజ్యం విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను ఈనెల 28కి వాయిదా వేశారు.

- సీ ప్లేన్ సర్వీసులు నడిపేందుకు విశాఖ పోర్ట్ ట్రస్ట్ కసరత్తు
- విశాఖ టు హుస్సేన్‌సాగర్.. ప్రకాశం బ్యారేజి టు వైజాగ్ రూట్లపైన అధ్యయనం
- తిరుపతి, షిర్డీలకూ నడిపే అవకాశం
- ఉడాన్ పథకం కింద నిధుల సమీకరణకు ప్రయత్నాలు
- త్వరలో కన్సల్టెన్సీ ఏర్పాటుకు చర్యలు



నీటి విమానాలూ వచ్చేస్తాయ్

విశాఖ క్రూయిజ్ టెర్మినల్‌లో ఎగిరే పడవ (సీ ప్లేన్) ఎక్కి నేరుగా భాగ్యనగరంలోని హుస్సేన్ సాగర్ వద్ద దిగాలనుకుంటున్నారా.. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది జెట్టీ నుంచి బయలుదేరి ట్రాఫిక్ బారిన పడకుండా నేరుగా విశాఖ వెళదామనుకుంటున్నారా.. బహుశా మీ కల త్వరలోనే సాకారమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ దిశగా విశాఖ పోర్ట్ ట్రస్ట్ భారీ ఏర్పాట్లు చేయాలనుకుంటోంది. ఇదే జరిగితే.. విశాఖ-హైదరాబాద్, విజయవాడ-విశాఖ, తిరుపతి-షిర్డీ మధ్య సీ ప్లేన్‌లో రయ్యిన దూసుకుపోయే అవకాశం కలుగుతుంది.

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: అటు నీటిలోను.. ఇటు రన్‌వే మీద ల్యాండ్ అయ్యేలా సీప్లేన్ సర్వీసులను ప్రారంభించాలనుకుంటోంది విశాఖ పోర్ట్ ట్రస్ట్ (వీపీటీ). దీని సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తోంది. సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి వస్తే మరింత వేగంగా.. నగరాల నడిబొడ్డున మధ్యలో విమానం ద్వారా దిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇందుకోసం ఇప్పటికే విశాఖలో నిర్మిస్తున్న అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ నుంచి వీటి రాకపోకలకు వీలు కలగనుంది. ఇక ఆయా ప్రాంతాల్లో సీప్లేన్‌లు ల్యాండ్ అయ్యేందుకు వీలుగా జెట్టీలను నిర్మిస్తే సరిపోతుంది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు విమానాశ్రయం నుంచి సిటీలోకి ప్రయాణించే సమయం కూడా తగ్గిపోనుంది.

సాధ్యాసాధ్యాలపై అధ్యయనం

వాస్తవానికి సీప్లేన్ సర్వీసుల్ని ప్రారంభించాలని రెండేళ్ల నుంచీ వీపీటీ యోచిస్తోంది. తాజాగా, విజయవాడ, రాజమండ్రి, నాగార్జునసాగర్, హుస్సేన్ సాగర్, చిలికా సరస్సు తదితర ప్రాంతాలకు సీప్లేన్ సర్వీసులను నడిపేందుకు అవకాశం ఉందని గుర్తించింది. ఈ మేరకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, మినీరత్న కంపెనీ పవన్‌హాన్స్ సంస్థ సాధ్యాసాధ్యాలను నివేదిక రూపొందిస్తోంది. హుస్సేన్‌సాగర్, విజయవాడలోని ప్రకాశం బ్యారేజి, చిలికా సరస్సుతో పాటు తిరుపతి, షిర్డీ ప్రాంతాలకు కూడా డిమాండ్ ఉంటుందని అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పటికే 200 హెక్టార్లలో 6 బెర్తుల్లో విస్తరించిన ఉన్న విశాఖ అవుటర్ హార్బర్ వద్ద రూ.96 కోట్లతో ప్రత్యేకంగా ఇంటర్నేషనల్ మెరైన్ క్రూయిజ్ టెర్మినల్ (ఐఎంసీటీ)ని వీపీటీ అభివృద్ధి చేస్తోంది. వీటి పనులు ఏప్రిల్ 2023 నాటికి పూర్తి కానున్నాయి. ఇక్కడి నుంచి సీప్లేన్ సర్వీసులను నడిపేందుకు వీలు కలగనుంది. మరోవైపు తిరుపతి, షిర్డీలలోనూ నేరుగా రన్‌వేపై ఇవి ల్యాండ్ కానుండగా.. హుస్సేన్‌సాగర్, ప్రకాశం బ్యారేజి, చిలికా సరస్సు వంటి ప్రాంతాల్లో ప్రత్యేకంగా జెట్టీలు నిర్మిస్తే సరిపోతుందని భావిస్తున్నారు.

9 మంది నుంచి 19 మంది ప్రయాణించే వీలు

సాధారణంగా విమానాలు ఆకాశంలో చక్కర్లు కొడుతూ నేలపై ల్యాండ్ అవుతాయి. కానీ.. నేల మీద, నీటిమీద ల్యాండ్ అయ్యేలా తయారు చేసిన విమానాలనే సీ ప్లేన్స్ అని పిలుస్తారు. ఈ విమానాలు భూమిపైన, నీటిపైన కూడా టేకాఫ్ అవుతాయి. నీటిమీద ల్యాండ్ అవ్వడానికి స్కిడ్, నేలపై ల్యాండ్ అవ్వడానికి వీల్స్ ఉంటాయి. వీటి పరిమాణం చిన్నదిగా ఉండటం వలన పెద్ద పెద్ద విమానాలు చేరలేని ప్రాంతాలకు కూడా ఇవి వెళ్లే అవకాశం ఉంటుంది. రెండు రకాల సీ ప్లేన్‌లు అందుబాటులో ఉండగా.. ట్విన్ ఇంజన్ ట్విన్ సీటర్‌లో విమానయాన సిబ్బందితో కలిపి 19 మంది, సింగిల్ సీటర్‌లో 9 మంది ప్రయాణించవచ్చు. ట్విన్ సీటర్ గంటకు 290 కిలోమీటర్ల వేగంతో, సింగిల్ సీటర్ 200 కి.మీ. వేగంతో నడపవచ్చు. వీటిని ఏరియల్ సర్వే తరహా కార్యక్రమాల కోసం నెమ్మదిగా నడిపితే నిరంతరాయంగా 4 గంటలపాటు, వేగంగా నడిపితే 2 గంటల పాటు నడుస్తాయి. ఈ సర్వీసులను ప్రారంభించేందుకు ఏయే సంస్థలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్న అంశంపైనా అధ్యయనం జరుగుతోంది. అయితే, విమాన ప్రయాణ ధరలతో పోలిస్తే ఇందులో ప్రయాణ వ్యయం కొంచెం ఎక్కువగానే ఉంటుంది. అయినప్పటికీ సులభంగా, వేగంగా తనిఖీలతోపాటు నగరం మధ్యలో నేరుగా దిగేందుకు వీలుండటంతో విమానాశ్రయం నుంచి సిటీలోకి వెళ్ళించాల్సిన రవాణా భారం తగ్గనుంది. మరోవైపు సమయం కూడా ఆదా కానుంది. ఒకేసారి రన్‌వేపైనే కాకుండా నీటిలో కూడా ప్రయాణించేందుకు అవకాశం ఉండటంతో పర్యాటకంగా కూడా ఈ సీ ప్లేన్ సర్వీసులు ఆదరణ పొందుతాయన్న ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.



సీ ప్లేన్

> **త్వరలో కన్సల్టెన్సీ ఏర్పాటు చేస్తాం**
>
> సీ ప్లేన్ నడపడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాంతీయ అనుసంధాన పథకం (ఉడాన్ స్కీమ్) ద్వారా నిధులు సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనివల్ల రాయితీలు వస్తాయి. ఫీజిబులిటీ స్టడీ పూర్తి చేశాం. డీజీసీఏతో పాటు నేవీ, ఎయిర్‌పోర్టుతో పాటు ఇతర అనుమతులు తీసుకునేందుకు త్వరలోనే కన్సల్టెన్సీని ఏర్పాటు చేస్తాం. క్రూయిజ్ టెర్మినల్ భవనం వద్ద ఒకటి, అవుటర్ హార్బర్‌లోని నీటిలో సీ ప్లేన్ ల్యాండ్ అయ్యేందుకు ఏరోడ్రోమ్‌లు ఏర్పాటు చేయనున్నాం. క్రూయిజ్ టెర్మినల్ సిద్ధమయ్యాక సీ ప్లేన్ సేవల్ని కూడా ఏకకాలంలో మొదలు పెట్టాలని భావిస్తున్నాం. పర్యాటక, వాణిజ్య అవసరాలకు అనుగుణంగా వీటిని నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.
>
> – కె.రామ్మోహన్‌రావు, చైర్మన్, విశాఖ పోర్ట్ ట్రస్ట్

ఉద్యోగాల భర్తీ పేరిట ఫేక్ పోస్టులు

నమ్మవద్దని యువతకు ఆర్టీసీ సూచన

సాక్షి, అమరావతి: ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీ పేరిట సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న సమాచారం పూర్తిగా అవాస్తవమని ఆర్టీసీ స్పష్టం చేసింది. త్వరలో ఉద్యోగాలు భర్తీ చేయనున్నారని..అందుకు కొంత మొత్తం చెల్లించాలని కొందరు చేస్తోన్న మోసపూరిత ప్రచారాన్ని విశ్వసించవద్దని విజ్ఞప్తి చేసింది. గతంలో కూడా ఇదే రీతిలో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిలోకి తెచ్చి యువతను మోసం చేసేందుకు కొందరు ప్రయత్నించారని..యువత అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ చేపడితే ఆర్టీసీ అధికారికంగా వెల్లడిస్తుందని...అంతవరకు ఎవరూ సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని విశ్వసించవద్దని కోరుతూ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం మంగళవారం ప్రకటన వెలువరించింది.

'ఏపీ హాకీ ఫెడరేషన్'పై నివేదిక ఇవ్వండి

హాకీ ఇండియాకు ఢిల్లీ హైకోర్టు ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ హాకీ ఫెడరేషన్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు హాకీ ఇండియాకు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కోచ్, క్రీడాకారుల ఎంపికతోపాటు అన్నింటా బంధువులకు పెద్దపీట వేస్తున్నారంటూ నెల్లూరుకు చెందిన మహ్మద్ మొయినుద్దీన్ అహ్మద్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫెడరేషన్‌లో ప్రతినిధులుగా అఖిల భారత సర్వీసులకు చెందిన వారినే నియమిస్తున్నారని ఆరోపించారు. దీనిపై కోర్టు ఆదేశాల మేరకు హాకీ ఇండియా మంగళవారం ఈ–మెయిల్ రూపంలో తదుపరి కార్యాచరణను తెలియజేసింది. 'మార్చి 1న హాకీ ఇండియా మెంబర్స్ గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నాం. ఈ సమావేశానికి పిటిషనర్, హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులను రావాలని కోరాం' అని హాకీ ఇండియా కోర్టుకు తెలిపింది. ఆ సమావేశం వివరాలు, తదుపరి చర్యలపై జూలైలోపు నివేదిక ఇవ్వాలని హాకీ ఇండియాను కోర్టు ఆదేశించింది. విచారణ జూలై 14న చేపడతామని వెల్లడించింది.

విజయనగరం వైద్య కళాశాలకు గ్రీన్ సిగ్నల్

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లకు అనుమతి
- 150 ఎంబీబీఎస్ సీట్లను కేటాయించిన ఎన్ఎంసీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వైద్య విద్యలో సువర్ణాధ్యాయం లిఖించేలా కీలక ముందడుగు పడింది. విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 150 ఎంబీబీఎస్ సీట్లకు అడ్మిషన్లు నిర్వహించేలా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి వైద్య శాఖకు మంగళవారం ఉత్తర్వులు అందాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకంగా 17 వైద్య కళాశాలలను సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఐదుచోట్ల జిల్లా ఆస్పత్రులను యుద్ధప్రాతిపదికన బోధనాస్పత్రులుగా తీర్చిదిద్దడంతోపాటు ఒక్కోచోట 150 ఎంబీబీఎస్ సీట్లతో అడ్మిషన్‌లకు అనుమతులు కోరుతూ ఎన్ఎంసీకి గత ఏడాది దరఖాస్తు చేసింది. దీంతో ఈ నెల మొదటి వారంలో 5చోట్ల ఎన్ఎంసీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. అనంతరం విజయనగరం వైద్య కళాశాలలో అడ్మిషన్లకు ఆమోదం లభించింది. మిగిలిన నాలుగు కళాశాలలకు ఆమోదం లభించాల్సి ఉంది. వీటికి కూడా ఆమోదం లభిస్తే వచ్చే విద్యా సంవత్సరంలో ఏకంగా 750 ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్రానికి అదనంగా సమకూరుతాయి.



తొమ్మిదేళ్ల తర్వాత

రాష్ట్రంలో చివరిసారిగా 2014లో నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎన్ఎంసీ అనుమతులు ఇచ్చింది. ఈ కళాశాల ఏర్పాటుకు వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడే అడుగులు పడ్డాయి. అనంతరం టీడీపీ హయాంలో ఒక్కటి కూడా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కాలేదు. అంతకుముందు చంద్రబాబు సీఎంగా ఉన్న రోజుల్లోనూ ప్రభుత్వ వైద్య కళాశాలలకు ఏర్పాటుకు కృషి చేసిన దాఖలాలు లేవు. టీడీపీ ప్రభుత్వం ప్రైవేట్ వైద్య కళాశాలల ఏర్పాటుకు కొమ్ముకాసింది. సీఎం వైఎస్ జగన్ కృషితో తొమ్మిదేళ్ల తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటైంది.

> **వైద్య రంగంలో మరో మైలురాయి**
>
> 
>
> విజయనగరం వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇచ్చేందుకు ఎన్ఎంసీ ఆమోదం ఇవ్వడం శుభపరిణామం. దీంతో రాష్ట్ర వైద్య రంగంలో మరో మైలురాయి వచ్చి చేరింది. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో తొలుత విజయనగరం కళాశాలకు ఎన్ఎంసీ అనుమతులు లభించాయి. విజయనగరం వైద్య కళాశాలతో ఉత్తరాంధ్ర ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సంరక్షణ సమకూరుతుంది. మరో 4 కళాశాలలకు కూడా అనుమతులు లభిస్తాయని దృఢ నిశ్చయంతో ఉన్నాం. 2019లో రాష్ట్రంలో మొత్తం 911 పీజీ సీట్లు ఉండేవి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చొరవతో ఆ సీట్లను 1,249 కు పెంచుకోగలిగాం. మరో 637 సీట్ల పెంపుదల కోసం చేస్తున్న కృషిలో భాగంగా ఇప్పటివరకు 90 సీట్లను అదనంగా సాధించగలిగాం.
>
> – విడదల రజిని, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి

వీధి కుక్కల వీరంగం

తెలంగాణ

- తెలంగాణ వ్యాప్తంగా స్వైర విహారం
- విశ్వనగరం హైదరాబాద్‌కూ తప్పని బెడద
- తాజాగా నాలుగేళ్ల చిన్నారిని చంపిన కుక్కల గుంపు


సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వీధి కుక్కలు పేట్రేగిపోతున్నాయి. కాలనీలు, బస్తీల్లో స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. కొన్నిచోట్ల క్రూర మృగాల్లా రెచ్చిపోతూ పసిపిల్లల ప్రాణాలు తీస్తున్నాయి. విశ్వనగరంగా చెప్పుకుంటున్న హైదరాబాద్‌లోనూ వీటి బెడద తప్పడం లేదు. సోమవారం బాగ్ అంబర్‌పేటలో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రదీప్ అనే నాలుగేళ్ల బాలుడు మరణించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లోని సుందరయ్య నగర్‌కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ఫజీమా, బేతంపూడిలో ఇంటి వద్ద ఆడుకుంటున్న యశ్వంత్ అనే బాలుడిపై అకస్మాత్తుగా వచ్చిన వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. కాగా, రాష్ట్రంలో కుక్క కాటు కేసులు ఏడాది కాలంలోనే గణనీయంగా పెరిగాయి. 2021లో 24,124 కుక్క కాట్లు సంభవించగా, 2022లో నవంబర్ నాటికే ఏకంగా 80,281 మందిని కుక్కలు కరిచినట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నివేదిక వెల్లడించింది. దేశంలో కుక్కకాట్లలో తెలంగాణ 8వ స్థానంలో ఉంది.

హైదరాబాద్‌లో సమస్య తీవ్రం

హైదరాబాద్‌లోని ఐపీఎంకు కుక్క కాట్లకు గురై చికిత్స కోసం వస్తున్న వారు నెలకు 2,000–2,500కు పైగా ఉంటుండగా, నిజామాబాద్, కరీంనగర్ వంటి నగరాల్లో నెలకు 400 వరకు కుక్కకాటు కేసులు నమోదు అవుతున్నాయి. ఒక కుక్క దాని పిల్లలు కలిపి ఏడాదిలో దాదాపు 42 కుక్క పిల్లలను పెడతాయి. వాటి పిల్లలు.. పిల్లల పిల్లలు ఇలా మొత్తం ఏడేళ్లలో దాదాపు 4 వేల కుక్కలు పుడతాయని అంచనా. ఇలా కుక్కల సంతతి అభివృద్ధి చెందుతున్నా వాటిని తగ్గించే కార్యక్రమాలు అంత చురుగ్గా సాగడం లేదు. దీంతో వీధికుక్కల సంఖ్య తగ్గడం లేదు.

స్టెరిలైజేషన్‌తోనే నియంత్రణ..

వీధి కుక్కల నియంత్రణకు స్టెరిలైజేషన్ ఒక్కటే మార్గం. అంటే కుక్కల పునరుత్పత్తి ప్రక్రియను నియంత్రించేలా శస్త్రచికిత్సలు చేయడం. మొత్తం కుక్కల్లో ఆడ కుక్కలన్నింటికీ సంతాన నిరోధక శస్త్రచికిత్సలు జరిగితేనే కుక్కల సంతతి తగ్గుతుంది.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.